
ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం 20 ఆగస్టు 2017 పేజీలు 16

దొడ్డిదారి సంతకాలపై కదిలిన డొంక

- 'ఈనాడు' కథనంపై స్పందించి విచారణకు కలెక్టర్ ఆదేశం
- విధుల నుంచి ఇద్దరు ఆర్ఐల తొలగింపు
- మరో తొమ్మిది మందికి షోకాజ్ నోటీసులు
- వెంటనే చర్యలు మొదలు
- డీఎంఈ కార్యాలయానికి నివేదిక
- మొత్తం 50 మందికి సంబంధాలున్నట్లు అంచనా



ఈనాడు-నెల్లూరు

నగరపాలక సంస్థ రెవెన్యూ శాఖ ప్రక్షాళనకు అధికారులు శ్రీకారం చుట్టారు. బదిలీపై వెళ్లిన అధికారిని వెనక్కు పిలిపించి పాత తేదీల్లో సంతకాలు చేస్తున్న వ్యవహారంపై 'ఈనాడు'లో ప్రచురితమైన కథనాలు నగరపాలక సంస్థలో ప్రకంపనలు సృష్టించాయి. మొత్తం రెండు కథనాలు ప్రచురింతం అయ్యాయి. ఇందులో 'బదిలీ అధికారి.. సంతకం దొడ్డిదారి' శీర్షికతో వచ్చిన కథనంపై సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు స్పందించి విచారణకు ఆదేశించారు. వాస్తవాలు సేకరించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని నగకపాలక సంస్థ కమిషనర్‌ను ఆదేశించారు. పాత తేదీల్లో సంతకం పెట్టిన వ్యవహారంలో నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగానికి చెందిన పలువురు సిబ్బంది ప్రమేయం ఉంది. కలెక్టర్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు కమిషనర్ విచారణ నివేదికను సిద్ధం చేశారు. అందులో రెవెన్యూ శాఖకు చెందిన పలువురు సిబ్బందికి ఉన్న సంబంధాలపై నివేదిక ద్వారా ఉన్నతాధికారులకు పంపారు. ఇదే సమయంలో ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖలోని పలువురు సిబ్బందిపై చర్యలు తీసుకున్నారు.

ఇద్దరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లను విధుల నుంచి తప్పించారు. మరో ఏడుగురు ఆర్‌ఐలు, ఇద్దరు ఆర్వోలకు షోకాజ్ నోటీసులను జారీ చేస్తూ కమిషనర్ ఢిల్లీరావు ఉత్తర్వులు జారీ చేశారు. వెంటనే ఆయన దిల్లీ బయలుదేరి వెళ్లారు. దీంతో ఆయనపై రాజకీయంగా వస్తున్న ఒత్తిడికి కొద్ది రోజులు దూరంగా ఉన్నట్లయింది.



సంతకాలు పెట్టిన అధికారి అంజయ్య

సంచలనం : నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగంలో పన్ను మదింపునకు సంబంధించి దస్త్రాలను బదిలీపై వెళ్లిన అధికారి డిజిటల్ తాళంచెవి(కీ)తో సంతకాలు చేయిస్తున్నారు. దీనికి సంబంధించిన సమాచారం మేరకు 'ఈనాడు'లో 'బదిలీ అధికారి.. సంతకం దొడ్డిదారి' 'కుర్చీలు కొంటున్నారు' శీర్షికలతో 17, 18 తేదీల్లో వరుస కథనాలు ప్రచురితమాయ్యాయి. ఆర్‌సీ. సీసీ. ఎస్‌పీఎల్. 874/ 2017 నెంబరుతో నోట్ కలెక్టర్ నుంచి కమిషనర్‌కు

... మిగతా 2లో



17,18 తేదీల్లో ప్రచురితమైన కథనాలు

మరింత ఉచ్చు బిగిస్తున్న సిట్

అర్ధరాత్రి కొనసాగిన దాడులు ✤ పలువురికి నోటీసులు ✤ 24న తిరుపతిలో విచారణ ✤ వేణుగోపాల్ రెడ్డి ఇంట్లో సోదాలు 13

తెరచాటు అమ్మకాలు

పర్మిట్ గది పేరుతో ఆరుబయట మద్యం తాగించేందుకు అడ్డుగా ఉంచిన వస్త్రాలు





- నిర్మాణం పూర్తికాకుండానే అనుమతులు
- రోడ్డుపైనే మందుబాబుల ఆగడాలు
- ఆరుబయట పర్మిట్ గదులు
- మహిళల నిరసనలు పట్టని అధికారులు
- ఆగని మద్యం సిండికేట్ల పెత్తనం

నెల్లూరు(ఎక్సైజ్) న్యూస్‌టుడే

ప్రతి ఉల్లంఘనకు ఒక ధర నిర్ణయించి అడ్డగోలుగా మద్యం అమ్మకాలు జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ మాత్రం చర్యలు తీసుకోవడం లేదు. కాలనీల్లో దుకాణాలు వద్దంటూ మహిళలు నినాదాలు చేస్తున్నారు. కొన్ని మద్యం దుకాణాలపై నిరసనలు చేపట్టారు. జిల్లాలో మద్యం దుకాణాలకు అనుమతులు ఇవ్వడంలో ఎక్సైజ్ అధికారులు నిబంధనలు ఉల్లంఘించారు. దీనికి ప్రధాన ఉదాహరణ ఇందుకూరుపేట ఎక్సైజ్ స్టేషన్ విషయంలో చేతివాటమే. గూడూరు డివిజన్‌లో కింది స్థాయి అధికారి చేతివాటం, ఇతర అనధికారిక వసూళ్లలో కార్యాలయ సిబ్బంది చేస్తుండటంతో ఒకరిని కమిషనర్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఎక్కడా వ్యాపారులు అక్రమంగా నగదు చెల్లింపులు చేయాల్సిన అవసరం లేదని , తాము పారదర్శకంగా పనిచేస్తున్నట్లు బోర్డులతో అధికారులు ప్రచారం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమాలు అడగంలేదు. నగదు వసూలు భారీగానే ఉన్నాయి. నెల్లూరు నగరంలో ప్రధాన రహదారిపై మద్యం దుకాణం వద్దంటూ ఇటీవల ఓ నాయకుడి నేతృత్వంలో పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. అదే దుకాణం నేడు రోడ్డుపై బార్ తరహాలో సీట్లు ఏర్పాటు చేసి అమ్మకాలు చేయడంతో పాటు మందు బాబులు రోడ్డుపై కనిపించే విధంగా అమ్మకాలు చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అంతకు ముందు నిరసన చేసిన నాయకులు, ఎక్సైజ్ పోలీసులు నోరు మెదపడం లేదు. మద్యం దుకాణం నిర్మాణం పూర్తి కాకుండానే అమ్మకాలు చేయడం, పర్మిట్ గది లేకుండా ఆరుబయట రోడ్డుపై కనిపించే విధంగా పక్కా బార్ తరహాలో మద్యం సేవించడం జరుగుతోంది. ప్రతి దుకాణానికి పర్మిట్ గది నిర్మాణం పూర్తి అయిన తరువాతే అక్కడ మందుబాబులు తాగేందుకు అనుమతి ఇవ్వాల్సిన అధికారులు అడ్డగోలుగా కాసుల బరువుతో అనుమతులు ఇచ్చేస్తున్నారు. ఈ విధంగా జిల్లాలో మరి కొన్నింటిని కాసులతో మద్యం వ్యాపారులు కొనేశారు.

కొన్ని ఉదాహరణలివిగో...

- జిల్లా కేంద్రం ఎన్టీఆర్ నగర్‌లోని ఓ బార్‌లో మద్యం అమ్మకాల విషయంలో పూర్తి స్థాయిలో నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేసినా సంబంధిత పోలీసులు పట్టించుకోలేదు. దీనిపై ఫిర్యాదులు అందుకున్న కలెక్టర్ ముత్యాలరాజు వివరాలు సేకరించి తక్షణం చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్‌ను

... మిగతా 7లో

పారిశ్రామిక వెలుగులు

- క్లస్టర్ల అభివృద్ధికి శ్రీకారం
- రూ.94.77 కోట్లతో మౌలిక వసతులు

విశాఖపట్నం-చెన్నై ఆర్థిక నడవాలో భాగంగా మేనకూరు కేంద్రంగా ఏర్పాటు చేస్తున్న నాయుడుపేట పారిశ్రామిక క్లస్టర్ అభివృద్ధి పనులకు ఏపీఐఐసీ శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంతంలో ఆసియా అభివృద్ధి బ్యాంకు నిధులు రూ.94.77 కోట్లతో మౌలిక వసతులను ఏర్పాటు చేయనున్నారు.

రోడ్లు నిర్మించేందుకు ఏర్పాటు చేసిన ప్లాంటు



నాయుడుపేట, న్యూస్‌టుడే

దేశంలో సత్వర పారిశ్రామికాభివృద్ధిని సాధించేందుకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రధాన ఉద్దేశ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆసియా అభివృద్ధి బ్యాంకు సహకారంతో ఆర్థిక, పారిశ్రామిక కారిడార్లను ఏర్పాటు చేస్తుండటం తెలిసిందే. ఇందులో భాగంగా విశాఖ-చెన్నై కారిడార్‌లో నాయుడుపేట మండలం మేనకూరు ప్రత్యేక ఆర్థిక మండలి కోసం గతంలో ఏపీఐఐసీ సేకరించిన 4,586 ఎకరాలను పారిశ్రామిక క్లస్టర్‌గా అభివృద్ధి చేయనున్నారు. పనులను నెల క్రితం ఎస్ఆర్ఆర్ కాంట్రాక్టు సంస్థ దక్కించుకుంది. మేనకూరు,

... మిగతా 2లో



చంద్రప్రభ వాహనంపై ఆశీనులైన వెంకయ్యస్వామి 11

పారిశ్రామిక వెలుగులు



అభివృద్ధి చెందనున్న సెజ్ భూములు

(మొదటిపేజీ తరువాయి) అత్తివరం, పాలచ్చూరు ప్రాంతాల పరిధిలో ఉన్న భూములను ఐదు క్లస్టర్లుగా అభివృద్ధి చేస్తారు. యాంత్రికరంగానికి సంబంధించి కృత్రిమ లోహ పరికరాల ఉత్పత్తి, పరికరాల తయారీ, విద్యుత్తు, తేలిక పాటి యంత్ర పరికరాలు, పింగాణి వస్తువులు, గాజు సామాన్లు, నిర్మాణ రంగ ఉత్పత్తుల పరిశ్రమల ఏర్పాటుకు ఒక క్లస్టర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఔషధ రంగానికి ప్రయోగశాలలు, రసాయనాల సేద్య శుద్ధీకరణ ప్రక్రియలు, సౌందర్య సామగ్రి ఉత్పత్తులు, మైకా, పాలరాతి నిర్మాణాలు వంటి పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా భూములను అభివృద్ధి చేస్తారు. తోళ్ల ఉత్పత్తులు, క్రీడా వస్తువులు తయారీ కోసం ప్రత్యేక క్లస్టర్‌ను ఏర్పాటు చేస్తారు. జౌళి పరిశ్రమ క్లస్టర్‌లో టెక్స్‌టైల్ మిల్లు వస్త్రాల తయారీ వంటి ప్రత్యేక పార్కును ఏర్పాటు చేయనున్నారు. ఆహార పదార్థాల శీతలీకరణకు సంబంధించిన పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక క్లస్టర్‌ను అభివృద్ధి చేస్తారు. ఒకే రంగానికి చెందిన పరిశ్రమలు ఒకే ప్రాంతంలో ఉండేవిధంగా మౌలిక వసతులను ఏర్పాటు చేస్తారు. ఆయా రంగాల్లో పరిశ్రమలు స్థాపించుకోవాలనుకునే పారిశ్రామిక వేత్తలు అడిగిన వెంటనే ఏపీఐఐసీ భూములు కేటాయించనుంది. ఇందుకుగాను రూ.94.77 కోట్ల ఏడీబీ రుణంతో పరిశ్రమల ఏర్పాటు, ఉత్పత్తుల ఎగుమతులు దిగుమతులకు అనుకూలంగా ఉండేటట్లు పక్కా రహదార్లు, విద్యుత్తు ఉపకేంద్రాలు, కలుషిత నీరు వెలుపలికి వెళ్లే విధంగా మురుగు కాలువలు, గ్రీన్‌పార్కుల అభివృద్ధి, నీటి వసతి, పర్యావరణ పరిరక్షణ చర్యలు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయనున్నారు. పనులను దక్కించుకున్న సంస్థ పది రోజులుగా కొనేటి రాజుపాళెం సమీపంలో రోడ్ల నిర్మాణానికి అవసరమైన కాంక్రీట్ మిక్చర్ ప్లాంట్ల ఏర్పాటు వంటి పనులు చేసేందుకు శ్రీకారం చుట్టింది. ఇప్పటి వరకు చెట్లు, గుంతలతో నిండి ఉన్న మేనకూరు, అత్తివరం, కొనేటిరాజుపాళెం, పాలచ్చూరు ప్రాంతాల్లోని భూములన్నీ ఇక పక్కారోడ్లు, గ్రీన్ పార్కులు, విద్యుత్తు కాంతులతో దర్శనం ఇవ్వనున్నాయి. క్లస్టర్ల అభివృద్ధిలో భాగంగా ప్రత్యేకంగా రూ.9.4 కోట్లతో పర్యావరణ పరిరక్షణకు ఖర్చు చేయనున్నారు. ఇందులో సుమారు రూ.3 కోట్లను గ్రామాల్లో సామాజిక అభివృద్ధి పనులకు కేటాయించనున్నారు.

దొడ్డిదారి సంతకాలపై కదిలిన డొంక

(మొదటిపేజీ తరువాయి) అందింది. మొత్తం వ్యవహారంపై కమిషన్ ఢిల్లీరావు పూర్తి స్థాయిలో విచారించారు. మొదట్లో 33 దస్త్రాలను గుర్తించిన అధికారులు.. పూర్తి స్థాయిలో విచారించే కొద్దీ మొత్తం 79 దస్త్రాలపై పాత తేదీల్లో సంతకాలు చేసినట్లు గుర్తించారు. గతంలో అదనపు ఉప కమిషనర్ హోదాలో పనిచేసిన అంజయ్య, గత నెల 21వ తేదీన నగరపాలక సంస్థ నుంచి బదిలీపై వెళ్లారు. ఆయన దగ్గర ఉన్న డిజిటల్ కీ అలాగే ఉంది. దీన్ని అవకాశంగా చేసుకుని నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ఆర్ఐలు, ఇతర సిబ్బంది కలిసి పాత తేదీల్లో సంతకాలు చేయించారు. ఒకే రోజు 79 దస్త్రాలపై సంతకాలు చేయించటం గమనార్హం. ఆగస్టు 12వ తేదీన మొత్తం వ్యవహారం జరిగినట్లు విచారణలో తేలింది.

వాస్తవాలు వెల్లడించండి: నగరపాలక సంస్థలో జరిగిన వ్యవహారంపై ప్రచురితమైన కథనాలను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని కలెక్టర్ నోట్‌ను పంపిన కొద్ది గంటల్లోనే చర్యలు మొదలయ్యాయి. శనివారం ఉదయం రెవెన్యూ విభాగంలో జరిగిన వ్యవహారంపై నివేదిక ఇవ్వాలని కోరుతూ కలెక్టర్ నుంచి నోట్ కార్పొరేషన్‌కు అందింది. సాయంత్రానికి కమిషనర్ ఢిల్లీరావు చర్యలు తీసుకున్నారు.

విధుల నుంచి ఇద్దరి తొలగింపు : రెవెన్యూ విభాగంలో ఆర్ఐలుగా పనిచేస్తున్న కృపాకరరావు, చినబాబులను విధుల నుంచి తప్పించారు. నగరపాలక సంస్థలో పనిచేస్తున్న మరో ఏడుగురు ఆర్ఐలు, ఇద్దరు ఆర్వోలకు షోకాజ్ నోటీసులను జారీ చేశారు. మొత్తం వ్యవహారం శనివారం సాయంత్రం నుంచి మొదలైంది. చర్యలకు సంబంధించిన దస్త్రాలపై కమిషనర్ సంతకం చేసిన వెంటనే.. ఒక సమావేశంలో పాల్గొనటానికి ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఆయన వెళ్లిన తర్వాత చర్యలకు సంబంధించిన సమాచారం బహిర్గతమైంది. రెవెన్యూ విభాగం సిబ్బంది ఏమీ చేయలేని పరిస్థితిలో పడిపోయారు.

ఒకే రోజు 79దస్త్రాలపై సంతకాలు : మరోవైపు రెవెన్యూ విభాగం మొత్తాన్ని ప్రక్షాళన చేయాలన్న ఆలోచనలో కమిషనర్ ఉన్నారు. ఒకే రోజు 79 దస్త్రాలపై సంతకం చేయటం.. అది కూడా బదిలీపై వెళ్లిన అధికారిని పిలిపించి.. రెవెన్యూ విభాగంలో ఉన్న సిబ్బంది ప్రమేయంతో జరగటం.. ఇదే రెవెన్యూ విభాగంలో జరుగుతున్న అక్రమాలకు పరాకాష్టగా కమిషనర్ భావించారు. దీంతో రెవెన్యూ విభాగం మొత్తాన్ని ప్రక్షాళన చేసే దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తం వ్యవహారంతో అంతో ఇంతో సంబంధాలు ఉన్న సిబ్బంది సుమారు 50 మంది వరకు ఉన్నట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. వారిని కచ్చితంగా వేరే విభాగానికి మార్చాలన్న ఆలోచనలో ఉన్నారు. ప్రస్తుతం ముఖ్యమైన సిబ్బందిపై చర్యలకు ఉత్తర్వులు జారీ చేసిన కమిషనర్.. ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన తర్వాత రెవెన్యూ విభాగం సిబ్బందిపై దృష్టి సారించనున్నట్లు సమాచారం.

● ఇదే సమయంలో పాత తేదీల్లో సంతకాలు చేయించిన దస్త్రాల వల్ల కార్పొరేషన్‌కు ఎంత మొత్తంలో పన్ను నష్టం వాటిల్లే అవకాశం ఉంది? అనే విషయమై కూడా పరిశీలన ప్రారంభించారు. ఇప్పటి వరకు వెలుగులోకి వచ్చిన 79 దస్త్రాలను పూర్తి స్థాయిలో పరిశీలనకు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఎంత మొత్తంలో నగరపాలక సంస్థ ఆదాయాన్ని నష్టపోతుందనే విషయాన్ని కూడా పూర్తి విచారణ నివేదికలో ప్రస్తావించనున్నారు.

కమిషనర్‌పై ఒత్తిళ్లు : రెవెన్యూ విభాగంలో సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఢిల్లీరావు నిర్ణయం తీసుకోవటంతో అన్ని వైపుల నుంచి ఒత్తిళ్లు మొదలయ్యాయి. చర్యలు తీసుకోటానికి నిర్ణయం తీసుకున్న వెంటనే పలువురు నాయకులు, నగరపాలక సంస్థలో కీలకంగా వ్యవహరించే ఒక ముఖ్య నేత నుంచి కూడా సంప్రదింపులు వచ్చాయి. ఇద్దరు ఆర్ఐలపై ఎలాంటి చర్చలు లేకుండా ఉండాలని సూచించినట్లు సమాచారం. ఇవేమీ పట్టించుకోని కమిషనర్ రహస్యంగా చర్యలకు సంబంధించిన దస్త్రాన్ని సిద్ధం చేసి.. ఢిల్లీ బయలు దేరటానికి కొద్దిసేపు ముందు సంతకం చేసి వెళ్లిపోయారు. ఆయన వెళ్లిన తర్వాత సిబ్బందికి అసలు విషయం తెలిసింది. అప్పటికే సంతకాలు పూర్తి కావటం.. నిర్ణయాన్ని వెనక్కు తీసుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఇదే సమయంలో నివేదిక మొత్తాన్ని మున్సిపల్‌శాఖ ఉన్నతాధికారులకు పంపారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాము ధర	రూ. 2,787
సవర ధర	రూ. 22,296
వెండి కిలో	రూ. 42,200
వెండి గ్రాము	రూ. 42.20

నిమ్మమార్కెట్ ధరలు

గూడూరు	
సన్నవి	రూ॥ 1,500
పెద్దవి	రూ॥ 3,000
పొదలకూరు	
సన్నవి	రూ॥ 1,000
పెద్దవి	రూ॥ 2,000

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	84
రిటైల్	99
లేయర్	82
బ్రాయిలర్స్	139
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	163
లేయర్ మాంసం	140
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	94
లేయర్	82
బ్రాయిలర్స్	154
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	180
లేయర్ మాంసం	140


వెంకటగిరిలో వరాహం

రాపందులు

జిల్లాలో గత కొంతకాలంగా పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. జన సంచార ప్రాంతాల్లో పలువురిపై దాడి చేస్తుండడంతో ప్రజలు భీతి ల్లుతున్నారు.. గ్రామాలతో పాటు పట్టణాలు నగరంలోనూ పందుల బెడద తీవ్రంగా ఉంది. నివారించేందుకు అధికార యంత్రాంగం నిర్మాణాత్మక చర్యలు చేపట్టకపోవడం ప్రజలకు ప్రాణసంకటంగా మారింది. నెల్లూరు నగరంతో పాటు, కావలి, గూడూరు, సూళ్లూరు పేట, ఆత్మకూరు, వెంకటగిరి పురపాలక సంఘాల్లో 40 వేల వరకు పందులు జనవాసాల మధ్యనే తిరుగుతున్నాయి. గ్రామాల్లో అయితే ఇళ్ల మధ్యనే తిరుగుతున్నా పట్టించుకునే వారే లేకుండాపోయారు. గ్రామీణప్రాంతాల్లో మరో 70 వేల వరకు ఉంటాయని అధికారుల అంచనా. వీటి నియంత్రణకు చర్యలు తీసుకోవడం లేదు. అధికారుల మాటలకు చేతలకు పొంతన ఉండటం లేదు. పందుల ప్రజలపై దాడులు చేసిన సందర్భంలో హడావుడిగా ఊరికి దూరంగా తరలించి చేతులు దులుపుకొంటున్నారు.

ఈ చిత్రం చూడండి. పట్టణంలోని కలుగోళమ్మపేటలో వృద్ధురాలు బీబీజాన్‌పై దాడి చేసిన పిల్లల పంది ఇది. జనాలపైకి దూకుతున్న ఈ పందిని తీసుకెళతామన్న నిర్వాహకులు యథావిధిగా వదిలేశారు. దీంతో రైల్వే తూము వద్ద కాలువలో ఇలా వ్యర్థాలను తింటూ యథేచ్ఛగా సంచరిస్తోంది. ఈ పందిని చూసిన స్థానికులు మళ్లీ ఎవరిపైకి దూకుతుందోనని భయాందోళనలకు గురవుతున్నారు.



ఈ చిత్రం చూడండి. కావలి ప్రాంతీయ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధిత వృద్ధురాలు బీబీజాన్. ప్రస్తుతం పరిస్థితి మెరుగ్గానే ఉందని వైద్యులు చెబుతున్నారు. బాధిత వృద్ధురాలిని నేతలు పరామర్శించిన పాపాన పోలేదు.



కావలి, న్యూస్‌టుడే: పట్టణంలో ఎటుచూసినా పందులే పందులు అన్నట్లుగా ఉన్నాయి. ఏ వీధిలో చూసినా లేగదూడలు సంచరించినట్లు జనావాసాల్లో తిరుగుతున్నాయి. వీటిని నివారించాలని పట్టణవాసులు ఎన్నాళ్లగానో కోరుతున్నా అధికారులకు అవాంతరాలు ఎదురవుతున్నాయి. కోర్టు కేసులు, పోలీసు కేసులు తాళలేక మిన్నకుండిపోయారు. పట్టణంలో అరుంధతిపాలెం, వరవ కాలువ, వైకుంఠపురం, రైల్వేట్రాక్, రామ్మూర్తిపేట, రాజీవ్‌నగర్, పాతవూరు, ఇస్లాంపేట, బాలకృష్ణారెడ్డినగర్, ఇందిరానగర్, ఆర్టీసీ గ్యారేజి తదితర ప్రాంతాల్లో అధికంగా ఉన్నాయి. సుమారు మూడు వేల పందులు ఉండగా, వీటిలో 500 పందుల వరకు పుర అధికారులు పట్టణం నుంచి తరలించారు. వృద్ధురాలిపై దాడి చేయగానే రెండు రోజుల్లో 50 పందులను నివారించారు.

పందులు బాబోయ్

సూళ్లూరుపేట : సూళ్లూరుపేట పురపాలక సంఘంలో పందుల సంచారం ఎక్కువైంది. ఏటా పందులు, కుక్కల పట్టివేతకు రూ.లక్షలు ఖర్చు చేస్తున్నట్లు అధికారులు దస్త్రాల్లో చూపుతున్నారు. అయినా పందులు మాత్రం వీధుల్లో సంచారం చేస్తున్నాయి. నివాసాల మధ్య పందులు సంచరిస్తుండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఏ వీధికి వెళ్లినా పందులు దర్శమిస్తున్నాయి. దీనిపై పలుమార్లు పాలకమండలి సభ్యులు కౌన్సిల్ సమావేశంలో అధికారులను నిలదీసిన సందర్భాలు ఉన్నాయి. అయినా అధికారులు అదుగో.. ఇదుగో.. పందులు పట్టివేస్తున్నాం.. తమిళనాడు నుంచి వస్తున్నారు. పట్టుకుపోతారంటూ కబుర్లు చెబుతూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. పురపాలక సంఘంలో పనిచేస్తున్న పలువురికి పందులు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

దాడుల పరంపర


కోటలోని జనావాస ప్రాంతాల్లో పందులు

కోట : మండల కేంద్రమైన కోటలోని ప్రకాశం కాలనీలో మూడేళ్ల క్రితం నాలుగు నెలల పసిపాప చాపపై నిద్రిస్తోంది. సమీపంలో ఉన్న పందులు ఇంటిలోకి దూరి పసిపాపను లాక్కెళ్లాయి. గమనించిన తల్లి బిడ్డను రక్షించుకుంది.

● కోట అడ్డరోడ్డు వద్ద ఏడాది క్రితం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న హరీష్‌పై పంది దాడి చేసింది. ● ఏడాది క్రితం గూడలి సమీపంలోని ఆదిశంకర స్కూల్ సమీపంలో ఆటోకు పందుల గుంపు అడ్డుగా వచ్చి దాడి చేశాయి. ఆటో బోల్తాపడి అయిదుగురు గాయపడ్డారు.

ఆక్రమణ స్థలాల్లో..


బుచ్చిలో గాంధీనగర్‌లోని ఓ వీధిలో పందులు

బుచ్చిరెడ్డిపాళెం : మేజరు పంచాయతీ అయిన బుచ్చిరెడ్డిపాళెంలో పందుల సమస్య తీవ్రంగా ఉంది. గ్రామం నడిబొడ్డున ఉన్న పంచాయతీ స్థలాన్ని 20 కుటుంబాలు ఆక్రమించుకొని ఇళ్లు వేసుకొని ఉన్నారు. వీరు పందులను పెంచుతున్నారు. ఇవి బజారు వీధుల్లో, రోడ్డు పక్కన ఉన్న కుళ్లిన కూరగాయలు, చెత్తాచెదారం తింటున్నాయి. పిల్లల పందులు ఎక్కువగానే ఉన్నాయి. గతంలో ఒకరిద్దరిపై కూడా దాడిచేసిన సంఘటనలు ఉన్నాయి. దీంతో గ్రామస్థులు పలుమార్లు పందులపై చర్యలు తీసుకోవాలని అర్జీలు సమర్పించారు. రెండు రోజుల క్రితం పంచాయతీ అధికారులు పందులను బయటకు తోలాలని దండోరా వేశారు.

వీర విహారం

వెంకటగిరి: పట్టణంలో పందుల బెడద తీవ్రంగా ఉంది. మున్సిపల్ అధికారులు పందులను పట్టుకుని ఇతర ప్రాంతాలకు తరలించామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు. ప్రతి వీధిలోనూ సంచరిస్తున్నాయి. గతంలో మూసాపేట ప్రాంతంలో పందులు పెంచడంతో నివాసాల్లోకి వెళ్లి ధ్వంసం చేసేవి. వీటి బెడద నుంచి కాపాడాలంటూ స్థానికులు మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్నారు. మరోవైపు పందులు పట్టణ పరిధిలో రోడ్డుకడ్డంగా తిరగడంతో వాహన చోదకులు అదుపుతప్పి పడి గాయాల పాలైన సంఘటనలు ఉన్నాయి. నడిబొడ్డులోని తహశీల్దారు కార్యాలయం వద్ద నిత్యం పందులు సంచరిస్తుంటాయి. కైవల్య నద్ది, బొప్పాపురం, సాలె కాలనీ, పాలకేంద్రం, కర్ణకమ్మ వీధి తదితర ప్రాంతాల్లో పందులు సంచరిస్తుంటాయి.



ఇళ్ల మధ్యే సంచారం

వెంకటాచలం : సర్వేపల్లి నియోజకవర్గంలో పందుల బెడద తీవ్రంగా ఉంది. నియోజకవర్గ కేంద్రమైన వెంకటాచలం, మండల కేంద్రాలైన పొదలకూరు, మనుబోలుల్లో పందులు స్వైర్య విహారం చేస్తున్నాయి. జనాలపై దాడులకు సైతం పాల్పడుతున్నాయి. ఇటీవల నెల్లూరు నగరపాలక సంస్థ అధికారులు నగరంలో పందులను నిరోధించటంతో పందుల యజమానులు వాటిని వెంకటాచలం తరలించి ఇక్కడే ఉంచుతున్నారు. మనుబోలు, పొదలకూరు గ్రామాల్లో ఏకంగా పందులు ఇళ్లలోకి వస్తున్నాయి. వెంకటాచలంతోపాటు మండలంలోని ఇడిమేపల్లి, కసుమూరు, పలుకూరివారిపాళెం గ్రామాల్లో, మనుబోలుతోపాటు మండలంలోని బండేపల్లి, వీరంపల్లి, మడమనూరు తదితర గ్రామాల్లో అధికంగా ఉన్నాయి.

స్వైరవిహారం

నెల్లూరు: నగరంలోని వెంకటేశ్వరపురంలో ఏడాది క్రితం ఏడేళ్ల చిన్నారి ఆడుకుంటుండగా పంది దాడి చేసింది. తల్లిదండ్రులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా నెల రోజుల పాటు చికిత్సను అందించారు. ● నెల్లూరుగ్రామీణ మండలంలోని వేదరపాళెం చెందిన సునీల్‌కుమార్ ద్విచక్రవాహనంపై నెల్లూరుకు వస్తుండగా ఇరుగాళమ్మ సంఘం వద్ద పందులు గుంపుగా రోడ్డుకు అడ్డంగా వచ్చాయి. దీంతో అదుపు తప్పి బైక్ పడిపోవడంతో గాయాలు కావడంతో కాలు విరిగింది. ● గూడూరు పట్టణంలో ఆరు నెలల క్రితం సులోచనమ్మ అనే మహిళ నడుచుకుని వెళుతుండగా పంది దాడి చేసి గాయపరిచింది. మెదడువాపు, మినింజైటిస్, స్వైన్‌ఫ్లూ తదితర వ్యాధులు సోకుతున్నాయి. స్వైన్‌ఫ్లూతో జిల్లాలో ఇప్పటి వరకు 20 మంది వరకు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి.


రాజీవ్ గృహకల్పలో పందుల గుంపు

జొన్నవాడలో దివ్య దర్శనం భక్తులకు చుక్కెదురు


బస్సులో వచ్చిన భక్తులు

జొన్నవాడ(బుచ్చిరెడ్డిపాళెం), న్యూస్‌టుడే: ప్రభుత్వం దివ్యదర్శనం పేరుతో ఏర్పాటుచేసిన తీర్థయాత్రల భక్తులకు జొన్నవాడలో చేదు అనుభవం ఎదురైంది. వివిధ ప్రాంతాలను సందర్శిస్తూ వచ్చిన భక్తులను ఇక్కడ దేవాలయంలోకి సమయం అయిపోయిందంటూ అర్చకులు అనుమతించలేదు. ఈ ఘటన శనివారం జొన్నవాడలో చోటుచేసుకుంది. హిందూ ధర్మం ప్రచారం చేయడమే కాకుండా, తీర్థయాత్రలకు నోచుకోని పేదవారి కోసం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో దివ్యదర్శనం పేరుతో ఉచిత యాత్ర ప్రారంభించింది. గత డిసెంబరులో తహసీల్దారు కార్యాలయాల వద్ద దరఖాస్తు చేసుకున్న వారికి జనవరి 2017 నుంచి తీర్థయాత్రలకు తీసుకెళుతున్నారు. ఈ క్రమంలో విశాఖపట్నం జిల్లా రోలుగుంట మండలానికి చెందిన 230 మంది దివ్య దర్శనం యాత్ర పేరుతో అయిదు బస్సుల్లో జొన్నవాడకు వచ్చారు. సింహాచలం, అన్నవరం, శ్రీకాళహస్తి, తిరుమలలోని దేవాలయాలను దర్శించుకున్నారు. శనివారం జొన్నవాడకు వచ్చారు.

తలుపులు వేసిన అర్చకులు : జొన్నవాడ కామాక్షితాయి దర్శనానికి వీరు 12.50 నిమిషాలకు వచ్చారు. బస్సుల్లో దిగి దేవాలయానికి నడుచుకుంటూ వచ్చేసరికి ఒంటిగంట అయింది. కొద్దిమంది భక్తులు దర్శనం కోసం గుడిలోకి వెళ్లారు. అయితే తమకు ముందస్తుగా సమాచారం లేదని, గుడి సమయం అయిపోయిందంటూ తలుపులు వేసేశారు. దీంతో వారు చేసేది లేక అక్కడే భోజనాలు చేసి వెనుదిరిగి వెళ్లిపోయారు. అర్చకుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

విచారించి చర్యలు తీసుకుంటాం

– రవీంద్రరెడ్డి, అసిస్టెంట్ కమిషనరు, దేవాదాయ శాఖ, నెల్లూరు.

సమయం అయిపోయి తలుపులు వేసి ఉంటే ఏం చేయలేం. అలా కాకుండా ఆలయంలోకి వెళ్లిన భక్తులను బయటకు పంపకూడదు. అలా చేస్తే తప్పు. దీనిపై ఈవోతో మాట్లాడి విచారించి చర్యలు తీసుకుంటాం.

బాల సైనికులు... రేపటి పౌరులు

పాల్గొన్న 5జిల్లాల ఎన్.సి.సి. క్యాడెట్లు

నెల్లూరు (సంక్షేమం), న్యూస్‌టుడే: దేశ సేవలో మేము సైతం అంటూ విద్యార్థి దశ నుంచే ఆ వైపునకు అడుగులు వేసేలా నేషనల్ క్యాడెట్ కార్ప్ విద్యార్థులు నెల్లూరు రంగనాయకుల పేటలో సెయింట్ పీటర్ పాఠశాలలో జరుగుతున్న ఎన్.సి.సి.శిబిరంలో శిక్షణ పొందుతున్నారు. పదో ఆంధ్ర నావెల్ యూనిట్ పరిధి చిత్తూరు, అనంతపురం, గుంటూరు, ఒంగోలు, నెల్లూరుకు చెందిన 410 మంది ఈ క్యాంపులో పాల్గొన్నారు. వీరిలో జూనియర్ డివిజన్, సీనియర్ డివిజన్‌లకు చెందిన క్యాడెట్లు ఉన్నారు. 75 మంది బాలికలు సైతం ఇందులో పాల్గొన్నారు. ఈనెల 11వ తేదీ నుంచి ప్రారంభమైన ఈ శిబిరంలో క్యాడెట్లు పేరేడ్ శిక్షణ, ఫైరింగ్, నీటిపై చేపట్టాల్సిన కార్యక్రమాలపై శిక్షణ తీసుకుంటున్నారు. అలాగే పడవలకు ముడులు వేసే విధానం, స్వచ్ఛభారత్, వ్యర్థ పదార్థాల నియంత్రణ, వంటి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. కొత్తూరులో ఉన్న పోలీసు ఫైరింగ్ రేంజ్ వద్ద ఫైరింగ్‌లో పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంతో సెయింట్ పీటర్స్ క్రీడా మైదానం కోలాహలంగా మారింది. కమాండర్ ఎ.కె.వర్మ, డిప్యూటి కమాండర్ మయూక్, సి.పి.ఒ. హరిద్వారా సింగ్, ఎ.ఎన్.ఒ.లు గుండాల నరేంద్రబాబు, నాగరాజు, షాహుల్, ప్రభాకర్, సురేష్‌లు క్యాడెట్లకు శిక్షణ ఇచ్చారు.


మొక్కలు నాటుతున్న క్యాడెట్లు


ఫైరింగ్‌లో ఎన్.సి.సి. విద్యార్థులు

కావలి

మరుగుదొడ్ల నిర్మాణాలపై సర్వే

దగదర్తి, న్యూస్‌టుడే: మండలంలోని 20 పంచాయతీల్లో మరుగుదొడ్ల నిర్మాణాలపై వెలుగు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలోని బృందాలు విచారణ చేస్తున్నాయని ఎంపీడీఓ పరంధామయ్య తెలిపారు. వీరి పరిశీలన అనంతరం మరుగుదొడ్లపై జియోట్యాగింగ్ పనులు పూర్తి చేస్తారని చెప్పారు. జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు మండలంలో ఉపయోగంలో లేని బోరు బావులను మూసి వేస్తామని చెప్పారు.

ప్రసన్నకు సన్మానం

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు, జిల్లా రెడ్‌క్రాస్ కార్యనిర్వాహక సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు రెడ్‌క్రాస్‌లో ఉత్తమ సేవలు అందించడం స్ఫూర్తిదాయకమని జైభీమ్ సంస్థ నిర్వాహకులు దాసరి చెన్నకేశవులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్వీడీఎస్ సంస్థ అధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచి టి.రాఘవయ్య, మాజీ జడ్పీటీసీ సభ్యులు కె.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యవార్ల ఇష్టారాజ్యం

ఉపాధ్యాయులు.. వీరు సమాజానికి మార్గదర్శకంగా ఉండాల్సిన వారు. చిన్నారులను ఉత్తమంగా తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత కలిగిన వారు. కానీ వీరే గతి తప్పుతున్నారు. విధుల్లో చిత్తశుద్ధి మరిచిపోతున్నారు. ఇష్టమొచ్చిన సమయానికి పాఠశాలలకు హాజరవుతున్నారు. అలస్యంగా వచ్చి ముందుగానే వెళ్లి పోతున్నారన్న అపవాదు మూటగట్టుకుంటున్నారు. దీంతో విద్యార్థులకు బోధన అందడం లేదు. అదేమని అడిగేవారు లేకపోవడంతో ఇష్ట ప్రకారం వచ్చి పోతున్నారు. ఎక్కడో దూరాన ఉన్న పట్టణాల్లో నివాసాలు ఉంటున్నందున సమయానికి రాలేక పోతున్నారు. వీరి సమయపాలనపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

కావలి, కావలి గ్రామీణం, కావలి పట్టణం, న్యూస్‌టుడే

ఆ పాఠశాలల్లో పాత ఉపాధ్యాయులు బదిలీ అవుతున్నారని బాధ కొత్త అయ్యవార్లు ఎలా ఉంటారోనని ఆసక్తితో విద్యార్థులు ఎదురు చూశారు. కానీ కొన్ని పాఠశాలల్లో బదిలీపై వచ్చే ఉపాధ్యాయులు తొలి రోజే సమయానికి రాలేదు. ఇటీవల ఉపాధ్యాయుల బదిలీలు జరిగాయి. శుక్రవారం అంతా వారి పాత పాఠశాలల్లో రిలీవై శనివారం పాఠశాల తెరిచే సమయానికి జాయినింగ్ రిపోర్టు ఇవ్వాలి. కానీ చాలా పాఠశాలల్లో అమలుకాలేదు. దీనిపై మండలంలో 'న్యూస్‌టుడే' పలు పాఠశాలలను పరిశీలించింది.

ఇది కావలి మండలంలోని తాగేటివారిపాలెంలోని ప్రాథమిక పాఠశాల. ఉదయం 9.30 గంటల సమయంలో ఈ పాఠశాలకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎవరూ రాలేదు. దీంతో పాఠశాలతాళం తీయలేదు.



9.30 గంటలైనా ఉపాధ్యాయులు, విద్యార్థులు రాక మూసి ఉన్న పాఠశాల



ఈ చిత్రం చూడండి. మండలంలోని మాతినవారిపాలెం ఇది. ఇక్కడ అయిదుగురు ఉపాధ్యాయులు ఉండాలి. కానీ ఒక్క ఉపాధ్యాయినే సమయానికి వచ్చారు. మిగిలిన నలుగురిలో ఒకరు సమయానికి రాకపోకగా, మరో ముగ్గురు బదిలీపై రావాల్సి ఉంది. ఉదయం 9 గంటల సమయంలో ఎవరూ రాలేదు.



9 గంటలకు తాళం వేసి ఉన్న ఆముదాలదిన్నె పాఠశాల

ఇది కావలి మండలంలోని ఆముదాలదిన్నెలోని తాళం వేసి ఉన్న పాఠశాల ఇది. ఉదయం 9. గంటలైనా పాఠశాల తెరుచుకోపోగా, అక్కడకు విద్యార్థులు కూడా రాలేదు. అంటే ఉపాధ్యాయులు సమయాపాలన ఎలా పాటిస్తున్నారో తెలుసుకోవడానికి ఈచిత్రమే నిదర్శనం.



ఈ చిత్రం చూడండి. మండలంలోని సర్వాయపాలెం పంచాయతీలోని ప్రాథమిక పాఠశాలలోని ఈ దృశ్యం. ఇక్కడ పని చేసి రిలీవ్ కావాల్సిన ఉపాధ్యాయుడు ఇక్కడకు జాయిన్ కావాల్సిన ఉపాధ్యాయినికి బాధ్యతలు అప్పగించేందుకు ఎదురుచూస్తున్నారు. చూసి చూసి ఆయన ఇక్కడ నుంచి వెళ్లారు. పిల్లలు ఆటలు ఆడుకోవడం కనిపించింది. అలాగే సర్వాయపాలెం ఉన్నత పాఠశాలలో ఎనిమిది మంది కొత్త ఉపాధ్యాయులు జాయిన్ కావాల్సి ఉండగా సమయానికి ఆరుగురు మాత్రమే వచ్చారు. ఇద్దరు ఉపాధ్యాయులు రాలేదు.

ఈ చిత్రం చూడండి. కావలి మండలం రామచంద్రాపురంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఇది. ఇక్కడ ఎనిమిది మంది ఉపాధ్యాయులు ఉండాలి. ఉదయం 9గంటలకు ముగ్గురు ఉపాధ్యాయులు మాత్రమే వచ్చారు. మిగిలిన అయిదుగురు కొత్త ఉపాధ్యాయులు ఉదయం 9.30 గంటల వరకు రాలేదు. అదేవిధంగా లింగం గుంటపాలెంలోనూ ఉదయం 9 గంటలకు ఉపాధ్యాయులు రాలేదు.



రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కావలి పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని జాతీయ రహదారిపై అల్లిగుంట క్రాస్‌రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి చెన్నై వెళుతున్న కొరియర్ లారీ ఆగివున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రత్నకుమార్ అనే డ్రైవర్ రెండు లారీల మధ్య ఇరుక్కుపోయాడు. హైవే మొబైల్, రూరల్ పోలీసులు, 108 సిబ్బంది అతన్ని బయటకుతీశారు. క్లీనర్ పప్పు యాదవ్‌కు గాయాలుకావడంతో వెంటనే 108 వాహనంలో ప్రాంతీయ వైద్యశాలకు తరలించగా వైద్యులు చికిత్స అందించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా శనిత్రయోదశి పూజలు

దగదర్తి, న్యూస్‌టుడే: మండలంలోని శివాలయాల్లో శనివారం శనిత్రయోదశి సందర్భంగా భక్తులు శనిదేవునికి అభిషేకాలు, పూజలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని దుర్గాభవానీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో శనిదేవునికి తైలాభిషేకం, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. అనంతరం రామలింగేశ్వర స్వామికి తైలాభిషేకం చేశారు. మండలంలోని ఊచగుంటపాళెం, పెదపుత్తేడు, చెన్నూరు, వెలుపోడులోని శివాలయాల్లో శనిదేవునికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు.



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

వైభవంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

వింజమూరు, న్యూస్‌టుడే : మండలంలోని సాతానివారిపాలెంలో శనివారం శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠోత్సవం వైభవంగా జరిగింది. స్వామి వారికి ఉదయం ప్రభాత సేవ, ప్రబంధపారాయణం, అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారి విశ్వరూప దర్శనం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఎ.సునీల్‌కుమార్ ఆచార్యులు ప్రతిష్ఠా కార్యక్రమం తన బృందంతో కలసి నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులందరికి మధ్యాహ్నం అన్నదానం చేశారు.

21న రుణ కమిటీ సమావేశం

బిట్రగుంట, న్యూస్‌టుడే: ప్రభుత్వ రుణాల మండల కమిటీ సమావేశం ఈ నెల 21న కప్పరాళ్లతిప్పలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరుగుతుందని ఎంపీడీవో వీవీ శేషయ్య తెలిపారు. ప్రభుత్వ రుణాల ఎంపికపై నిబంధనలు, తదితర అంశాలపై చర్చ జరుగుతుందని తప్పక రుణ కమిటీ సభ్యులు హాజరుకావాలని కోరారు.

నేడు గ్రామ రెవెన్యూ సహాయకుల సమావేశం

అల్లూరు, న్యూస్‌టుడే: గ్రామ సేవకుల సహాయకుల సమావేశం నెల్లూరు ఎన్జీవో హోంలో ఆదివారం సమావేశం ఉంటుందని డివిజన్ కార్యదర్శి దనయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి హాజరు కావాలని కోరారు. సమావేశంలో పలు సమస్యలపై చర్చిస్తామని వివరించారు.



సమావేశంలో పంటర్లను చూపిస్తున్న సీఐ రోశయ్య

పంటర్ల అరెస్టు

కావలి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహిస్తే కఠిన తీసుకుంటామని ఒకటో పట్టణ సీఐ రోశయ్య తెలిపారు. శనివారం కావలి పట్టణంలో ఏడుగురు క్రికెట్ బెట్టింగ్ పంటర్లను అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరు కావలి పట్టణంలోని రైల్వేస్టేషన్‌కు సమీపంలోని ఒక శీతలపానీయం దుకాణంలో బెట్టింగ్ నిర్వహిస్తుండగా అరెస్టు చేశామన్నారు. వీరి నుంచి రూ.11 వేలు నగదు, 7 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న సతీష్‌బాబు, హరిప్రసాద్, పి.కొండయ్య, ఎం.వెంకటేశ్వర్లు, రాము, మనోహర్, ఎం.శ్రీకాంత్‌లను అరెస్టుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో బెట్టింగ్ జూదరులు సుమారు 150 మంది ఉన్నట్టు మా దృష్టికి వచ్చిందని వీరిని త్వరలో అరెస్టు చేస్తామని హెచ్చరించారు.



కావలి

మానస : పిదా

లత : ఆనందోబ్రహ్మ

స్రవంతి : జయ జానకి నాయక

వెంకటేశ్వర : నేనే రాజు నేనే మంత్రి

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సత్కారం

నారాయణపురం(దగదర్తి), న్యూస్‌టుడే: మండలంలోని నారాయణపురం ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు కొండయ్య, ఉపాధ్యాయులు వేణు, మనోజ్, పద్మావతి, నాగమణి, యశోద, బ్రహ్మయ్య తదితరులు బదిలీ అయ్యారు. వీరికి మండల పరిషత్ ఉపాధ్యక్షులు వేణుగోపాల్, దామవరం సర్పంచి శీనయ్య, గ్రామస్థులు శుక్రవారం రాత్రి ఆత్మీయ సత్కారం చేశారు.



ప్రధానోపాధ్యాయుడ్ని సత్కరిస్తున్న మండల పరిషత్ ఉపాధ్యక్షులు

కొండాయగారిపాలెంలో ఉచిత వైద్యశిబిరం

కావలి గ్రామీణం,న్యూస్‌టుడే : మండలంలోని కొండాయగారిపాలెంలో శనివారం రామ్ సెంటర్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో తుమ్మలపెంట ప్రాథమిక వైద్యాధికారి వెంకటేశ్వర్లు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

23న రుణ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

బిట్రగుంట, న్యూస్‌టుడే: బోగోలు మండల అభివృద్ధి కార్యాలయ సమావేశమందిరంలో ఈ నెల 23న ఓబీఎంఎంస్‌లో వివిధ ప్రభుత్వ రుణాల కోసం దరఖాస్తు చేసిన వారికి ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీడీవో వీవీ శేషయ్య తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం అయిదు గంటల లోపు ఇంటర్వ్యూల ప్రక్రియ జరుగుతుందని దరఖాస్తుదారులు అవసరమైన ధ్రువీకరణ పత్రాలన్నీ వెంటపెట్టుకొని హాజరుకావాలని కోరారు.

చెత్తకుప్ప తొలగింపు

పట్టణంలోని వివేకానంద పార్కు వీధిలోని ఒరవ కాలువ వంతెన పక్కనే చెత్త పెద్ద కుప్పలా తయారైంది. దీంతో ఇక్కడ పందులు, కుక్కలు చేరి పరిసరాలను అధ్వానంగా చేస్తున్నాయి. చెత్త తొలగించకపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. ఇటుగా వెళ్లాలంటే వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఓ పాఠకుడు పంపిన చిత్రం 'మీరూ స్పందించండి' శీర్షికన 'ఈనాడు'లో ఆగస్టు 13వ తేదీ ప్రచురితమైంది. దీంతో స్పందించిన పుర అధికారులు, సిబ్బంది రోడ్డుపై పేరుకుపోయిన చెత్త తొలగించి శుభ్రం చేశారు.




రోడ్డు పక్కనే చెత్త కుప్ప.. తొలగించాక

మీరూ స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫోటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో పంపడమే

వాట్సప్ నెంబరు :

బోగోలు	: 9494295858
కావలి(పురపాలకం)	: 8500756423
కావలి(గ్రామీణం)	: 8008574974
దగదర్తి	: 9866132252
అల్లూరు	: 8008051666



సమస్య: పట్టణంలోని వంతెనకు ఉత్తరంగా క్రిష్టియన్ పేటకు వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉంది. వర్షం కురిస్తే నీరు నిలిచిపోతోంది. దీంతో ఇటుగా రాకపోకలు సాగించాలంటే ఇబ్బందికరంగా మారింది. వెంటనే రోడ్డు నిర్మాణాన్ని చేపట్టి రాకపోకలు సజావుగా జరిగేలా చూడాలి. **- మధు, స్థానికుడు**

సమాధానం : సమస్యను కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూస్తాం. **పుర కమిషనర్, ఎ.వెంకటేశ్వర్లు**



సమస్య: పట్టణంలోని ట్రంకు రోడ్డులో మౌలాలి ఆసుపత్రి ఎదురు వీధిలోని మురుగు కాలువ ప్లాస్టిక్, చెత్తాచెదారాంతో నిండిపోయింది. దీంతో మురుగునీరు ముందుకెళ్లడం లేదు. ఇక్కడ దోమలు ఎక్కువగా ఉన్నాయి. అంటురోగాలు వస్తాయేమోనని భయంగా ఉంది. కాలువలో పేరుకుపోయిన చెత్త తొలగించి మురుగు నీరు సక్రమంగా వెళ్లేలా చేయాలి. **- నాగరాజు, స్థానికుడు**

సమాధానం : కాలువలో పేరుకుపోయిన చెత్త తొలగించేలా చూస్తాం.
-ఎ.వెంకటేశ్వర్లు, పుర కమిషనర్

సమస్య: పట్టణంలోని రైల్వేస్టేషన్ కూడలిలో కల్వర్టు ప్రమాదకరంగా మారింది. ఇటుగా నిత్యం విద్యార్థులు, రైల్వేస్టేషన్‌కు వచ్చే ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. తరచూ ఇక్కడ ప్రమాదాలకు గురవుతున్నారు. వెంటనే కల్వర్టును నిర్మించి ప్రమాదాలు జరగకుండా చూడాలి. **- ఆనంద్, స్థానికుడు**

సమాధానం : కల్వర్టు నిర్మించేందుకు ఇప్పటికే నిధులు మంజూరయ్యాయి. త్వరలో నిర్మిస్తాం. **ఎ.వెంకటేశ్వర్లు, పుర కమిషనర్**



వివేకానందపార్కువీధి, వడ్డిపాలెం, పాతవూరు, క్రిష్టియన్‌పేట, రైల్వేరోడ్డు, న్యూస్‌టుడే: కావలి పట్టణం

పందుల స్వైర విహారం

బిట్రగుంట, న్యూస్‌టుడే: బోగోలు, విశ్వనాథరావుపేట, బిట్రగుంట రైల్వే పరిసరాల్లో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. పట్టపగలే పందులు బోగోలు, విశ్వనాథరావుపేట ర.భ రోడ్లపై జనావాసాల్లో తిరుగుతున్నాయి. కావలిలో జరిగిన ఘటన గుర్తొచ్చి ఉలిక్కిపడుతున్నారు. చిన్నపాటి వీధులు, మురుగుకాలువల్లో సైతం గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. రైల్వే కాలనీల్లో అయితే భారీ సైజుల్లో ఉండే పందులు తిరుగుతున్నాయి. తాళ్లూరు, బిట్రగుంట అడవుల్లో సైతం ఉండే అడవి పందులు దారితప్పి రైల్వే కాలనీలు, గ్రామాల శివారులో సంచరించడం చూసిన వారు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అడవిపందుల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



పిల్లల పంది విహారం



మురుగుకాలువలో పందులు

విఫలమైన బోర్లపై దృష్టి

అల్లూరు, న్యూస్‌టుడే: మండలంలో విఫలమైన బోర్లపై అధికారులు దృష్టి సారించారు. జిల్లా పరిపాలనాధికారి వీపైల మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో చర్చించారు. వ్యవసాయ, ఉపాధి హామీ, విద్యుత్తు, రెవెన్యూ శాఖల అధికారులతో మాట్లాడినట్లు సమాచారం. విఫలమైన బోర్ల కారణంగా ప్రమాదాలు జరుగుతుండడంతో వీటిపై దృష్టి సారించారు. ప్రమాదాలు జరగకుండా వీటిపై మూత పెట్టడం లేదా పూడ్చివేయాలని ఆదేశించారు. మండలంలోని బీరంగుంట, నార్తుఆమూలూరు, బట్రకాగొల్లు, గ్రద్దగుంట ప్రాంతాల్లో ఎక్కువగా బోర్లు వేస్తుంటారు. వీటిలో వ్యవసాయంతో పాటు ఇతర అవసరాలకు కోసం వేసిన బోర్లు విఫలమైతే వెంటనే గుర్తించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది. మండలంలో వదిలివేసిన బోర్ల వివరాలు సేకరించనున్నారు. వాల్టాచట్టం ప్రకారం బోరు వేసేందుకు ముందుగా మండల తహసీల్దారు అనుమతి తీసుకోవాల్సి ఉంది. అనుమతులు లేకుండా బోర్లు వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు. ప్రజాప్రయోజనం కోసం వేసే బోర్లకు రెవెన్యూశాఖ నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంది. అనుమతి లేకుండా బోర్లు వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు.

రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయం విధానాలపై సుభాషిణి పాలేకరి శిక్షణ కార్యక్రమం అక్టోబరు 8నుంచి 12వ తేదీ వరకు అనంతపురం జిల్లాలో జరుగుతుందని వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు తెలిపారు. శనివారం ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో ఇందుకూరుపేట, తోటపల్లిగూడూరు, ముత్తుకూరు మండలాల్లోని ప్రతి గ్రామ పంచాయతీ నుంచి ఒక రైతు చొప్పున ఎంపిక చేసి పంపిస్తామని వివరించారు.

అభివృద్ధి బాటలో రామచంద్రాపురం



గ్రామంలో వేసిన సిమెంట్ రోడ్డు

రామచంద్రాపురం(కావలి గ్రామీణం),న్యూస్‌టుడే: మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో 250 ఇళ్లు ఉన్నాయి. వెయ్యి మంది వరకు ప్రజలు ఉన్నారు. అయితే అనాదిగా పాలకులు గ్రామంపై చిన్న చూపు చూశారు. దీంతో సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రామానికి గత ఎన్నికల్లో సర్పంచిగా ఎన్నికైన కోసూరి లక్ష్మీప్రత్యూష గ్రామాన్ని అభివృద్ధి బాటలో నిలపాలని తలచారు. గ్రామాభివృద్ధిపై దృష్టిపెట్టారు. గ్రామ పెద్దలతో చర్చించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ నిధులను సాధించారు. సౌకర్యాలు కల్పించడంపై దృష్టి పెట్టారు. సిమెంట్ రోడ్లు, చేతి పంపులు, అంతర్గత రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటుచేయించారు.

అభివృద్ధి ఇలా..

- ఉపాధి హామీ పథకం, 14వ ఆర్థిక సంఘం నిధులు రూ. 14 లక్షలతో గ్రామంలో సిమెంటు రోడ్లు ఏర్పాటు
- రూ. 10 లక్షలతో మంచినీటి ట్యాంకు నిర్మాణం
- రూ. 3 లక్షలతో తాగునీటి పైపులైన్లు
- ఉపాధి హామీ పథకం నిధులు రూ. 10 లక్షలతో శ్మశాన వాటికి ఏర్పాటు
- రూ. 1లక్షతో అంతర్గత రోడ్లకు మరమ్మతులు
- ప్రతి ఇంటికి మరుగుదొడ్డి, ఇంకుడు గుంతలు
- నీరు చెట్టు పథకం ద్వారా రూ. 10లక్షలతో చెరువు అభివృద్ధి
- సొంత నిధులు రూ. 2 లక్షలతో తాగు నీటి పైపులైన్లు, అంతర్గత రోడ్లకు మరమ్మతులు

ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా:

కోసూరి లక్ష్మీప్రత్యూష, సర్పంచి



గతంలో గ్రామం అభివృద్ధిలో వెనుకబడి ఉండేది. గ్రామ సర్పంచిగా ఎన్నికైన తరువాత పలు అభివృద్ధి పనులు చేపట్టాను. సమస్యలు లేకుండా చేశాం. వీధి దీపాలు ఏర్పాటుచేశాం. నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇతర సమస్యలను ఏడాది లోపు పరిష్కరించి గ్రామాన్ని ఆదర్శ గా తీర్చిదిద్దుతాం.

చెరువుల్లో మట్టి తరలింపునకు అనుమతులు



పురిణి చెరువులో మట్టి తీస్తున్న యంత్రం

పురిని(అల్లూరు), న్యూస్‌టుడే: మండలంలోని చెరువుల్లో మట్టిని రైతులు పొలాలకు తోలుకొనేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు నీటి పారుదల శాఖ ఏఈ పెంచల బాబు తెలిపారు. ఇప్పటికే మండలంలోని పురిణి చెరువులో మట్టిని రైతులు తరలిస్తున్నారన్నారు. అల్లూరు చెరువులో మట్టిని తీసుకుపోయేందుకు అనుమతులు కోసం ప్రతిపాదనలు పంపుతున్నట్లు వివరించారు. నీరు-చెట్టు కార్యక్రమంలో చెరువులో మట్టిని యంత్రం ద్వారా ట్రాక్టర్ల ట్రక్కులకు ఉచితంగా నింపుతామన్నారు. ఇందుకు సంబంధించిన నిబంధనల ప్రకారం మట్టిని తీసుకెళ్లేందుకు అనుమతులు ఇస్తామని వివరించారు. చెరువుల్లో మట్టి తొలగింపుతో రైతులకు చాలా ఉపయోగకరం ఉంటుందన్నారు. చెరువుల్లో ఒండ్రు మట్టి పొలాల్లో తోలుకుంటే ఉపయోగకరంగా ఉంటుందని ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుందని వివరించారు. ఇప్పటికే సాగునీటి సంఘాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి నిర్ణయాలు తీసుకున్నామని వివరించారు. అల్లూరు చెరువులో మట్టిని నిబంధనల ప్రకారం తీసుకెళ్లాల్సి ఉంటుందన్నారు. నిర్ధారించిన స్థలంలో కొలతల ప్రకారం మట్టి తీస్తామన్నారు. యంత్రం ద్వారా ట్రాక్టర్లకు ఉచితంగా నింపుతామని అన్నారు. మిగిలిన రవాణా ఛార్జీలు రైతులు భరించాల్సి ఉంటుందన్నారు. కొద్ది సంవత్సరాలుగా చెరువుల్లో నీరు ఉండడంతో మట్టి తరలింపునకు అవకాశం లేకుండా పోయిందని ప్రస్తుతం ఈ అవకాశం వచ్చిందన్నారు. చాలా మంది రైతులు మట్టి తీసుకువెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మట్టిని తీసుకుపోయేందుకు అనేక మంది రైతులతో పాటు సాగునీటి సంఘాల ప్రతినిధులు తమ దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. ఈవిషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. సాగునీటి సంఘం ప్రతినిధులు సాధ్యం అయినంత వరకు ఎక్కువ మంది రైతులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వారం రోజుల్లో అనుమతులు రాగానే మట్టి తరలింపు ప్రారంభం అవుతుందన్నారు. మట్టి అవసరం అయిన రైతులు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

EENADU CLASSIFIEDS

BIRTHDAY GREETING



AUTOMOTIVE

VEHICLES FOR SALE

మారుతి హైరూఫ్ వ్యాన్ అక్టోబర్ 2000 మోడల్ వైట్ 19073 కి.మీ తిరిగి మంచి కండిషన్‌లో ఉన్న బండి అమ్మబడును S.కొండ సం.ప్ర 9844056211

BUSINESS SERVICES

BUSINESS OFFER

Learn & Earn in Commodity, Stocks, Forx Trading with Low Brokerage Charges with Free online Technical Analysis Training. Ph: 97038 88872, www.mydemat.com

పేపర్ ప్లేట్, పేపర్‌గ్లాస్, మిషన్స్ ద్వారా నెలకు 30,000 సంపాదించే అవకాశం. తాయారయిన వస్తువును మేమే కొంటాం. కోర్టుద్వారా ఎగ్రిమెంట్ చేయబడును. ✆ 99511 33331, భీమవరం.

PACKERS & MOVERS

Rajesh International Packers & Movers. Household items shift with reasonable Rates, own vehicle with GPRS System. ✆ 90525 19561

Sri Sai Thirumala Pakers & Movers All over india. Mini Lorry Supplier specialist in House Hold Articles Paking & Shifting 100% care. ✆ 95509 93612

SRR Packers & Movers, House / Office Shifting..? Packing & Move to all Over India. Lorry Parcel Service Available. Cell : 95734 44666, 88974 44666, 0861-2355533

BEAUTY / PERSONAL CARE

BEAUTY PARLOUR

బుజ్జీస్ బ్యూటీ పార్లర్ Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. ✆ 2347011

మయూరి బ్యూటీ పార్లర్ (స్త్రీలకు) టెక్కేమిట్ట, నెల్లూరు. స్థాపితం : 1982, 35వ వార్షికోత్సవం. బ్యూటిషియన్ కోర్సులు, వెయిట్ రిడక్షన్ ట్రీట్‌మెంట్‌లు డిస్కౌంట్‌లో ✆ 92464 33317, 93473 34224.

EDUCATION

గ్రూప్స్ JOB కావాలంటే IAS, గ్రూప్ I/II/IV VRO, VRA, SI, కానిస్టేబుల్స్, రైల్వేస్‌లో ఉద్యోగం 6 నెలల నుండి 12 నెలల ఆదర్శ లాంగ్‌టర్మ్ కోచింగ్ (ఆగష్టు 17 ఉ॥, 9 గం॥కు ప్రారంభం)తోనే సాధ్యం. ఆదర్శ VRC చాకలివీధి, నెల్లూరు. Cont: 93916 34466

HOME TUTIONS

Home Tutions IIT, MAINS, Intermediateకి Mathamatics Home Tutiions చెప్పబడును. నెల్లూరు. Contact: 72869 09610

శ్రీచరణ్ IIT అకాడమి. 1 to X, ఇంటర్, EAMCET, JEE, IIT, NEET & ఇంజినీరింగ్ subjectలకు మీ ఇంటి వద్ద/ మావద్ద సీనియర్లచే ర్యాంక్ గ్యారంటీ శిక్షణ. Cont: 99635 18004

FURNITURE & FURNISHING



REAL ESTATE

నెల్లూరులోని అన్ని లేఅవుట్స్ పడారుపల్లి, కొండాయపాళెం, కనుపర్తిపాడు, వేదాయపాళెం, B.B.నెల్లూరు, చెముడుగుంట, కాకుటూరు, వెంకటాచలం ఏరియాలలో ప్లాట్లు అమ్మదలచిన, కొనదలచిన. ✆ 94409 34689, 97048 87789, 99896 07567



FLAT FOR SALE

Flat for Sale



నెల్లూరు మద్రాసు బస్టాండు దగ్గర జూబ్లీ హాస్పిటల్ వెనుక (రెడ్‌క్రాస్ రోడ్డులో) Pride Constructions వారి నిర్మాణంలో ఉన్న PRIDE GALAXY అపార్టుమెంట్ నందు 3 BHK, 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు.

Cell: 94402 76429

PLOT FOR SALE

అంకణం 35 వేలకే నెల్లూరు కార్పొరేషన్‌లో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు 20 అడుగులలో త్రాగునీరు, తారురోడ్డుతో DTCP ప్లాట్లు 75% బ్యాంక్‌లోను కలదు. ✆ 99667 37316

నెల్లూరు రైల్వేస్టేషన్‌కి కేవలం 7KM దూరంలో DTCP అప్రూవల్ లేఅవుట్‌లో ప్లాట్లు అమ్మబడును. లోను సౌకర్యం కలదు, అంకణం 35 వేలు. ✆ 91214 52347

25% భారీ డిస్కౌంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ డాక్టర్స్, ఆఫీసర్స్‌కు మాత్రమే. NH5 మెయిన్ రోడ్డుకు ఫాం హౌస్‌లకు, స్కూల్స్ ఇళ్ళకు అనువైన ప్లాట్స్ NUDA, స్పాట్ రి॥తో కలవు. ✆ 83095 88817

నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని 80 అం॥ ప్లాట్లు అమ్మబడును. తూర్పుఫేసింగ్ ప్లాట్లు అతి తక్కువ ధరకే అమ్మబడును. 80 అం॥లో 30 అం॥లు అయిన 50 అం॥లు అయిన ఇవ్వబడును. ✆ 95736 02691

LEASE / RENT

LEASE/ RENT

పొదలకూరు రోడ్, సౌరాయి అంగడి సెంటర్ మెయిన్‌రోడ్ 100 అంకణం (800 Sq.yds), G+4 Commercial Space for rent/ lease, షాపింగ్ మాల్స్, Educational Institutions Banks, Hospital, Showroom, Offices కు అనువు. అవసరానికి అనుగుణంగా Construction చేయబడును

Cont: 9652910043

TOLET

నెల్లూరు బి.వి.నగర్ మెయిన్ రోడ్డు ఆనుకొని SLN టవర్స్ 4500 Sft గల 1st, 2nd, 3rd ఫ్లోర్ కమర్షియల్ Govt., Pvt. Sectors అద్దెకు ఇవ్వబడును. ✆ 94407 39890

రంగనాయకుల స్వామి గుడి దగ్గరలో 1200 చ॥ అ॥ గోడౌను ఇనమడుగు రోడ్డులో 2500 చ॥ అ॥ గోడౌన్ బాడుగకు ఇవ్వబడును. ✆ 88978 13611

నెల్లూరు సిటి బ్యాంకు కాలనీ మినిబైపాస్ దగ్గర నారాయణ హైస్కూలుకు అతి దగ్గరలో సింగిల్ బెడ్‌రూమ్ అన్ని వసతులతో అద్దెకు కలదు. సంప్ర॥ ✆ 99858 41398, 88860 86920

ఇస్కాన్‌సిటీ నందు 8000 Sft బిల్డింగ్ స్కూల్‌లకు, కాలేజీలకు, ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. ✆ 98481 20731, 89198 57875

నెల్లూరు కరెంట్ ఆఫీసు సెంటర్ SBI కాలనీ 1st లైన్‌లో 2 BHK అటాచ్డ్ బాత్‌రూమ్స్, గీజర్, ఎ.సి కల్గిన ఇల్లు బాడుగకు ✆ 93911 43381, 96763 99903

COMMERCIAL

నెల్లూరు ఉయ్యాలకాలువ రోడ్డులో కమర్షియల్‌గా ఆఫీసులకు గాని, బిజినెస్ షాపులకు గాని, గ్రౌండ్ ఫ్లోరులో (40x14) 550 చదరపు అడుగులు. 2nd ఫ్లోరులో (40x30) 1200 చదరపు అడుగులు & (40x15) 600 చదరపు అడుగులు అద్దెకు కలదు. సంప్రదించండి. ✆ 99499 39347, 93473 38779.

JOBS

Wanted PreSchool. Teachers with Minimum Degree with Pleasing Personality. Below 30y Spoken English is Must. ✆ 98665 17173

Wanted Accountant Fresher/ Experienced in Food Industry. Qual : Tally, ERP (Inventary) Sal : 10,000/- to 15,000/-. Suguna Food Ind. ✆ 70198 28461

ఒంగోలు క్యాంటీన్ నందు పనిచేయుటకు సౌత్ ఇండియన్ మాస్టర్స్, అసిస్టెంట్ మాస్టర్స్, హెల్పర్స్, కిచెన్ సూపర్‌వైజర్, సర్వీస్ బాయ్స్/ గర్ల్స్ కావలెను. Cell: 7675869157.

శ్రీరామ్ చిట్స్ ప్రై లిమిటెడ్ నెల్లూరు-2 బ్రాంచీ నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. వయస్సు : 30 సం॥లోపు, అర్హత : ఏదైనా డిగ్రీ. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర॥ ✆ 73820 82872, 98498 24053

AGRIBUSINESS

POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

MUSHROOMS

ఫ్రెష్ పుట్టగొడుగుల డీలర్‌షిప్. మష్రూమ్స్ పెంపకం ద్వారా రోజూ ఇంట్లో పనిచేస్తూ 10 వేలు ఆపై ఆదాయం. శిక్షణ ఇచ్చి మష్రూమ్స్ కొంటాం. విత్తనాలు లభించును. ✆ 9966158007.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

School Van, Ashok Leyland, 2006 Model, 32 Seater, Running Condition is Ready for Sale Cost 1,40,000/- for Details Contact. Chaitanya Vidyalaya, Podalakur. ✆ 81212 34592, 94906 33363

407 LPT 2010 నవంబరు మోడల్ & సీల్డ్ టైర్, రీడింగ్: 80000 మైలేజ్ కలిగిన గుడ్ కండీషన్ కలిగిన వెహికల్ అమ్మబడును. ✆ 92481 61107

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

అల్కలైన్ వాటర్ ప్యూరిఫైడ్ డిస్ట్రిబ్యూటర్స్ AP లో కావలెను. జిల్లా స్థాయి డిస్ట్రిబ్యూటర్స్ ఎంపిక ఈ నెల 20న విజయవాడలో జరుగును. ఆసక్తి కల్గిన వారు సంప్ర॥ 7331125333

BUSINESS OFFER

Setup your Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

Forex, Bit Coin ట్రేడింగ్ నందు మీ సొంత అకౌంట్‌లో పెట్టుబడి పెట్టండి మంచి ఆదాయం పొందండి. సంప్రదించండి. ✆ 9704809407.

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

శ్రీ వాసవి కుటీర పరిశ్రమ తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం. తయారైన సరుకు మేమే కొంటాం. హైడ్రాలిక్ మిషన్స్ కలవు. కోతిబొమ్మ సెంటర్, గుడివాడ. ✆ 98491 23008.

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39826 & 91339 44326.

గణేష్‌నాగ కుటీర పరిశ్రమ 23 వేల పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం తయారు అయినవి కొంటాం. అగ్రిమెంట్ కలదు. గుంటూరు. ✆ 95056 88898

కంచి, ఆరణి, ఉప్పాడ, ఇక్కత్, గద్వాల్, కలకత్తా వర్క్స్, నైటీస్, పెట్టికోట్స్, లెగ్గిన్స్, చున్నీస్, రేమండ్స్, లెనిన్స్, e.t.c. మ్యాన్‌ఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు. మహంకాళి టెంపుల్ Sec-Bad. ✆ 8498900930

Make in India లో భాగంగా సర్జికల్ మెటల్‌తో తయారు కాబడి పోషక పదార్థాలు పాడవకుండా, ఆయిల్ లేకుండా వండుకునే కుక్‌వేర్‌ని ప్రమోట్ చేయడానికి తాలూక వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. మహిళలకి దంపతులకు ఇది చక్కటి అవకాశం. ✆ 90607 93344, 78995 75899.

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడిలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908703866

FOR SALE

Restaurant for Sale: Andhra Mirachi Family Restaurant in Tirupati, D.R.Mahal Road, Near by bus stand, Railway Station. 90105 00017.

EDUCATION

HOME TUTIONS

Coaching for 6 to 10 (IIT), Inter, Opeartions Research (or) Engg. Drawing, Diploma subjects, Allen Academy ✆ 70363 96006, 78933 88459

HEALTH CARE

HIV/AIDS కన్సల్టెంట్ CD4 కౌంట్ పెంచబడును. యాంటి రెట్రోవైరల్ థెరపి ఇవ్వబడును. సెక్స్ సంబంధిత (STD) వ్యాధులకు ప్రత్యేక చికిత్స. 94404 93814

PLASTIC SURGERY

డా॥ ఎస్.శిరీష, M.S. (G.S.), M.Ch. (Plastic Surgery) ప్లాస్టిక్, కాస్మటిక్, బర్న్‌కి ఆపరేషన్లు చేయబడును. శిరీషా ప్లాస్టిక్ & కాస్మటిక్ సర్జరి క్లినిక్ ✆ 0877-2227444, 94902 08144.

CHEST PHYSICIAN

S.V. కంప్యూటరైజ్డ్ అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. డా॥ ఎస్.సుబ్బారావు, M.D. Chest శ్వాసకోశ వ్యాధుల నిపుణులు- వీడియో బ్రాంకోస్కోపి Sleep Study (గురకవ్యాధి), RICU 24 గంటలు అత్యవసర కేసులు చూడబడును. రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. ✆ 0877-2254208, Cell: 94414 86168.

RHEUMATALOGY

డా॥ పి.దామోదరం, MDDM (NIMS), రుమటాలజిస్ట్, కీళ్ళవాతం నిపుణులు. శుభోదయ రుమటాలజి హాస్పిటల్, Opp. SBH, రామానుజం సర్కిల్ దగ్గర, తిరుచానూరు రోడ్డు, తిరుపతి. ✆ 77023 22499.

అధిక స్పందనలు పొందండి.
వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...

B/w 5 లైన్ల ప్రకటన రూ. 275/- మాత్రమే

వివరాలకు..

నెల్లూరు	80085 13290 80085 97618
గూడూరు	80087 09910
సూళ్ళూరుపేట	90007 66031
నాయుడుపేట	80085 10776
వెంకటగిరి	80087 09910
కావలి	80080 01790 80087 09912
ఆత్మకూరు	80087 09727
ఉదయగిరి	80085 51256

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.

B&W : రూ. 600
Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

NUERO

డా॥ మహేశ్వర్‌రెడ్డి, న్యూరోసర్జన్‌గారిచే NTR వైద్యసేవ ఆరోగ్యశ్రీ EHS సౌకర్యముగల పేషెంట్లకు తలలో, మెదడులో గడ్డలకు Brain Tumour, తలలో నీరు Hydrocephalus కు నారాయణాద్రి హాస్పిటల్, తిరుపతినందు ఉచితంగా ఆపరేషన్ చేయబడును. ✆ 90008 74270.

JOINT REPLACEMENT

డా॥ వి.సునందకుమార్‌రెడ్డి, M.S. Ortho గారిచే EHS, APSPDCL, ESI మరియు ఇతర CGHS సౌకర్యము గల ఉద్యోగస్తులకు, పెన్షనర్లకు, వారి కుటుంబసభ్యులకు అత్యాధునిక పరికరమును ఉపయోగిస్తూ కీళ్లమార్పిడి ఆపరేషన్లు ఇప్పుడు నారాయణాద్రి హాస్పిటల్‌నందు ఉచితంగా చేయబడును. ✆ 77998 10108.

HOME NEEDS

PEST CONTROL

హైదరాబాద్ పెస్ట్ కంట్రోల్ ISO సర్టిఫైడ్ & లైసెన్స్ కలిగిన ఏకైక సంస్థ చెదలు, బొద్దింకల శాశ్వత నివారణకు సంప్రదించండి. అభిరామ్ హోటల్ దగ్గర, నెల్లూరు. ✆ 0861-6457775, 90005 51888

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ఉచితం లక్కీస్టోన్ - పేరులో స్పెల్లింగ్ కరెక్షన్, సరిచేసిన పేరు DTP ప్రింట్, 19 అదృష్టఅంశాలతో సక్సెస్ సాధించగలరు. ఫీజు: 500. పోస్ట్‌మ్యాన్‌కు చెల్లించి తీసుకోండి. ✆ 9700938014

శ్రీ రాఘవేంద్ర జ్యోతిషాలయం: పవిత్ర క్షేత్రం కాశీలో వాక్కుసిద్ధి, మంత్రసిద్ధి పొందిన శ్రీ రాఘవేంద్ర సిద్ధాంతి గారు మీ బొటనవేలు, హస్తరేఖలు ద్వారా ఎటువంటి సమస్యలైనా శాశ్వత పరిష్కారం చూపబడును. శ్రీ రాజరాజేశ్వరి గుడి ఎదురుగా, నెల్లూరు. ✆ 96522 26193

PERSONAL INTEREST COURSES

TAILORING

మీకు టైలరింగ్ వచ్చా అయితే మీ ఇంటి వద్దే ఉంటూ టైలరింగ్ చేసుకొనే అవకాశం కల్పిస్తుంది మా ఫ్యాక్టరీ. ✆ 94406 40514, 0861-2330514

PEOPLE CARE

OLD AGE HOME

వీర వృద్ధుల ఆశ్రమం, వృద్ధాప్యం, పక్షవాతం, దీర్ఘకాలిక వ్యాధులు, కోమ స్థితి, అంతిమదశ వారికి ఆశ్రమంలో మెడికల్, ఫిజియో థెరపి సేవలు, మిని బైపాస్, NLR. ✆ 0861-6521666, 95424 45666

PET & PETS CARE

KENNELS

K-9 Dog Training: మావద్ద పెంపుడు కుక్కలకు ట్రైనింగ్, grooming మరియు హాస్టల్ వసతి కలదు. వివరాలకు: 91216 95057, 91216 95058

REAL ESTATE

మీరు కోరిన ధరలలో, కోరిన ఏరియాలలో ఇళ్ళు, ప్లాట్లు కలవు. మీ ఇళ్లు, ప్లాట్లు, పొలములు అమ్మదలచిన 15 రోజులలో అమ్మగలము. ✆ 72070 00444, 89777 91977

నెల్లూరు సిటి హరనాథపురం వద్ద G+4 ప్రతి ఇండిపెండ్స్ ప్లాట్లు 2600 sft మీకు కావల్సిన విధంగా కట్టించి ఇవ్వబడును. మరియు సిటికి 50 కి.మీ. పరిధిలో పొలం కావల్సినవారు. సం॥ ✆ 91333 45299, 72073 45677

నెల్లూరు కాశీకేల అగ్రహారం, ట్రంకురోడ్డు, మూన్ ల్యాండ్ అపార్టుమెంట్స్ ఎదురుగా 6 1/2 అం॥ల సెల్లార్ ఫ్లోర్ అమ్మబడును. సంప్ర॥ ✆ 98490 48390, 98490 48490

FLAT FOR SALE

రాజధానికి ఏరియాలో N.H.5 ప్రక్కన I.T.HUB, హ్యాయ్‌లాండ్‌కి అతి సమీపంలో 2BHK, 3BHK అన్ని వసతులతో కలిగిన డీలక్స్ ఫ్లాట్స్ కలవు. ✆ 93930 64363

మినిబైపాస్ శ్రీహరి నగర్‌లోని బాలాజీ ఎలైట్ అపార్ట్‌మెంట్ 4th ఫ్లోర్ Flat No: D2, 1150 Sqft, 2BHK అమ్మకమునకు కలదు. ✆ 94403 93503, 98495 50068

మనుమసిద్ధినగర్ నందు సాయి సంజీవని ఎన్‌క్లేవ్‌లో 1st ఫ్లోర్, తూర్పు, ఈశాన్య కార్నర్. 1120 S.ft. 2 బెడ్‌రూమ్ డీలక్స్ ఫ్లాట్ అమ్మబడును. ✆ 93939 63963

పొదలకూరు రోడ్డు తెలుగుగంగ క్వార్టర్స్ పక్కన "సాయి హోమ్స్" అపార్ట్‌మెంట్ నందు కేవలం ఒకేఒక్క 2BHK ఫ్లాట్ అమ్మకానికి కలదు. గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నది. ✆ 90101 35296

ఆత్మకూరు బస్టాండ్‌కి దగ్గరగా సుమ రెసిడెన్సీ నందు1560 చ॥అ 3BHK అమ్మబడును. 2nd floor 203 గృహప్రవేశమునకు సిద్ధంగా వున్నది. Con :94401 34615.

చిల్డ్రన్స్ పార్క్ దగ్గరలో దేవి ప్యారడైజ్ ప్రక్కన శ్రీనివాస అపార్ట్‌మెంట్ నందు 2 BHK ఫ్లాట్ అమ్మబడును. ✆ 98495 16648.

మినిబైపాస్ రోడ్డుకి శ్రీహరి కాలనీ నందు 2బెడ్‌రూమ్ ఫ్లాట్ (1150 Sft) 5 Years Old, with ఉడ్‌వర్క్‌తో అమ్మబడును. Contact: 81210 90006

More Classifieds on Page No. 7

గమనిక క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తెర-చాటు అమ్మకాలు

(మొదటిపేజీ తరవాయి) ఆదేశించారు. స్పందించిన ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చెన్నకేశవులు బార్ అమ్మకాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి సీజ్ చేశారు.

● వేదాయపాళెం బార్ యజమాని అక్రమంగా మద్యం అమ్మకాలు చేయడాన్ని గుర్తించిన స్థానికులు ఎక్సైజ్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. రెండు గోతాల మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నా మధ్యవర్తిత్వంతో నగదు వాటాలు వేసుకుని సీసాలను మాత్రం వదిలేశారు. అంతకు ముందు అదే బార్ నిర్వాహకులు ఆటోనగర్ ప్రాంతంలో మద్యం విడి(లూజ్) అమ్మకాలపై పలువురు స్థానికులు చేసిన ఫిర్యాదును పోలీసులు చర్యలు తీసుకోలేదు.

● నగరంలోని మనుమసిద్ది నగర్‌లో ఓ బార్ యజమాని అదే ప్రాంతానికి మరో మద్యం దుకాణం రాకుండా ఎక్సైజ్ పోలీసుల సహకారంతో అడ్డుకున్నారు. ఇందులో భాగంగానే ఇటీవల స్థానికులతో మద్యం దుకాణం వద్దంటూ నిరసన చేశారు. నగరంలో ఎక్సైజ్ పోలీస్టేషన్‌పై కొంత మంది మద్యం వ్యాపారులు సిండికేటుగా మారి పెత్తనం చేస్తున్నారు. ఇందులో భాగంగానే నగరంలో పలు దుకాణాల్లో అమ్మకాలను నిబంధనల ఉల్లంఘనతోనే చేస్తున్నారు.

● నెల్లూరు ఏసీ కూరగాయల మార్కెట్ ప్రాంతంలోని ఓ మద్యం దుకాణం ముందు రోడ్డుపై పందిరి వేసి అమ్మకాలు చేస్తున్నారు. ఆ మార్గంలో సాయంత్రం నుంచి రాత్రి వరకు రాకపోకలు సాగించలేని పరిస్థితులు నెలకొన్నాయి. రోడ్డుపైనే మందుబాబులు మద్యం సేవిస్తున్నారని ఎక్సైజ్ శాఖకు అనేక ఫిర్యాదులు చేరినా అమ్మకాలు నియంత్రించిన దాఖలాలులేవు.

● కనపర్తిపాడు- గొలగమూడి రహదారి ప్రాంతంలో ఉన్న మద్యం దుకాణాల వద్ద రోడ్డుపైనే అమ్మకాలు చేస్తున్నారు. గొలగమూడి గుడికి వెళ్లే వారు మందు బాబుల ఆగడాలు చూసి ఆ మార్గంలో ప్రయాణించాలంటే భయాందోళనకు గురవుతున్నారు.



ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో బోర్డు

చర్యలు తీసుకుంటాం

– శ్రీనివాసరావు, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్

జిల్లాలో జరుగుతున్న మద్యం అక్రమాలపై సమాచారం ఉంది. చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేస్తాం. మద్యం రోడ్డు మీద సేవించడం నిబంధనలకు విరుద్ధం. దుకాణం గది పూర్తి కాకుండానే అనుమతులు ఇవ్వకూడదు. పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

REAL ESTATE



HOUSE FOR SALE

వెంకటగిరి మండలం వెంకటగిరి టౌన్‌లో రాజవీధిలో స్టేజి ఎదురుగా ఉండు 48 అంకణముల ఇల్లు అమ్మబడును. Cont: 74164 85777, 92469 94985.

నెల్లూరు, పొదలకూరురోడ్డు తెలుగుగంగ క్వార్టర్స్ దగ్గర గాంధీ రోశయ్య నగర్‌లో 15 అం॥ స్థలంలో 27 అం॥ అధునాతనంగా కట్టిన 2 ఫ్లోర్స్ నార్త్‌ఫేస్ కొత్త బిల్డింగ్ ఇల్లు అమ్మకం. Cont: 97030 10777

నెల్లూరు కస్తూరిదేవి స్కూల్‌వీధి శాంతినగర్‌లోని క్రిసెంట్‌మేనర్‌లో మంచివాస్తు ఉడ్‌వర్క్ అన్నివసతులతోగల 3 BHK ఫ్లాట్ అమబడును. సెల్ : 9490425475.

నెల్లూరు ట్రంకురోడ్డు చందన బ్రదర్స్ వరుసలో కమర్షియల్ మెయిన్‌రోడ్డుకి తూర్పుఫేస్ 3వ ఫ్లోర్, 15 అం॥ కట్టుబడితో పూర్తి ఇంటీరియర్స్‌తో కలిపి అం॥ రేటు: రూ. 1,55,000/-. ✆ 94927 08070

నాయుడుపేట పిచ్చిరెడ్డితోపు Bmr లేఅవుట్ నందు నారాయణ స్కూల్ దక్షిణమున 4 ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మబడును. సంప్ర॥ ✆ 98859 77237, 85230 69427

అం॥ 23 వేలకే నెల్లూరు నగర పరిధిలో DTCP లేఅవుట్ నందు 75% బ్యాంక్ లోన్‌తో మెయిన్ రోడ్డుకి పిలిసిటీ & స్పోర్ట్స్ యూనివర్సిటీ వద్ద Non పొల్యూషన్ జోన్ దగ్గర ప్లాట్లు ✆ 94416 52558

రామదాసుకండ్రిగ విలేజ్ నందు N.R.Y. వారి లేఅవుట్‌లో 17 1/2, 16 1/2, 19 అం॥ల ప్లాట్లు కలవు. సంప్ర॥ ✆ 83097 97034, 98855 84445

అద్భుత ఆఫర్ NH5కి, పోర్టుకి 15 అం॥లు కేవలం 99,001/- పామ్ ల్యాండ్ 3Y ఫ్రీ, Reg ఫ్రీ. తడ ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్ ప్రక్కన 33 1/4 ప్లాట్లు + కన్‌స్ట్రక్షన్‌తో అతి తక్కువ రేట్లలో అమ్మబడును. లోన్ సౌకర్యం కలదు. Cont : 96426 32296

నెల్లూరు పొదలకూరురోడ్డు సబ్‌స్టేషన్ ఎదుట వసుధ లేఅవుట్ నందు వెంటనే ఇల్లు కట్టుకుటకు అనువైన పడమర 33 1/2 అం॥ ప్లాట్లు అమ్మబడును. అంకణం 50 వేలు. ✆ 95537 59527, 97004 71008

నెల్లూరు సిటీ అన్నమయ్య సర్కిల్ వద్ద తూర్పు, ఉత్తరం, పడమర రోడ్డు కల్గిన 75 అం॥ కమర్షియల్ ప్లాట్లు మొత్తంగా గానీ, విడివిడిగా గానీ అమ్మబడును. మరియు సిటీ పరిధిలో లోన్స్ సౌకర్యం కల్గి చిన్న ప్లాట్లు అపార్ట్‌మెంట్‌కు అనుకూలమైన ప్లాట్లు అమ్మబడును. లేదా డెవలప్‌మెంట్‌కు ఇవ్వబడును. ✆ 94416 50605, 70132 77922

LAND FOR SALE

ప్రకాశం జిల్లా పామూరు నుండి 5 K.m దూరం (విరువూరు రోడ్)లో తారురోడ్డు ఫేసింగ్‌కు 16 ఎకరములు గొప్ప నీటి వసతి కలిగి, మంచి కండీషన్‌లో గల 675 బత్తాయి, 450 మామిడి, 150 సపోటా, 275 టేకు, 150కి పైగా ఇతరచెట్లు కలిగి సంవత్సరానికి 9 లక్షల నికర ఆదాయమునిచ్చే అందమైన తోట అనుకూలమైన రేటుకి అమ్మబడును సంప్ర॥ 9553291315, 9440477859.

PLOT FOR SALE

DTCP Approved New Layout Open Per Sq 630/- Chennai @ ARani Bazar Nr on NH5, RMK, TJS Colleges @ 4Km. 09176659235

హయత్‌నగర్, కోహెడ పెద్దఅంబర్‌పేట, లక్ష్మారెడ్డిపాలెం, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారములో ప్లాట్లు అమ్మలాన్నా, కొనాలన్నా ✆ 9848775981/ 9391775981

సూళ్ళూరుపేట హైవేలో పులివెందల గ్రామం హరిశ్రీనివాసలే అవుట్‌లో ప్లాట్ నెం 80, 25 అంకణాల స్థలము అమ్మబడును. ✆ 94906 35551.

హైద్రాబాద్ హయత్‌నగర్ (మం॥)లో జనప్రియ, శ్రీమిత్ర, మైత్రివనం, సైబర్‌సిటీ, స్వారసిటీ, తొర్రూర్, కోహెడ, రామదాసుపల్లిలో ప్లాట్లు కొనబడును. ✆ 9951021049/ 9394897637.

SHOP FOR SALE

సేల్స్ & సర్వీస్ షాపు అమ్మబడును. రామలింగాపురం. Opp: ఆయుష్ డెంటల్ కేర్, నెల్లూరు. ✆ 95051 51257, 79899 69929

PROPERTY FOR SALE

నజీర్‌తోట, నవాబ్‌పేట, నెల్లూరు మెయిన్ రోడ్డుకు అతి సమీపాన అతి తక్కువ ధరకే సుమారు 40 అంకణాల G+2 కమర్షియల్ బిల్డింగ్, స్కూలు, కాలేజ్/హాస్పిటల్‌కు అనుకూలం ✆ 9985093357



1111 sft Office Space Available for rent behind SBI Bank Venkatramapuram, Near Pule Statue, Mini bypass, Nellore. ✆ 93462 25080, 81215 84737.

నెల్లూరు వెంకట్రామపురంలో 1st ఫ్లోర్‌లో 1000 s.f.t. & బృందావనంలో 1st ఫ్లోర్‌నందు 2 బెడ్రూమ్ ఇల్లు ఫ్యామిలీ/ ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 94403 91190

నెల్లూరు రామ్‌నగర్ వేమాల శెట్టిబావి దగ్గర TTD కళ్యాణ మండపం ఎదురువీధి వివరన ఇండిపెండెంట్ హౌస్ అమ్మబడును లేదా బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 91003 12552

నెల్లూరు చిల్డ్రన్స్ పార్క్ దగ్గర వెంకటేశ్వర నిలయం అపార్ట్‌మెంట్‌లో 2 BHK ★ నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్ దగ్గర 1 & 2 BHK ఇళ్ళు బాడుగకు. Cont: 94402 77315, 96423 21033

నెల్లూరు బాలాజీనగర్ అన్నపూర్ణ అపార్ట్‌మెంట్స్ దగ్గర 3 బెడ్‌రూమ్, ఫస్ట్‌ఫ్లోర్ హౌస్ బాడుగకు కలదు. సంప్రదించండి. ✆ 92482 10969

నెల్లూరు గాయిత్రినగర్ 3వలైన్ IIఫ్లోర్ డబుల్‌బెడ్‌రూం 1400 చ॥అ॥ కార్ పార్కింగ్ - రెసిడెన్సీ ఆఫీసులకు బాడుగకు. Cont: 95737 17015.

నెల్లూరు రామ్మూర్తినగర్ 3rd మెయిన్, 3rd క్రాస్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌లో 3BHK హౌస్ బాడుగకు ఇవ్వబడును. కార్ పార్కింగ్ కలదు. (బిజినెస్ ఇంట్రెస్టెడ్) ✆ 0861-2329050

నెల్లూరు దర్గామిట్ట లక్ష్మీప్రియ TVS షోరూం ప్రక్కన 1st Floorలో డబుల్ బెడ్‌రూం పోర్షన్ అద్దెకు కలదు. ✆ 99497 11027.

ఇస్కాన్ టెంపుల్ ఎదురుగా 5వ అడ్డరోడ్డు Dr SRK స్కూల్ దగ్గర 2BHK బెడ్‌రూం, ఇండిపెండెంట్ ఇల్లు అద్దెకు కలదు. ✆ 99497 75919, 81424 38099

వేదాయపాళెం చంద్రమౌళినగర్ 11వ వీధి నందు 1st ఫ్లోర్‌లో 1 BHK హౌస్ బాడుగకు కలదు. Cont : 88855 23696

దర్గామిట్ట LIC ఆఫీస్ ఎదురుగా మెడికల్ కాలేజి దగ్గరలో CCSనగర్ నందు సింగిల్ బెడ్‌రూమ్ హౌస్ 24 గం॥లు నీటి వసతి కలిగినది అద్దెకు ఇవ్వబడును. ✆ 93477 31239

ZP కాలనీ 1st క్రాస్ రోడ్డు, 1st ఫ్లోర్ 2 బెడ్‌రూమ్ లేటెస్ట్ మోడల్, లగ్జరీ హౌస్ అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. Cell: 99855 49348, 94401 96509

COMMERCIAL

SHR గెస్ట్‌హౌస్ : మినిబైపాస్‌రోడ్, రామమూర్తి నగర్ 3వ మెయిన్ రోడ్డులో గల SHR గెస్ట్‌హౌస్ 4 బెడ్‌రూంలు, 2 హాళ్ళు, డైనింగ్ ఏరియా, పార్కింగ్ ఏరియాతో వెనుకా ముందూ ఓపెన్ ప్లేస్‌తో అన్ని రకాల ఫంక్షన్లకు, మీటింగ్‌లకు మరియు పార్టీలకు రోజువారీ/నెలవారీ పద్ధతిన అందుబాటులో కలదు. సంప్ర॥ ✆ 88850 02630, 99495 56556.

నెల్లూరు B.V.నగర్ కృష్ణమందిరం ఎదురుగా మెయిన్‌రోడ్డు సిండికేట్ బ్యాంకు ప్రక్కన 1800 sft తో అన్ని వసతులతో 2nd ఫ్లోర్ హౌస్ ఆఫీసు పర్పస్‌కు అద్దెకు కలదు. ✆ 94457 26784

APARTMENTS

నెల్లూరు వసంతపు సెంటర్ దగ్గర చాముండేశ్వరి టవర్స్ అపార్ట్‌మెంట్ నందు డబుల్‌బెడ్ రూం ఫ్లాట్ అద్దెకు లేదా అమ్మకమునకు కలదు. ✆ 92464 20909

JOBS



Wanted Qualified Civil Diploma Candidates Experienced Building Supervision. Contact Interested. ✆ 99482 31777

Wanted Marketing Executive for A Reputed Courier Company in Nellore, Qly- Degree, Motor Bike Compolsary. 98667 70665.

Wanted ShowRoom Incharge Salary: 7,000/- to 9,000/-. Vacancies-2. ✆ 96183 81797

Wanted Instructor for ITI Electrician and Fitter. Qlf : Diploma (or) B.Tech Electrical & Mechanical. ✆ 99852 08977, 90001 22136

Wanted Delivery Executives Salary 9000 to 14000 Requirements Android Phone & Driving Licence Contact: 8886699700

Wanted Housing Loans Sales Managers for LIC, HFL, SBI, HDFC, DHFL in Nellore Urbon, Rural Areas. Salary : 8000 to 12000. ✆ 99665 78118

Gutha Constructions Pvt.Ltd., Requires Civil Engineers. Qlf : Diploma or B.Tech, Email : gcpltd2010@gmail.com ✆ 85003 86978

Bangalore Car Driver Reqd. 12 Yrs. Experience. Free Stay. Salary 12,000 Plus. Overtime. Call: 09740098064.

Bangalore Guesthouse Cook 7 Yrs. Experience free stay food Salary 10,000. Call 09740098064.

రామకృష్ణ ఓల్డేజ్ హోం హైదరాబాద్‌కు సూపర్‌వైజర్లు అకౌంటెంట్లు మేనేజర్లు OC/BCలు కావలెను. భోజనం + వసతి, మంచి జీతం కలదు. వయస్సు: 30 - 50 సం॥ చదువు: 10th - డిగ్రీ. నాగోల్ ✆ 9505124000/ 9505125000.

ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్స్‌కి లోన్స్ మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్, టెలీకాలర్స్, ఏజంట్స్ కావలెను. P/F టైం. Sal./ కమీషన్ బేస్. ✆ 94944 86489, 94901 03140.

ప్రముఖ బ్రాండెడ్ ఐస్‌క్రీం షాపునందు ఫుల్‌టైం/ పార్ట్‌టైం పని చేయుటకు యువకులు కావలెను. Cont: 83418 60229, 79890 27935

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్ వైజర్స్, ఇన్‌ఛార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201

నెల్లూరు ప్రముఖ టైల్స్ షోరూం నందు పనిచేయుటకు యువతీ / యువకులు కావలెను. Qlf: 10th / ఇంటర్ / డిగ్రీ. Contact: 94402 78770

మా షాపు నందు 7th వరకు చదివిన 50 సం॥లోపు గుమస్తా (M) కావలెను. జీతం: 5000 to 7000, కస్తకల హస్పిటల్ ఎదురుగా, సంతపేట, నెల్లూరు. ✆ 94416 85670

ఫైనాన్స్ కం॥లో చేయుటకు సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్లు కావలెను. జీ॥ 13 - 18వేలు. రూం+మీల్స్ ఫ్రీ. Q: 10th to P.G. బైక్ సౌకర్యం కలదు. (M/F). 7097123016, 7097723016.

బొల్లినేని హాస్పిటల్ ఎదురుగా HPCL పెట్రోల్ బంకులో నైట్ షిఫ్టులో పనిచేయుటకు అబ్బాయిలు కావలెను. టైమింగ్ 8 PM to 9 AM. జీతం: 8500/-. సంప్ర॥ 97057 12352

DTH Hubలో పనిచేయుటకు టెక్నీషియన్ (జీతం 10 నుండి 12 వేలు), టెలికాలర్స్ (జీతం 5 నుండి 8వేలు) కావలెను. విజయమహల్ బాక్స్‌లైన్ బ్రిడ్జి దగ్గర మారుతి సర్వీస్‌స్టేషన్ ఎదురుగా, నెల్లూరు. ✆ 99894 95688

కడపటాన్‌లోని హిమాలయ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో పనిచేయుటకు క్వాలిఫైడ్ నర్సులు అనగా B.Sc మరియు GNM సిస్టర్స్ కావలెను. 9440348948.

ఉద్యోగులకు, చిరుద్యోగులకు శుభవార్త మాకంపెనీ నందు పనిచేయుటకు స్త్రీ, పు 20సం॥లు నిండిన వారు కావలి, బుచ్చి, ఆత్మకూరు ఏరియాలలో వారికి ప్రాధాన్యత Q: Xth. జీతం: 5000 to 20,000 + కమీషన్, Resume: అడ్రస్: P.Madhusudhana Rao, 1-10-14/26C, 3rd Line, Aratithota, Kavali. SPSR Nellore. Last Date: 25/8/2017. ✆ 90320 84979

ప్రముఖ కంపెనీలలో పనిచేయుటకు ప్యాకర్స్, హెల్పర్స్, సూపర్‌వైజర్స్ వెంటనే కావలెను జీతం:- 17000 + OT కలదు. రూం+భోజనం ఫ్రీ. Q: 5th - ఏదైనా డిగ్రీ, 9014721651/ 8142085478.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలలో డైరెక్ట్ జాబ్ సూపర్‌వైజర్స్, వర్కర్స్, ప్యాకింగ్‌బాయ్స్ కావలెను. జీతం: 13,000- 17,000 రూమ్+ భోజనం ఫ్రీ ✆ 70952 64342, 70952 64386.

ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు X to PG అర్హత గల అభ్యర్థులు కావలెను. ఆకర్షణీయమైన జీతం, ఉచిత భోజన వసతి కలదు. Cell. 85109 73559, 85109 73845

దక్షిణ భారతదేశంలో ప్రముఖ ఫేమస్, రొయ్యల మందుల తయారీ (ISO సర్టిఫైడ్) కంపెనీకి కావలి, (నెల్లూరు జిల్లా) పరిసర ప్రాంతాలలో మా ఉత్పత్తులు మార్కెటింగ్ చేయుటకు అనుభవం గల పురుష అభ్యర్థి కావలెను. ఆకర్షణీయమైన జీతము మరియు అలవెన్సులు ఇవ్వబడును. 2 వీలర్ తప్పనిసరి. సంప్ర: ULTRA TECH MINERALS, గుంటూరు. 98482 45626, Note: ఆక్వారంగంలో అనుభవం కల్గిన అభ్యర్థులు మాత్రమే సంప్రదించండి.

ప్రముఖ దినపత్రికలో ప్రకటన విభాగంలో నెల్లూరు నందు పనిచేయుటకు అసిస్టెంట్ సేల్స్‌మెన్ కావలెను. జీతం : 10,645/- TA+DA, మరియు ఇన్సెంటివ్ సదుపాయం కలదు. వివరాలకు : 80085 97602

షాపులో పనిచేయుటకు (లేడీస్/జంట్స్) క్యాషియర్స్, బాయ్స్ కావలెను. సంప్రదించండి. ✆ 90000 39666

రాష్ట్రవ్యాప్తంగా GST ఫ్రాంఛైజ్/ ఉద్యోగ అవకాశాలలో పనిచేయుటకు పురుష అభ్యర్థులు కావలెను. B.Com తో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. ఫ్రాంఛైజ్ & సాఫ్ట్‌వేర్ ఫ్రీ. ✆ 9866222633

మా హాస్పిటల్ మెడికల్ షాపు నందు పనిచేయుటకు అనుభవం గల ఫార్మసిస్ట్ (పురుషులు) కావలెను. ఆసక్తి గలవారు సంప్ర॥ మోడరన్ స్కిన్ & కాస్మటాలజి క్లినిక్, సండేమార్కెట్ దగ్గర, నెల్లూరు. ✆ 0861-2320628

వంటమనిషి కావలెను. నెల్లూరు ప్రకాశ్‌నగర్‌లో పనిచేయుటకు 35 సం॥ల లోపు వయస్కుగల బ్రాహ్మణ, ఆర్యవైశ్య వంటమనిషి కావలెను. జీతం: రూ.8వేలు నుండి 10వేల వరకు ఇవ్వబడును. తమ కుటుంబం ఉండుటకు వసతి కలదు. బ్రాహ్మణ ఆర్యవైశ్యులు మాత్రమే. సంప్ర॥ ✆ 99495 56556

రామకృష్ణ ఓల్డేజ్‌హోం విజయవాడలో వృద్ధుల, మంచాన ఉన్నవారికి సేవచేయుటకు సేవాభావంగల ఆడ/ మగవారు కావలెను. మంచి జీతం+ భోజనం+ వసతి. ✆ 95420 47788, 96032 03355.

ఆన్‌లైన్ షాపింగ్ పార్శిల్స్ డెలివరి చేయుటకు బాయ్స్ కావలెను. ఆండ్రాయిడ్ ఫోన్, బైక్, లైసెన్స్ తప్పనిసరి (ESI, PF) నెల్లూరు, గూడూరు లోకల్ పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ✆ 8099858842.

నెల్లూరులోని స్నేహడెకార్స్ నందు పనిచేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్ మరియు సేల్స్‌గర్ల్స్ కావలెను. Qlf: Degree. ✆ 0861-2333326, 93936 01541.

తిరుపతి నారాయణాద్రి హాస్పిటల్‌నందు పనిచేయుటకు HR Exe, IP Billing Exe, Telecaller, ఎలక్ట్రీషియన్స్, ప్లంబర్లు కావలెను. కాంటాక్ట్: ✆ 70329 97522.

స్కూల్ వ్యాన్‌కి హెల్పర్, ఆయా, వంటమనిషి మరియు వార్డెన్ కావలెను. UNR స్కూల్, నవాబుపేట, నెల్లూరు. ✆ 99896 86189

లేడీ డ్యాన్స్ మాస్టర్ కావలెను. ఇద్దరు పిల్లలకు వేదాయపాళెంలోని ఇంటివద్ద క్లాసికల్ & వెస్ట్రన్ డ్యాన్స్ నేర్పించ గలవారు సంప్రదించండి. ✆ 96522 33281

మనుబోలు హైవే నందు గల భారత్ పెట్రోల్ బంకులో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను. 8 గం॥ పని, జీతం : 9000/- వరకు ✆ 79892 36084

గెస్ట్‌హౌస్‌లోకి మాస్టర్స్ కావలెను. జీతం: 11వేలు. వంటవారు-పనివారు (లేడీస్) జీతం: 8 -10వేలు, కారు డ్రైవర్ కావలెను జీతం: 9-10 వేలు. ✆ 91779 27315

రిసెప్షనిస్ట్ మార్కెటింగ్, మేనేజర్స్ ఆఫీసుబాయ్స్, హౌస్ Wifes రిటైర్డ్ పర్సన్స్, LIC ఏజెంట్స్ జీతం + కమీషన్ ఇవ్వబడును. Cont : 96426 32296

మంచి వాక్చాతుర్యం కంప్యూటర్ నాలెడ్జి కల్గిన లేడీ రిసెప్షనిస్ట్ మరియు లేడీ ఆఫీసు ఇన్‌ఛార్జ్ కావలెను. Cont.Wimse, nlr ✆ 90300 30126

మా సంస్థలో పనిచేయుటకు మండలాల వారీగా ఉత్సాహవంతులైన యువతి / యువకులు కావలెను. జీతం + కమీషన్ కలదు. అప్లాస్ ట్రస్ట్. ✆ 92955 55108

మా షాపు నందు ఫ్రేమ్‌వర్క్ చేయుటకు యువతి / యువకులు కావలెను. అనుభవం లేకున్నా మేము ట్రైనింగ్ ఇచ్చి వర్క్ నేర్పించబడును. ✆ 94407 42816

డా॥ సిట్టి ప్రసాద్ హాస్పిటల్ నందు పనిచేయుటకు నర్సులు కావలెను. 18-30 వయస్సు కలిగి ఉండాలి. ఆమని గార్డెన్స్, శాంతినగర్, ఆంజనేయస్వామి ఎదురువీధి. ✆ 98497 46068

నెల్లూరు యురేకాఫోర్స్ నందు పనిచేయుటకు 2 వీలర్ కల్గిన టెక్నీషియన్స్ & లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ✆ 99851 34766, 96033 59207

WANTED JOB

Wanted Trained, Talented, Experienced Teachers to Teach Play-1, LKG-1, UKG-1, Spoken English is Must for Details Contact: Chaitanya Vidyalayam, Podalakur. ✆ 81212 34592

MARKETING / SALES

Wanted Sales Executive For An Iron Company At Nellore. Qfy. Degree & Min Exp, Male, Salary+, Cont: 9494929363.

Wanted Sales Representative with Good Experience for Gold Medal Vermicelli Company. Contact 9543006157

FACULTY / TEACHERS

Wanted Teachers for English and Social. Free Accomodation will be Given. Salary 8000/- to 10,000/-. ✆ 94409 45467, 81426 60770

DRIVERS

డ్రైవర్ కావలెను:- ఇన్నోవా, ఫార్చునర్, BMW ఆటో గేర్ డ్కార్ గాని వెహికల్ నడుపుటకు అనుభవం కల్గిన డ్రైవర్ కావలెను. అనుభవంనుబట్టి సాలరీ ఇవ్వబడును. ఉచిత వసతి + మెడికల్ ఇన్సూరెన్స్ + ప్రతి సంవత్సరం సాలరీ 2000/- పెంచబడును. భార్యాభర్తలకు ప్రాధాన్యత. భార్యకు పని కల్పించబడును. సంప్ర॥ ✆ 99514 14512. కరీంనగర్.

MEDICAL

Medical Job Fair Wanted BHMS Doctors for Croporate Homeopathy Clinic Best Salary with Accomodation ✆ 9052542325

TOURS & TRAVELS



Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudhabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd. ✆ 97016 95555.

కావేరి పుష్కరాలు మొదటిరోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే 20 క్షేత్రాల గోవా & కర్ణాటకకు AC యాత్ర SEP 4న & రామేశ్వరం 30 క్షేత్రాలు AC యాత్ర SEP 15న దసరాకి SEP 26న పూరి 5రో॥ యాత్ర లక్ష్మీ టూర్స్. 98662 46466.

2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు పైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

కావేరి నది పుష్కరాలు, రామేశ్వరం యాత్ర 14-9-17, 5 రో॥, 12 క్షే॥. రూ. 5,600/- కొద్ది టికెట్లు కలవు. షిర్డి యాత్ర 8 రో॥. శ్రీ సరస్వతి ట్రావెల్స్. ✆ 99494 17238, 99497 97907

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాథ్, నాగేశ్వర్, పోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

శ్రీలంక రామాయణ యాత్ర & శంకరీదేవితో @ 33,999/- శోభన, ద్వారక, ఉజ్జయిని & ఓంకారేశ్వర్‌తో @ 14,999/- కాకాని హాలిడేస్ ప్రై లిమిటెడ్. ✆ 91779 42424.

తే: 6-9-17 ది. కావేరి పుష్కరాలకు నెల్లూరు నుండి రామేశ్వరం యాత్ర 7 రో॥, 15-9-17 యాత్ర 4రో॥, 21-9-17 యాత్ర 3రో॥. ఉ॥ కాఫీ, టిఫిన్, భోజన వసతులతో. ✆ 94942 85654



1988-89 సంవత్సరం సంగం పదో తరగతి విద్యార్థుల బృందం

ఊరికి ఉపకారులు

పూర్వ విద్యార్థుల ఔదార్యం

చదువు నేర్పిన విద్యాలయం, విజ్ఞానం నేర్పిన గ్రంథాలయం, సంస్కారం నేర్పిన సంగమేశ్వ రాలయం, విద్యాబుద్ధులు చెప్పిన గురువులు. .వీరెవరిని మరిచిపోకుండా, స్మరించు కుంటూ.. అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు అందిస్తూ, తమతోటి విద్యార్థులకు కష్టం వచ్చినా తక్షణం స్పందిస్తూ సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1988-89 సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వవిద్యార్థులు ఆదర్శంగా వ్యవహరిస్తున్నారు.

న్యూస్‌టుడే, సంగం



సంగంలోని సరస్వతి దేవి విగ్రహం

సంగంలోని జి.బి.కె.ఆర్. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988-89 సంవత్సరంలో 57 మంది విద్యార్థులు పదోతరగతి విద్యాభ్యాసం చేశారు. వీరిలో 41 మంది బాలురు, 16 మంది బాలికలు. పదో తరగతి పూర్తయిన తరువాత వీరందరూ అమెరికా నుంచి సంగం వరకు పలు ప్రాంతాల్లో పలు రకాలుగా స్థిరపడ్డారు. ఒక దశకు చేరుకున్న తరువాత తమను అన్ని విధాలుగా ఆదరించిన స్వగ్రామం సంగానికి తమ వంతు సేవ చేయాలనుకున్నారు. అందుకు అనుగుణంగా తొలుత 2012 సంవత్సరం డిసెంబరు 12వ తేదీన తమకు విద్యాబుద్ధులు ప్రసాదించిన సంగంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఆనాటి నుంచి సేవారంగంపై దృష్టి సారించారు.

విజ్ఞానం అందించిన గ్రంథాలయానికి : తమకు పాఠశాలలో గురువులు చదువు నేర్పినా గ్రంథాలయం ద్వారా విజ్ఞానం పొందినందున వీరు తొలుత గ్రంథాలయం బాగు కోసం సేవాకార్యక్రమం ప్రారంభించారు. ఇక్కడ గ్రంథాలయ భవనం దెబ్బతిన్నందున ఆధునికీకరణ కోసం తమవంతుగా రూ. 50 వేల ఆర్థిక సాయం అందించారు. దీంతోపాటు ఉన్నత పాఠశాలలోని గ్రంథాలయంలో విద్యార్థులకు అవసరమైన కుర్చీల కోసం రూ. 20 వేలు అందించారు.



ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి అందించిన కుర్చీలు

చదువుల తల్లికి : తమకు విద్యాబుద్ధులు నేర్పిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహం ఏర్పాటు, ప్రతిష్ఠ కోసం జరిగిన పూజా కార్యక్రమాలకు వీరు రూ.50 వేల వ్యయం భరించారు. గత ఏడాది విద్యార్థులకు ఉచిత ఆర్టీసీ బస్సు పాసుల కోసం రూ. ఆరువేలు అందించారు.

అంత్యక్రియల నుంచి ఆర్థిక సాయం వరకు : వీరి బృందంలో ఉన్న వెంకటేశ్వర్లు అనే పూర్వవిద్యార్థి తీవ్ర అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఈయన అంత్యక్రియలు కూడా నిర్వహించలేని పరిస్థితి ఏర్పడింది. ఈ సంగతి తెలుసుకున్న మిగిలిన బృంద సభ్యులు అప్పటికప్పుడు అంత్యక్రియల కోసం తమ వంతుగా సాయం చేశారు. ఆ తరువాత ఆయన కుటుంబానికి రూ.30 వేల సాయాన్ని అందించారు. ఈ బృందంలోని మరొక విద్యార్థి మాల్యాద్రి మృతి చెందితే కుటుంబానికి రూ. 10 వేల సాయాన్ని అందించారు. ఇలా ఆర్థికసాయాన్ని అందించడం వీరు తమ వంతు బాధ్యతగా భావిస్తున్నారు. ఇదే సమయంలో బాధిత కుటుంబాలకు తాము అండగా ఉంటాం అనే భరోసా కల్పిస్తున్నారు. మున్ముందు మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వీరు తెలిపారు.



పి.వెంకటేశ్వర్లు (పాతచిత్రం)

సంస్కారం నేర్పిన సంగమేశ్వరాలయానికి : చదువుతో పాటు సంస్కారం, సంస్కృతి సంప్రదాయాలను నేర్పించిన సంగమేశ్వరాలయానికి సేవ చేసుకునే భాగ్యం ఈ ఏడాది ఏప్రిల్ నెలలో వీరికి ఆయాచితంగా లభించింది. ఇక్కడ 20 ఏళ్ల తరువాత తొలిసారిగా ఇటీవల బ్రహ్మోత్సవాల్లో తెప్పోత్సవాన్ని నిర్వహించారు. ఇందుకు భారీ వ్యయం అయింది. ఇందులో ఈ పూర్వ విద్యార్థులు రూ. 1.25 లక్షల వ్యయంతో విద్యుత్తు దీపాలంకరణ, పుష్పాలంకరణ చేయించారు.

అతివకు అందలం

అందిపుచ్చుకుంటే జిల్లాకు ప్రయోజనం

ఇంద్రనూయి, అరుంధతి భట్టాచార్య వంటివారితో పాటు పలువురు మహిళలు వివిధ రంగాల్లో అత్యున్నత స్థాయిలో ఉంటూ ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సాధించారు. మహిళలకు అవకాశాలు లభిస్తే వారు వాటిని సద్వినియోగం చేసుకుంటారని, స్థాయి మెరుగుపరుచుకుంటారని, తమతోపాటు, తాము పని చేసే కంపెనీలను అభివృద్ధి పథంలోకి నడిపించేందుకు కీలకంగా ఉంటారని దేశవ్యాప్తంగా ఐ.టి. కంపెనీలు నిర్ధరించాయి. సాఫ్ట్‌వేర్ నియామకాల్లో మహిళలకే అవకాశాలు గణనీయంగా ఇవ్వాలని నిర్ణయించాయి. ఇప్పటి నుంచే ఈ నిర్ణయాన్ని అమలు చేసేందుకు చర్యలు చేపట్టాయి. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుంటే జిల్లాలో ఇంజినీరింగు, సాంకేతిక విద్యాభ్యాసం చేసే యువతులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి.

న్యూస్‌టుడే, సంగం

జిల్లాలోని 24 యంత్రవిద్య కళాశాలల ద్వారా 12 వేల మంది ప్రతీ ఏటా పట్టాలు పొందుతున్నారు. వీరిలో సగం మంది యువతులే ఉంటున్నారు. అంటే ఆరువేల మంది యువతులు యంత్రవిద్యను పూర్తి చేస్తున్నారు. 13 సాంకేతిక కళాశాలల నుంచి ఏటా రెండు వేల మంది పట్టా పొందుతుంటే వీరిలోను 50 శాతం మంది యువతులే ఉంటున్నారు. ఇక 83 డిగ్రీ కళాశాలల పరిధిలో బీఎస్సీ కంప్యూటర్స్ తదితర విభాగాల్లోను కనీసం రెండు వేల మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధిస్తున్నారు. అయితే వీరందరికి ఉపాధి అవకాశాలు లభించడం లేదు. ఇందుకు పలు కారణాలున్నాయి. వృత్తినైపుణ్యం లేకపోవడంతో పాటు సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో అవకాశాలు తక్కువగా ఉండటం ఇందుకు కారణంగా ఉంది. దీంతో యంత్ర విద్య, సాంకేతిక విద్యాభ్యాసం చేసిన విద్యార్థినులు తగు ఉపాధి అవకాశాలు పొంద లేక నిరుద్యోగులుగా మారుతున్నారు. ఇప్పుడు సాఫ్ట్‌వేర్ కంపెనీలు తీసుకున్న నిర్ణయం మహిళలకు మేలు చేయనుంది.

దేశ వ్యాప్తంగా ఐ.టి. కంపెనీలు ప్రతీ ఏటా తమ కంపెనీల్లో నూతన నియామకాల కోసం చేసే ఎంపికల్లో మహిళలకు ప్రాధాన్యం గణనీయంగా ఇవ్వాలని నిర్ణయించాయి. ప్రతీ ఏటా ఈ సీజన్‌లో ఐ.టి. కంపెనీలు యంత్రవిద్య కళాశాలల్లో ప్రాంగణ నియామకాలు నిర్వహిస్తుంటాయి. ఈ ఏడాది జరిగే ప్రాంగణ నియామకాల్లో ప్రతీ ఐ.టి. కంపెనీ తమ కంపెనీల్లో కనీసం 25 శాతం కొలువులను మహిళలకే ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి.

సమర్థంగా విధులు నిర్వహిస్తారని : అన్ని రంగాల మాదిరిగా సాఫ్ట్‌వేర్ రంగంలోను మహిళలయితే సమర్థంగా విధులు నిర్వహిస్తారని ఈ కంపెనీలు భావిస్తున్నాయి. కంపెనీల్లో సమస్యలు పరిష్కరించడం, ప్రత్యామ్నాయ మార్గాలు యోచించడం, సూచించడంలో మహిళలు పురుషులకన్నా మెరుగ్గా నిర్ణయాలు తీసుకుంటారని ఐ.టి. కంపెనీల నిర్వాహకుల అంచనా. ఈ విషయాలను పలు అధ్యయనాల ద్వారా పరిశీలించిన తరువాత మహిళలకే ప్రాధాన్యం ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చారు. దీంతోపాటు మహిళలయితే తరచుగా కంపెనీలు మారేందుకు ఇష్టపడరని, ఒకే కొలువులో ఉండేందుకు సిద్ధంగా ఉంటారని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తారనే విషయం ఐ.టి. కంపెనీల అధ్యయనాల్లో వెల్లడయింది. ఐ.టి. కంపెనీలు కల్పించే అవకాశాన్ని జిల్లాలోని యంత్ర విద్యాకళాశాలల్లోని యువతులు వినియోగించుకోవాల్సి ఉంది. ఆంగ్ల భాషా నైపుణ్యం, సకాలంలో స్పందించే నైపుణ్యాలను మెరుగు పరుచుకుంటే ఐ.టి కొలువులు సులువుగా లభించే అవకాశం ఉంది.



స్థానికంగాను.. : జిల్లాకు సమీపంలో ఉన్న శ్రీసిటీ సెజ్‌లోని పలు కంపెనీల్లో మహిళలకే ప్రాధాన్యం ఉంది. ప్రాథమిక విద్యార్హతతోనూ ఇక్కడ చిన్న ఉద్యోగాలు మహిళలకు దక్కుతాయి. అలాగే శ్రీసిటీలో పలు కంపెనీలు తమ కార్యాలయాల్లో ఉద్యోగాలు అన్నీ దాదాపుగా మహిళలకే ఇస్తున్నాయి. డిగ్రీ, కంప్యూటర్ కోర్సుల్లో అవగాహన ఉన్నవారికి ఈ అవకాశాలు దక్కుతున్నాయి.

నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆయన కష్టపడి చదివారు. ఆ కష్టానికి ఫలితంగా ఉద్యోగం దక్కింది. అంతటితో ఆయన సరిపెట్టుకోలేదు.. తెలుగు సాహిత్యంలో పట్టు పెంచుకుంటూ ప్రత్యేకంగా పరిశోధన కూడా చేశారు.. తెలుగు భాష పరిరక్షణకు తన వంతు కృషి చేస్తున్నారు.. ఆయన కృషికి ఫలితంగా అవార్డులూ వచ్చాయి. గురజాడ ఫౌండేషన్ వారు రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం విశేషం.

నిరుపేద కుటుంబంలో సాహితీ పరిమళం

తెలుగు భాష పరిరక్షణకు ఉపాధ్యాయుడి కృషి



విశ్వశాంతి సంకేతం వారి సాహిత్య అవార్డు అందుకొంటూ..

న్యూస్‌టుడే, రాపూరు

రాపూరు ఉన్నత పాఠశాల తెలుగు పండిట్ మంగుదొడ్డి ప్రసాద్ తెలుగు సాహిత్య పరిరక్షణకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. జిల్లాలోని అనంతసాగరం మండలంలోని లక్కరాజుపల్లికి చెందిన మంగుదొడ్డి అంకయ్య, సుబ్బమ్మ దంపతులకు నాలుగో సంతానమైన ఆయన తెలుగు పండిట్ కోర్సు పూర్తి చేసి వెంటనే 2009 డీఎస్సీలో ఉద్యోగం సాధించారు. తొలిసారిగా రాపూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. అంతేకాకుండా నెట్(జాతీయ అర్హత పరీక్ష) పరీక్ష రాసి జేఆర్ఎఫ్‌కి ఎంపికయ్యారు. తెలుగు సాహిత్యంపై తనకున్న ఆసక్తితో ఆ తర్వాత పరిశోధన(పీహెచ్‌డీ) చేశారు. తమిళనాడు రాష్ట్రంలోని మధురైకి చెందిన ముదునూరు జగన్నాథరాజు తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవ చేశారు. పలు తెలుగు గ్రంథాలను తమిళ భాషలోకి, తమిళ గ్రంథాలను తెలుగు భాషలోకి అనువాదం చేయడంతోపాటు ఇతర రచనలు చేశారు. ఆయన్ని ప్రసాద్ ఆదర్శంగా తీసుకొన్నారు. మధురైలోని కామరాజు విశ్వవిద్యాలయంలో ఆయన రచనలపై పీహెచ్‌డీ పూర్తిచేశారు. ఇంతేకాకుండా ప్రసాద్ తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం, ఆంగ్లం, హిందీ, సంస్కృతం భాషల్లో రాయగలరు.. మాట్లాడతారు. ఈ భాషల్లో పట్టాలు కూడా పొందారు.

గురజాడ ఫౌండేషన్‌కి అధ్యక్షుడిగా ఎంపిక

తెలుగు సాహిత్య పరిరక్షణకు పనిచేసే గురజాడ అప్పారావు ఫౌండేషన్‌కి ప్రసాద్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇటీవల ఎంపిక కావడం విశేషం. ఆ ఫౌండేషన్ వారు తెలుగు సాహిత్యంపై తరచూ నిర్వహించే జాతీయ, అంతర్జాతీయ స్థాయి సదస్సులకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఎందరో సాహితీవేత్తలు వస్తుంటారు. వారిలో ప్రసాద్ ఒకరు. ప్రత్యేకించి జాతీయస్థాయి సదస్సులు 30, అంతర్జాతీయ స్థాయి సదస్సులు 20దాకా నిర్వహించగా ప్రసాద్ అన్నిటిలో పాల్గొన్నారు. అందరితో పాటు వివిధ అంశాలపై వ్యాసాలు రాసి ఆ ఫౌండేషన్‌కి సమర్పించారు. ఈ క్రమంలో రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపికైన ఆయన గురజాడ అప్పారావు సాహిత్యాన్ని మరింత విస్తరింపచేసేందుకు ప్రణాళిక రచిస్తున్నారు.



GURAJADA FOUNDATION (U.S.A)

RAVINDRUDU GURAJADA
PRESIDENT(INDIA)
cell:9848278991

ARUNA GURAJADA
FOUNDER

పత్రికా ప్రకటన

తేది : 10-8-2017 రోజున గురజాడ ఫౌండేషన్ అమెరికా సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా నెల్లూరు జిల్లా నివాసి మంగుదొడ్డి ప్రసాద్ గారిని నియమించినట్లుగా సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి అరుణ గురజాడ, గురజాడ ఫౌండేషన్ ఇండియా అధ్యక్షులు శ్రీ రవీంద్రుడు గురజాడ మరియు అంతర్జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ పుల్లా రామాంజనేయులు గారు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

గురజాడ ఫౌండేషన్ అధ్యక్షుడిగా నియమిస్తూ ప్రకటన

అవార్డులతో ప్రోత్సాహం : తెలుగు సాహిత్యంలో ప్రసాద్ కృషిని గుర్తించిన సంస్థలు అవార్డులు అందజేశాయి. ముఖ్యంగా తెలుగు భాష విస్తరణకు చేస్తున్న కృషిని గుర్తించిన రాజమండ్రిలోని శ్రీశ్రీ కళావేదిక సాహిత్యరత్న అవార్డు అందించింది. చిత్తూరులోని విశ్వశాంతి సంకేతం వారి నుంచి సాహిత్య అవార్డుని అందుకొన్నారు. ఈ నెల 29న తెలుగు భాష దినోత్సవం సందర్భంగా చిత్తూరులో ఆయనకు శ్రీకృష్ణదేవరాయ పురస్కారాన్ని అందివ్వనున్నారు.

అమృత భాష : ప్రసాద్, గ్రేడ్ 1 తెలుగు పండిట్

మాతృ భాషను మృత భాషగా కాకుండా అమృత భాషగా మార్చాలన్నది నా ఆశయం. నాకు వచ్చిన అవార్డులతో బాధ్యతలు మరింతగా పెరిగాయి. తెలుగు సాహిత్యాన్ని విస్తరింపజేసేందుకు మరింత కృషి చేస్తాను. ఇందులో పలు ప్రక్రియలు ఉన్నాయి. వాటికి ప్రాచుర్యం కల్పించాలి.



వయస్సు 150 ఏళ్లు

నేటికి చెక్కుచెదర లేదు!

నిర్మాణం పటిష్టంగా ఉండాలంటే మా సిమెంటు వాడండి.. అనే ప్రచారాలు మనం చూస్తుంటాం. అయితే ఏనాడో బ్రిటీషు వారి పాలనాకాలంలో ఆత్మకూరులో 150 ఏళ్లకు ముందు నిర్మించిన ఆ భవనాలు నేటికి పటిష్టంగా ఉన్నాయి. ఆధునిక కాలంలో నిర్మించే భవనాలు ఎంత పటిష్టంగా ఉంటాయో మనకు తెలియంది కాదు.. గుత్తేదారులు, అధికారుల చలవ వల్ల వాటి పటిష్టత ఎప్పుడు ప్రశ్నార్థకంగానే ఉంటుంది..బ్రిటీషు కాలంలో ఆత్మకూరులో నిర్మించిన ఆర్డీవో తదితర అధికారుల కార్యాలయాలు ఇప్పటికి చెక్కు చెదరకుండా ఉన్నాయి.. అయితే వాటికి 150 ఏళ్లు దాటినందున ఆయా కార్యాలయాలకు నూతన భవనాలు నిర్మిస్తున్నారు. దీంతో పాత భవనాలు చరిత్ర పుటల్లోకి చేరనున్నాయి.

న్యూస్‌టుడే, ఆత్మకూరు

ఆత్మకూరులోని ప్రభుత్వ కార్యాలయ భవనాల వయస్సు తెలిపే ఆధారాలు ఆత్మకూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉన్నాయి. అన్ని మూడేళ్ల పరిధిలో నిర్మించినవి కావడంతో అంతా ఒకే నిర్మాణ శైలిలో ఉన్నాయి. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంకన్నా మిగిలిన భవనాలు ముందే నిర్మించారు. ఆత్మకూరులోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, తిప్పపైన ఉన్న పాత ఎంపీడీవో కార్యాలయాలు ఆ కాలంలోనే నిర్మించినవి అయినా నేటికి పటిష్టంగా ఉన్నాయి.



ఈ చిత్రంలో ఉన్నది ఆత్మకూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవనం. ఈ భవనం 1864లో నిర్మించారు. అదే ఏడాది డిసెంబరులో ఈ భవనాన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి అప్పగించారు. 1865 జనవరిలో ఈ భవనంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభించారు. అప్పటి నుంచి 152 సంవత్సరాలుగా ఈ భవనంలో ఈ కార్యాలయం సేవలు అందిస్తోంది. భవనం నేటికి పటిష్టంగా ఉంది. 1867 నుంచి ఇప్పటి వరకు 823 వాల్యూముల రికార్డు భద్రపరిచారు.

దిగువ చిత్రంలోని తహశీల్దారు కార్యాలయం భవనానికి 155 ఏళ్ల పైనే చరిత్ర ఉంది. గతంలో తాలూకా కార్యాలయంగా అనంతరం తహశీల్దారు కార్యాలయంగా సేవలు అందించింది. నూతనంగా నిర్మించి ఆర్డీవో, తహశీల్దారు కార్యాలయాల కాంప్లెక్స్ ఈ భవనాన్ని ఆనుకొని వెనుక నిర్మిస్తున్నారు. అందుకోసం వెనుక కొంత నిర్మాణం తొలగించారు. నూతన భవనం నిర్మాణం పూర్తయితే మిగిలిన భవనం కూడా తొలగిస్తారు.





ఈ భవనం ఆత్మకూరు ఉన్నత పాఠశాల భవనం. బ్రిటీష్ పాలనలో ఈ భవనం ఒక వెలుగు వెలిగింది. ఆత్మకూరు డివిజన్ కేంద్రంగా ఉన్నపుడు డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారి కార్యాలయం ఇందులో ఉండేది. ఆయన ఆధ్వర్యంలోనే ఈ భవనంలో కోర్టు నిర్వహించేవారు. అనంతరం ఉన్నత పాఠశాలకు ఈ భవనం అప్పగించారు. నాటి వైభవానికి గుర్తుగా నేటికి మిగిలింది. 155 ఏళ్ల క్రితమే ఈ భవనాన్ని నిర్మించారు. నేటికి పటిష్టంగా ఉంది.



ఆత్మకూరు సబ్‌ట్రెజరీ కార్యాలయం ఇది. ఈ భవనానిది కూడా 155 ఏళ్లనాటి చరిత్రే. ఈ భవనంలో ఒక భాగంలో ఆత్మకూరు తహశీల్దారు కార్యాలయం ఉండగా మరో భాగంలో సబ్‌ట్రెజరీ ఉంది. నేటికీ ఈ భవనం పటిష్టంగానే ఉంది. ఆర్డీవో కార్యాలయ కాంప్లెక్స్‌తో పాటు సబ్‌ట్రెజరీ కార్యాలయం కూడా నూతనంగా నిర్మిస్తున్నారు. అయితే మొదటి విడత ఆర్డీవో కార్యాలయం, తహశీల్దారు కార్యాలయాలు నిర్మిస్తారు. అనంతరం ఈ కార్యాలయ భవన నిర్మాణం చేపడతారు. అది పూర్తయితే ఈ భవనం కూడా తొలగిస్తారు. దాంతో పాత భవనం చరిత్రలో చిత్రంగానే మిగిలిపోనుంది.

ఇప్పటికే గట్టిగానే ఉంది


నవకుమార్, సబ్‌రిజిస్ట్రార్



152 ఏళ్లనాటి భవనం అనే విషయం తప్పితే సబ్‌ట్రెజరీ భవనం నేటికి పటిష్టంగానే ఉంది. నూతన భవనం కోసం ఉన్నత అధికారులకు నివేదికలు పంపాం. ఈ భవనం అనుకూలంగా, పటిష్టంగా ఉండటంతో నూతన భవన నిర్మాణం ఇప్పటి దాకా తెరపైకి రాలేదు. ఒకటి రెండుచోట్ల లీకవుతుంటే పైకప్పునకు లీక్‌ప్రూఫ్ వేశాం. దాంతో పటిష్టంగా ఉంది.

నాయుడుపేట మండలం అన్నమేడు గ్రామానికి చెందిన రమేష్ సమీపంలోని సహకార బ్యాంకులో రూ. 1 లక్ష వరకు పంట రుణం తీసుకున్నారు. ఆ రుణం ఈ ఏడాది జూన్ ఆఖరులో చెల్లించారు. వడ్డీతో కలిపి ఆరు నెలలకు రూ. 1,04,200 చెల్లించారు. ఈ మొత్తంలో వడ్డీ రాయితీ రూ. 4,200 అతడి బ్యాంకు ఖాతాకు వారంలో జమ చేశారు.

బుచ్చిరెడ్డిపాళెం గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌రెడ్డి తనకున్న పొలంపై ఇదే గ్రామంలోని ఓ బ్యాంకు నుంచి రూ. 3 లక్షల పంట రుణాలు తీసుకున్నారు. గత సెప్టెంబరులో తీసుకున్న ఈ రుణానికి మొత్తంగా నెలకి రూ. 2,100 వడ్డీతో ఆరు నెలలకు రూ.12,600తో కలిపి పంట వచ్చిన వెంటనే తిరిగి చెల్లించారు. ఆ మరుసటి రోజున అతడి బ్యాంకు ఖాతాకు రూ. 7,800 వెనక్కి వచ్చింది. ఇందులో రూ. 1 లక్ష వరకు వడ్డీ లేని రుణం కాగా, మరో రెండు లక్షలకు 3 శాతం వడ్డీ పడింది. అంటే ఆయనకు ఆరు నెలలకు వడ్డీ మొత్తంగా రూ. 4,800 అయ్యిందన్నమాట.



తీవ్ర సంక్షోభంలో ఉన్న రైతుల పట్ల కేంద్రం ఉదారంగా వ్యవహరిస్తోంది. అందించే పంట రుణాలకు వడ్డీ రాయితీ పథకాన్ని కొనసాగిస్తోంది. సక్రమంగా ఏడాదిలోపు చెల్లించే వారికి ఈ రాయితీ అందిస్తోంది. ప్రస్తుతం 7 శాతం వార్షిక వడ్డీతో రూ. 3 లక్షల వరకు రైతులకు బ్యాంకులు రుణాలు అందిస్తున్నాయి. ఇందులో ఏటా సమయానికి చెల్లించే వారికి 3 శాతం వడ్డీ రాయితీ ఇవ్వనున్నారు. ఇందుకు రిజర్వు బ్యాంకు మార్గదర్శకాలు విడుదల చేసింది.

2017-18 జిల్లా వ్యవసాయ రుణ ప్రణాళిక (రూ.కోట్లలో)

స్వల్పకాలిక రుణాలు	: రూ. 4,547.02
దీర్ఘకాలిక రుణాలు	: రూ.1,361.23
మౌలిక సదుపాయాలకు	: రూ. 4.67
ఇతర ఖర్చులకు	: రూ. 308.77
మొత్తం	: రూ. 6,221.69

వడ్డీ రాయితీ అందుకుంటే ప్రగతి

సన్న, చిన్నకారు రైతులకు వర్తింపు

రూ. 3 లక్షల వరకు పరిమితి

రూ. 1 లక్ష వరకు సున్నా వడ్డీ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చొరవ

న్యూస్‌టుడే, పెళ్లకూరు



ఇలాంటి ఉద్యాన పంటలకు రుణాలు

జిల్లాలో వివిధ బ్యాంకుల శాఖలు 420 ఉన్నాయి. వీటి పరిధిలో 298 మంది బ్యాంకు ప్రతినిధులున్నారు. ఆయా బ్యాంకుల పరిధిలో ఏటా రైతులకు పంట రుణాలు అందజేస్తున్నారు. జిల్లాలో రైతులు 4,57,015 మంది ఉన్నారు. వీరి పరిధిలో 11,82,516.65 ఎకరాల భూములున్నాయి. వీరికి పంట రుణాలతోపాటు దీర్ఘకాలిక రుణాలు బ్యాంకుల నుంచి అందిస్తుంటారు. ఇవే కాకుండా పొలాలకు బోర్లు వేయించుకోవడానికి, ఇతర యంత్ర పరికరాల కొనుగోలుకు రుణాలు ఇస్తున్నాయి. ఎక్కువ మంది రైతులు పెట్టుబడి కోసం బ్యాంకులపై ఆధారపడుతున్న పరిస్థితి. వరి, వేరుశెనగ, చెరకు వంటి పంటలకు ఏటా బ్యాంకులు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ మేరకు ఎకరానికి గరిష్ఠంగా ఇంతని అందజేస్తారు. ఇలా ప్రతి రైతుకు రూ. 3 లక్షల వరకు పంట రుణాలు అందించే అవకాశముంది. ఈ రుణాలకు వార్షిక వడ్డీ 7 శాతం కాగా దీనిలో 3 శాతం సక్రమంగా చెల్లించే వారికి రాయితీగా అందజేస్తారు. ఈ వడ్డీ రాయితీ పథకాన్ని కేంద్రం గత మూడేళ్లుగా ఇస్తుండగా ఈ ఏడాది కొనసాగించడానికి నిర్ణయించారు. ఈమేరకు ఆర్బీఐ బ్యాంకులకు విధి విధానాలు సూచించింది. అలాగే రూ. లక్షలోపు రుణం తీసుకుని సకాలంలో చెల్లించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీతో వడ్డీ భారం పూర్తిగా తగ్గుతుంది.

ఆధార్ ఉంటేనే : జిల్లాలోని పలువురు రైతుల భూములు, బ్యాంకు ఖాతాలు ఆధార్‌తో అనుసంధానం చేసి ఉన్నారు. వారికిచ్చే రుణాలకు ఆధార్ అనుసంధానం చేస్తున్నారు. లోన్ ఛార్జ్ విధానంలో రుణాలు అందిస్తున్నారు. ఈ మేరకు మాత్రమే వడ్డీ రాయితీ పథకం అమలు చేస్తామని కేంద్రం స్పష్టం చేసింది. దీంతో పారదర్శకతకు పెద్దపీట వేసినట్లవుతుంది. గతంలో సహకార సంఘాలు, ఇతర బ్యాంకుల్లో పెత్తందారులకు భారీగా రుణాలు ఇచ్చే పరిస్థితులుండేవి. తాజా పరిస్థితుల్లో ఇవి తగ్గాయి.

గ్రామీణ, సెమీఅర్బన్ ప్రాంతాల్లోని బ్యాంకులు ఇచ్చే పంట రుణాలకు మాత్రమే ఈ పథకం అందజేయనున్నారు. 2017-18 సంవత్సరంలో తీసుకున్న పంట రుణాలకు ఈ రాయితీ పథకం వర్తిస్తుంది.

మరో ఆరు నెలల పొడిగింపు : రైతులు పండించిన పంటలకు ధర లేక తక్కువకు అమ్మేవారికి ప్రోత్సాహాలను ప్రకటించారు. ఆ పంటలను గోదాముల్లో నిల్వ చేసుకోవడానికి ప్రోత్సహించేలా చిన్న, సన్నకారు రైతులకు వడ్డీ రాయితీ పథకాన్ని కొనసాగించడానికి నిర్ణయం తీసుకున్నారు. ఈ రైతులు పండించే ధాన్యం వెంటనే అమ్మేయకుండా దాచుకొని ధరలు ఉన్న సమయాల్లో విక్రయించడానికి వీలు ఏర్పడింది. ఇలా బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలకు వడ్డీ రాయితీని ఆరు నెలల వరకు పొడిగిస్తారు. ఈమేరకు 3 శాతం వడ్డీ రాయితీ లభిస్తోంది. అంటే రైతులు 18 నెలల వరకు వడ్డీ రాయితీ పొందే అవకాశం కలిగింది.

ప్రకృతి వైపరీత్యాలకు మరో రెండు శాతం రాయితీ : పంటలు ప్రకృతి వైపరీత్యాల వల్ల దెబ్బతింటే ఆ ప్రాంతాల్లో రైతులకు వడ్డీ రాయితీని పెంచనున్నారు. ప్రస్తుతం ఇస్తున్న 3 శాతానికి అదనంగా మరో 2 శాతం అంటే 5 శాతం వడ్డీ రాయితీ వస్తుంది.

2016-17లో వ్యవసాయ రుణాల తీరుతెన్నులు (రూ. కోట్లలో)

రకం	లక్ష్యం	ఇచ్చింది	శాతం
స్వలకాలిక రుణాలు	రూ 3,580.62	రూ. 2,940.87	82.13
మౌలిక సదుపాయాలకు	రూ. 1,405.28	రూ.1,333.74	94.91
మొత్తం	రూ. 4,985.90	రూ. 4,274.61	85.73

సాధనలేకుండా విజయాన్ని కోరుకోవడం, ఎండమావిలో నీటికై ఆశించడమే
– గాంధీజీ

హాయ్! బుజ్జీ!!

ఇటలీ

పిజ్జాలంటే మనకెంతో ఇష్టం కదా! మరి పిజ్జాలు ఎక్కడ పుట్టాయో తెలుసా? ఇటలీలో. అంతేకాదు ఇటలీలో మరెన్నో ప్రత్యేకతలున్నాయి. అవేంటో చదివేద్దాం రండి!



దేశం: ఇటలీ
రాజధాని: రోమ్
జనాభా: 6,05,99,936
విస్తీర్ణం: 3,01,338 చదరపు కిలోమీటర్లు
భాష: ఇటాలియన్
కరెన్సీ: యూరో

అందమైన నగరాలూ... నోరూరించే పిజ్జాలూ!



■ ఇటలీ... ఐరోపాలోని ఓ ప్రముఖ దేశం. మధ్యధరా సముద్రపు మధ్యభాగంలో ఉంటుందిది. ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, స్లొవేనియా, సాన్ మారినో, వాటికన్ సిటీ దేశాల సరిహద్దుల్ని పంచుకుంటుందీ దేశం.

■ ఇటలీ అనేపేరు ఇటాలియా నుంచి వచ్చింది. దీనర్థం 'పశువుల నేల'.

జెండా: ఆకుపచ్చ రంగు దేశంలోని మైదానాలకు, పర్వతాలకు గుర్తు. తెలుపు ఆల్ఫ్ పర్వతాలపై ఉన్న పొగమంచుకూ ఎరుపు రంగు ఇటాలియన్ స్వాతంత్ర్య పోరాటాలకు సూచికలు.







విదేశం... విశేషం!



■ రోమ్, నప్లెస్, మిలాన్ ఈ దేశంలోని అందమైన నగరాలు. పీసా, వెనిస్ అందమైన నగరాలకు పెట్టింది పేరు. ఇక్కడి 'లీనింగ్ టవర్ ఆఫ్ పీసా' గొప్ప పర్యాటక ప్రాంతం.

■ ఈ దేశ రాజధాని రోమ్ నగరాన్ని క్రీస్తు పూర్వం 753లో కనుగొన్నారు.

■ దీనికి 'బెల్ పెసె' అని పేరు. దీనర్థం అందమైన దేశం.

■ ఇటలీ మొత్తంలో మూడు వేలకుపైగా మ్యూజియాలుంటాయి.

■ ఇక్కడ ఎలివేటర్ల సంఖ్య చాలా ఎక్కువ. అందుకే అత్యధికంగా ఎలివేటర్లు ఉన్న దేశంగా గిన్నిస్ రికార్డు ఉంది.

■ ప్రపంచం మొత్తంలో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ల సంఖ్య ఇక్కడే ఎక్కువ.

■ ఈ దేశంలో 17 సంఖ్యను దురదృష్ట సంఖ్యగా భావిస్తారు. అందుకే హోటళ్లలో, పెద్ద భవంతుల్లో ఈ నెంబరు కనిపించదు.

■ వెనిస్‌లో దాదాపు 400 పాదచారుల వంతెనలున్నాయి.

■ ప్రపంచంలోనే పురాతనమైన విశ్వవిద్యాలయాల్లో ఒకటైన రోమ్ విశ్వవిద్యాలయాన్ని 1303లో ఏర్పాటు చేశారు.

■ మనకు జ్వరం వచ్చినప్పుడు పరీక్షించే 'థర్మామీటర్' తెలుసుగా. ఆ పరికరాన్ని కనిపెట్టింది ఈ దేశానికి చెందినవారే. దీంతో పాటు పియానో, వయోలిన్, టెలిఫోన్ వంటివీ కనిపెట్టారు.

■ పర్యాటకులు ఎక్కువగా సందర్శించే దేశాల్లో ఇటలీ అయిదో దేశం. ఏటా అయిదు కోట్ల మంది సందర్శిస్తారు.

■ ఇక్కడి 'లాట్స్‌చ్‌బెర్గ్ బెసె టన్నెల్' ప్రపంచంలోనే పొడవైన సొరంగాల్లో ఒకటి. స్విట్జర్లాండ్, ఇటలీలను కలుపుతూ ఉంటుంది. దీని నిర్మాణానికే దాదాపు 17 ఏళ్ల సమయం పట్టిందట.

■ దేశం మొత్తంలో ఐదు భాగాల్లో నాలుగో వంతు పర్వతాలే ఉంటాయి. ప్రఖ్యాత ఆల్ఫ్ పర్వత శ్రేణి ఆస్ట్రియా నుంచి ఇటలీ మీదుగా వ్యాపించి ఉంది.

జతను పట్టుకోండి

ఇక్కడున్న తెలుగు పదాల జంట పదాల్ని గడుల్లో రాయగలరా?

1. ఇరుగూ
2. తాడో
3. చదువూ
4. ఊరూ
5. అందం
6. చీకూ

- ఎ. శోభాదేవి, హైదరాబాద్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

● Prison = చెరసాల ● ఆది = మొదలు

నవ్వుల జల్లులు!

టీచర్: రవీ! ఒక నోట్‌బుక్‌లో చేతి రాత బాగుంది. మరో దాంట్లో అక్షరాలన్నీ అర్థం కాకుండా ఉన్నాయేం?
రవి: మా అన్న కన్నా మా అక్క బాగా రాస్తుంది టీచర్!
- పి.వి.రమణకుమార్, చిలకలూరి పేట

బిట్టు: నాకు వంద రూపాయలు దొరికాయోచ్...
చింటు: ఆ వంద నాదే...
బిట్టు: నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు...
చింటు: అవునా! నా నోటు కింద పడినప్పుడు రెండు ముక్కలై ఉంటుందిరా!
- బి.రామారావు, నిజామాబాద్

అక్షరాలా బొమ్మ



చిలిపి ప్రశ్న

బస్సులో టిక్కెట్టు లేకుండా ప్రయాణించేదెవరు?
- వాడపల్లి, నవచరణ్ రాయుడు, గొల్లలవలస

ఏమిటది?




పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

మేధావుల మెదడు పెద్దదా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: సామాన్యులకన్నా మేధావుల మెదడు బరువుగా ఉంటుందా?
- సీహెచ్ పద్మనాభరావు, విజయనగరం

జవాబు: మెదడు బరువు, పరిమాణం మాత్రమే మేధావులవడానికి కారణమని చెప్పలేం. దీని పరిమాణం ఎక్కువగా ఉన్న డాల్ఫిన్లు, తిమింగలాలు చాలా తెలివిగలవి. కాని మెదడు పరిమాణం తక్కువగా ఉండే కాకులూ తెలివైనవే. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి మేధావుల మెదడు పరిమాణాన్ని కొలిచారు. కాని వారి మెదడు పరిమాణం, బరువుకు; వారి తెలివికి ఎలాంటి సంబంధం కనిపించలేదు. ఒక అధ్యయనంలో ఐన్‌స్టీన్ మెదడులో మామూలుగా ఉండాల్సిన వాటికన్నా గ్లియల్ సెల్స్ ఎక్కువగా ఉన్నాయని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. మెదడులో నాడీ కణాలకన్నా ఈ గ్లియల్ సెల్స్ 90శాతం ఎక్కువగా ఉంటాయి. ఈ కణాలు ఒక వ్యక్తి మేధాసంపత్తికి, ఊహా శక్తికి మూలాలు.



ఇవి నాడీకణాలకు ఆధారంగా ఉంటాయి. వాటికి రక్షణ కల్పిస్తాయి. మరికొన్ని అధ్యయనాల వల్ల తెలిసిందేమంటే మేధావులకు నాడీ సంబంధ అనుసంధానాలు చాలా పొడవుగా, మెదడులోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చాలా దూరంలో కలిపి ఉంటాయి. కానీ మెదడుకు సంబంధించిన ఏ ఒక్క ధర్మం వల్లనో వారు తెలివైనవారయ్యారన్న విషయం ఇంత వరకు తేలలేదు. నిరంతర కృషి, పట్టుదల, కష్టపడి పనిచేసేతత్వం కూడా ఒక వ్యక్తి యొక్క మేధా సంపత్తిని నిర్దరిస్తాయి. వాటి కోసం బరువైన పెద్ద మెదడు ఉండాల్సిన అవసరం లేదు.
- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

జవాబులు: జతను పట్టుకోండి: 1. పొరుగూ 2. పేడో 3. సంధ్యా 4. వాడా 5. చందం 6. చింతా ఏమిటది: Back door చిలిపిప్రశ్న: డ్రైవరు, కండక్టరు!


అంతుచిక్కని వివరాలు

- ఆప్తుల చివరి చూపునకు నోచుకోని అనాథ మృతులు
- తప్పుడు రాతలతో దస్త్రాల్లో నమోదు
- మానవీయం మరిచి ఖననం
- నిర్ధారణకు శాస్త్రీయత లోపం

ఉదయగిరి మండలం కేంద్రం కోనకాలువ సమీపంలో గతేడాది మార్చిలో ఓ గుర్తు తెలియని శవం బయటపడింది. ఇతడి ఒంటిపై ఎలాంటి ఆనవాలు లేకపోవడంతో పంచాయతీ గుర్తు తెలియని మృతదేహంగా గుర్తించి శవ పంచనామా తర్వాత దహనం చేశారు.

నాయుడుపేట మండలం అయ్యప్పరెడ్డిపాళెం సమీపంలో స్వర్ణముఖీ వంతెన వద్ద గతేడాది కాల్చేసిన మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆ శవానికి ఆనవాలు దొరకలేదని, ఉన్న వాటిని గుర్తించి విశ్లేషించిన అధికారులు గుర్తు తెలియని మృతదేహం నమోదు చేయించారు. ఆ తర్వాత ఆ కేసును వదలిపెట్టేశారు.

పెళ్లకూరు మండలం పునబాక వద్ద జులై 19న గుర్తు తెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఇక్కడికి చేరుకున్న పోలీసులు గడుల చొక్కా ధరించి, ప్యాంటు వేసుకుని మధ్యవయస్కుడుగా ఆనవాలు తీసుకున్నారు. ఆ మృతదేహాన్ని ఆలస్యంగా గుర్తించడంతో ఆనవాలు లభ్యం కాకపోవడంతో గుర్తు తెలియని శవంగా భావించిన పోలీసులు పంచాయతీ ఆధ్వర్యంలో దహనక్రియలు చేయించారు. ఇలాంటివి జిల్లాలో అనేక సంఘటనలు పోలీసుల దృష్టికి వస్తున్నాయి.



గుర్తు తెలియని మృతదేహాలు ఆచూకి తెలియడంలేదు. ఆనవాలు గుర్తుపట్టలేకపోవడంతో ఆ శవాలను పంచాయతీల ఆధ్వర్యంలో సిబ్బంది పర్యవేక్షణలో దహనం చేయిస్తున్నారు. వీటిని పోలీసులు గుర్తు తెలియని శవాలుగా భావించి కేసులు నమోదు చేస్తున్నారు. కొన్నింటికి ఆనవాలు దొరికినా బంధువులు రాని కారణంగా దహనం చేసేస్తున్నారు. ఆత్మహత్య చేసుకున్న మరికొందరు ఆనవాలు లేకుండా చేస్తున్నారు. హత్యలు చేసిన దుండగులు ఎక్కడో శవాలను వేరే ప్రాంతాల్లో తగులబెట్టేస్తున్నారు. వాటి వద్ద ఎలాంటి ఆనవాలు లేకుండా చేస్తున్న పరిస్థితి ఉంది. తాజా పరిస్థితుల్లో శవాలను గుర్తించే ప్రక్రియలో ఆధార్ ప్రధానమైనది.. శవం గుర్తించిన ప్రాంతాల్లో చరవాణిల ధ్వనులు గుర్తించే అవకాశాలున్నాయి. వీటిపై దృష్టిపెడితే ఆ శవాల లెక్కలు కాస్త తెలిసే అవకాశముంది. జిల్లాల్లో ఏటా అనాథ శవాల కేసులు నమోదవుతున్నాయి.

న్యూస్‌టుడే, పెళ్లకూరు

నీటి చెరువుల వద్ద ఇవి తేలుతున్నాయి. రహదారుల మీద యాచకులు చాలా మంది ప్రమాదాల వల్ల మృతి చెందుతున్న పరిస్థితి. వారి వద్ద చరవాణులు, ఆధార్, ఇతర పత్రాలు ఉండే అవకాశముంది. ప్రమాదాల తర్వాత వారి తరపున బంధువులను గుర్తించే వీలుంది. ఆ పని పోలీసులు పెద్దగా చేపట్టడంలేదు. అలా చేపట్టి వారిని తీసుకొస్తే వాహనాల మీద కేసు నమోదు చేసి వారి నుంచి బీమా వంటివి ఇప్పించాల్సి ఉంటుంది. ఇలాంటివాటి నుంచి తప్పించుకోవడం కోసం చనిపోయినవారు యాచకులని రికార్డుల్లో నమోదు చేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి.

విచారణలకు దూరంగా పోలీసులు

గుర్తుతెలియని వారి చిరునామా తెలుసుకునేందుకు పోలీసులు పెద్దగా దృష్టిపెట్టడంలేదు. విచారణలు చేపట్టడంలేదు, కనీసంగా ప్రకటలునలు కూడా ఇవ్వని పరిస్థితి. ఆనవాలు గుర్తించి ఏ ప్రాంతవాసో తెలుసుకుని వివిధ మాధ్యమాల ద్వారా సమాచారం చేరవేయాల్సి ఉంటుంది. కానీ చాలా చోట్ల పోలీసులు ఆ ప్రయత్నం చేయడంలేదు. విచారణ తదితర వాటి కోసం కొంత మేర ఖర్చులు అయ్యే అవకాశముండటంతో అనాథ శవాల పట్ల పోలీసులు ఇలా వ్యవహరిస్తున్న దుస్థితి కొన్ని చోట్ల ఉంది. వీటి కోసం తమకు నిధులు ఉండవని వారి వాదనగా ఉంది. అదే విధంగా పంచాయతీలు లేదా పట్టణ స్థానిక సంస్థలు ఈ మృతదేహాల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న పరిస్థితులు బయట పడుతున్నాయి. వీటి పట్ల మానవీయ కోణం మర్చిపోతున్నారు.

మిస్సింగ్‌లపై దృష్టిపెడితే

మిస్సింగ్ కేసులపై దృష్టిపెడితే కొంతమేర గుర్తు తెలియని శవాలను పసిగట్టే అవకాశముందని నిపుణులు చెబుతున్న మాట. నమోదువుతన్న కేసులకు. గుర్తు తెలియని శవాల దగ్గర లభించే ఆనవాళ్లు వీటిని పట్టించే అవకాశముంది. ఏ సమయంలో తప్పిపోయారు.. ఎక్కడ తప్పిపోయారు లాంటి ప్రాథమిక వివరాలు పోలీసుల వద్ద ఉంటాయి. వాటి ద్వారా శవాలను గుర్తించే వీలుంది. వీటిని పోలీసులు పెద్దగా పట్టించుకోవడంలేదని చెబుతున్నారు.

స్వచ్ఛంద సంస్థల పాత్ర

హైదరాబాద్‌లాంటి ప్రాంతాల్లో శవాలను స్వచ్ఛంద సంస్థలు తీసుకుని వాటిని బంధువులకు అప్పగించే చర్యలు తీసుకుంటున్నారు. ఇలాంటి చర్యల్లో స్వచ్ఛంద సంస్థలు చేపడితే కాస్త మేలు జరిగే అవకాశముంది. అనాథ శవాలుగా వాటి దహన క్రియలు ఎప్పటికప్పుడు పంచాయతీల ఆధ్వర్యంలో చేపడుతున్నారు. ఈ శవాల పట్ల నిర్లక్ష్యం కూడా సాగుతుంది. పంచాయతీలు పశువులను తీసుకెళ్లినట్లు ఈడ్చుకెళ్తున్న ఘటనలు బయట పడుతున్నాయి. కనీస సంప్రదాయాలు పట్టించుకోవడంలేదు.

వేడుకగా హనుమంత వాహన సేవ



హనుమంతునిపై ఊరేగుతున్న వెంకయ్యస్వామి

గొలగమూడి(వెంకటాచలం), న్యూస్‌టుడే: గొలగమూడి వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా రెండో రోజు నిర్వహించిన హనుమంత వాహనసేవ కనులపండువగా జరిగింది. వెంకయ్యస్వామిని ప్రత్యేకంగా అలంకరించి హనుమంతునిపై ఆశీనులను చేశారు. ఈ ఉత్సవానికి ఇందుకూరుపేటకు చెందిన సూదలగుంట నాగార్జునరావు, ప్రేమలత ఉభయకర్తలుగా వ్యవహరించారు.



స్వామి దండం మోస్తున్న ఉభయకర్త

చంద్రప్రభ వాహనంపై...

గొలగమూడి వెంకయ్యస్వామి శనివారం రాత్రి చంద్రప్రభ వాహనంపై ఊరేగారు. మిరుమిట్లుగొలిపే విద్యుద్దీపాకాంతులు, మేలతాళాల మధ్య గ్రామోత్సవం నిర్వహించారు.

ఆరాధనోత్సవాల్లో ఈనాడు...

ఆరాధనోత్సవాల్లో భాగంగా మూడోరోజు ఆదివారం ఉదయం చిన్న శేషవాహన సేవ, రాత్రి హంసవాహనసేవ ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఉత్సవాలతోపాటు రోజువారి పూజా కార్యక్రమాలు, సాయంత్రం సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.



ఉత్సవం ముందు మహిళల కోలాటం

APPOINTMETS

రజకులకు రక్షణ చట్టం అమలు చేయాలి

ఫత్తేఖాన్‌పేట, న్యూస్‌టుడే: రజకులు సామాజికంగా,ఆర్థికంగా అత్యంత వెనుకబడి ఉన్నారని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మన్నూరు భాస్కరయ్య తెలిపారు. శనివారం నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకులపై దాడులు, గ్రామ బహిష్కరణలు, మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నా ప్రభుత్వం ఏమీ పట్టనట్లు చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రజకులకు సామాజిక రక్షణ చట్టం ఎస్సీ ఎస్టీ అట్రాసిటి మాదిరిగా ప్రత్యేక చట్టం వచ్చే శాసనసభలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబానికి రూ. 2లక్షలు రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈనెల 21న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు తరలిరావాలని పిలుపునిచ్చారు. బీసీ సబ్ ప్లాన్ ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల సాధన పోరాట వేదిక జిల్లా ఛైర్మన్ డాక్టర్ మాదాల వెంకటేశ్వరరావు, కన్వీనర్ గుంజి దయాకర్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు పెరతూరు భాస్కర్ మాట్లాడారు. శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, ఆలిండియా ధోబీ ఘాట్ సంఘ్ నాయకులు చదలవాడ రమణయ్య, పాతపాటి రాధాకృష్ణ, కోవూరు వెంకటేశ్వర్లు, ఆలూరి తిరుపాలు, విజయమ్మ, ఉప్పు మస్తానయ్య, గుంజి ఖాశీం, జి.కామయ్య, కంచెర్ల మాల్యాద్రి, జువ్వల పాటి హుస్సేన్, పేట మౌళి, వెంకటేశ్వర్లు, బైనబోయిన శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న నగదు అప్పగింత



నగదు అందుకుంటున్న బాధితుడు త్రివేద్‌కుమార్

బిట్రగుంట, న్యూస్‌టుడే: సింహపురి రైలులో నెల్లూరుకు చెందిన త్రివేద్‌కుమార్ పోగొట్టుకున్న రూ.2.13 లక్షల నగదును అతనికి శనివారం బిట్రగుంట జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు అప్పగించి నిజాయితీ చాటుకున్నారు. కావలి జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు కథనం మేరకు ప్రకారం.. నెల్లూరుకు చెందిన 11 మంది యువకులు తూర్పుగోదావరి జిల్లా తునిలో పి.గోపి వివాహానికి వెళ్లారు. అక్కడి నుంచి భద్రాచలం పుణ్యక్షేత్రం వెళ్లి తిరిగి నెల్లూరు వచ్చేందుకు ఖమ్మంలో సింహపురి ఎక్స్‌ప్రెస్ ఎక్కారు. త్రివేద్‌కుమార్ జేబులో ఉన్న రూ.2.13లక్షలు నగదు కిందపడింది. డబ్బులు కనిపించడం లేదని హైరానా పడుతున్న త్రివేద్‌కుమార్ అతని సహచరులు వెదకసాగారు. బిట్రగుంట జీఆర్పీ కానిస్టేబుల్ నరహరి అప్పటికే రైలులో ఉన్న ప్రసాద్, విధుల్లో ఉన్న ఆర్పీఎఫ్ ఎం.అలెగ్జాండర్, నాగరాజు ప్రయాణికులు కె.రాజేష్, భాస్కర్‌రెడ్డి సహకారంతో పోగొట్టుకున్న సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. ఇదంతా బిట్రగుంట రైల్వేస్టేషన్‌లో సింహపురి సూపర్‌ఫాస్ట్ రైలు ఆగినప్పుడు జరిగింది. నెల్లూరు జీఆర్పీ సీఐ దశరథరావు, ఆర్పీఎఫ్ సీఐ రవిశంకర్ దృష్టికి కావలి జీఆర్పీ ఎస్ఐ భాస్కర్‌రావు, బిట్రగుంట ఆర్పీఎఫ్ ఎస్ఐ దస్తగిరి తీసుకెళ్లారు. నగదు పోగొట్టుకున్న త్రివేద్‌కుమార్‌కు బిట్రగుంట జీఆర్పీ అవుట్ పోస్టులో ఏర్పాటైన కార్యక్రమంలో జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు అప్పగించారు. తునిలో జరిగిన స్నేహితుని వివాహ ఖర్చుల కోసం నెల్లూరుకు చెందిన సూర్యనారాయణమూర్తి ఖాతా నుంచి డ్రా చేసి తీసుకెళ్లామని అక్కడ ఆ సొమ్ము అవసరం లేకపోవడంతో తిరిగి తీసుకొస్తుండగా ఈ ఘటన జరిగిందని త్రివేద్ విలేకరులకు తెలిపారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... కుటుంబ శ్రేయస్సుకు గృహయజమాని చేయవలసిన దానాలు?, 08-30: టాలీవుడ్ టైమ్స్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్‌తో.. (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-30: సండే సూపర్‌హిట్ సినిమా: లక్ష్యం (గోపీచంద్, అనుష్క).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగాలాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: జయహో జానకీ నాయకా.. హీరో శ్రీనివాస్, హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్, దర్శకుడు బోయపాటి శ్రీను చెప్పిన సరదా సంగతులు... 11-00: స్పెషల్ మూవీ: ఇష్టం (చరణ్, శ్రేయ).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'రెండు రెళ్ళు ఆరు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ యోగమంత్ర (ఉ.6:00)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
- ★ అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
- ★ డా.ఈటీవి - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
- ★ మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
- ★ హోమియో (మ.2:00)
- ★ ఆయుష్ (మ.2:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - అంతరంగం (రా.9:00, 11:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: లేడీస్ డాక్టర్ (రాజేంద్రప్రసాద్, కీర్తన), 10-00: మార్నింగ్ షో: పవిత్రప్రేమ (సుధాకర్, జయమాలిని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: తొలివలపు (గోపీచంద్, స్నేహ), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: ఇండియన్ సోల్జర్ (అరుణ్ పాండ్యన్, వినీత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తజయదేవ (ఏఎన్నార్, భానుమతి), 10-00: అపురూపచిత్రాలు: నటసామ్రాట్ ఏఎన్నార్, కృష్ణకుమారి నటించిన కమనీయకుటుంబ కథా చిత్రం 'వాగ్దానం' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - గోధుమరవ్వ గారెలు & పచ్చిజొన్న ఓట్స్ టిక్కిస్, ఉ.8.00 : వంటచేయుతరమా - బ్రెడ్ కబాబ్స్, ఉ.9.30: గోరుముద్దలు - మంగుళూర్ బన్స్, ఉ.11.00 : బాబాయ్ హోటల్ - సగ్గుబియ్యం పెరుగు వడలు & టొమాటో రోటి పచ్చడి, ఉ.11.30, రా.10:00: సూపర్ చెఫ్ - పొట్లకాయ వడ కర్రీ, మ.12.00, రా.8:30: సూపర్ భీమ్ - గేమ్‌షో, మ.1.00: ఇంటింటి నేస్తంలా వచ్చేస్తుంది మీ అతిథి, మ.1.30, రా.08.30: ప్రముఖ రెస్టారెంట్‌లో ఆహారవీధిలో, మ.2.00: చోటా చెఫ్ - ఎగ్ పకోడి, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - గుళ్ళ శనగపప్పు జంతికలు & ఆవల్ పుట్టు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ - తెరియాకు చికెన్, సా.5.00: స్నాక్స్ - టొమాటో పాస్తా, రా.7.00: మమ్మీస్ కిచెన్ - మ్యాకోరోని చీజీ బాల్స్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఓట్స్ & వెజిటబుల్ బ్రాత్ & ఓట్స్ లీఫి ఆలూ పరోట, రా.10.15: చోటా చెఫ్ - ఎగ్ పకోడి.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ చింతామణి గణేశ్ స్వామి ఆలయం, ఉజ్జయిని, మధ్యప్రదేశ్, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360⁰, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: శ్రీ వేంకటరమణ దేవస్థానం, మంజుగుని, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 20-08-2017

ఎస్వీబీసీ: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 అరసవెల్లి - డాక్యుమెంటరీ, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భావయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 భరతోత్సవం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీసహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వారఫలం, 09-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 వేదం.. జీవననాదం, 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: పూజ, మధ్యాహ్నం: 12-00 శ్రావణ లక్ష్మీ ఈవెంట్ రిపీట్, 03-00 సినిమా: పండగచేస్కో, సాయంత్రం: 06-00 సినిమా: విన్నర్, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 పెళ్లిపుస్తకం, 10-30 పోలీస్ డైరీ, 11-30 చిత్రపురి.

మా: **ఉదయం:** 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: 24, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: జనతా గ్యారేజ్, 03-00 సినిమా: సర్దార్ గబ్బర్‌సింగ్, **సాయంత్రం:** 06-00 62వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

జెమిని: **ఉదయం:** 06-00 నిత్యారాధన, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: కితకితలు, 10-20 సినిమా: నరసింహ, **మధ్యాహ్నం:** 02-10 సినిమా : కరెంట్ తీగ, **సాయంత్రం:** 04-50 సినిమా: రేస్ గుర్రం, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: శ్రీఆంజనేయం.

HBO: **ఉదయం:** 06-00 ఆల్‌మోస్ట్ హీరోస్, 07-35 మిషన్: ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 09-49 కుంగ్ ఫూ పాండా , 11-25 స్పై కిడ్స్ 2 ఐస్‌ల్యాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 01-21 13 అవర్స్, **మధ్యాహ్నం:** 03-55 స్టార్ ట్రెక్ ఇన్‌టు డార్క్‌నెస్, **సాయంత్రం:** 06-17 ది డార్క్‌నైట్, **రాత్రి:** 09-00 పాన్, 11-00 ఘోస్ట్ రైడర్ : స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్

స్టార్ మూవీస్: **ఉదయం:** 06-15 బ్యాటిల్ ఎర్త్, 07-39 టామ్ యుమ్ గూంగ్ 2, 09-45 ది ఇన్‌క్రెడిబుల్స్, **మధ్యాహ్నం:** 12-04 ఐస్ ఏజ్: కొలిజన్ కోర్స్, 01-57 మేజ్ రన్నర్: ది స్కార్చ్ ట్రయల్స్, **సాయంత్రం:**04-36 హోమ్ ఎలోన్ 3, 06-51 కుంగ్ ఫూ హస్టిల్, **రాత్రి:** 09-00 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 11-59 పెర్సీ జాక్సన్& ది ఒలంపియన్స్: ది లైటింగ్ థీఫ్.

WB: **ఉదయం:** 06-00 మార్స్ అటాక్, 07-35 లెతల్ వెపన్, 09-21 గ్రోన్ అప్స్, 11-03 మ్యాడ్ మ్యాక్స్ 2 : ది రోడ్ వారియర్, **మధ్యాహ్నం:** 12-40 బి సమ్‌బడి, 02-16 ఎంటరేజ్, 03-52 రెడ్ 2, **సాయంత్రం:** 05-49 సీడన్ రెక్స్, **రాత్రి:** 07-00 అరౌండ్ ది వరల్డ్ ఇన్ 90 డేస్, 09-00 మిస్టర్ గో, 11-18 స్ట్రీట్ ఫైటర్: ఏసియన్స్ ఫిస్ట్.

StarGOLD: **ఉదయం:** 06-45 జిడ్డి, 09-50 సింగం రిటర్న్స్, **మధ్యాహ్నం:** 12-55 ది ఘాజీ అటాక్, 03-35 షోలే, **రాత్రి:** 08-00 ధ్రువ, 11-20 దబంగ్.

ప్రత్యామ్నాయ వర్షాధార పంటల సాగు

ఖరీఫ్ పంటల సాగు ఆశాజనకంగా లేకపోవడం వల్ల వ్యవసాయాధికారులు ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఈ పంటల సాగు వివరాలను ఊటుకూరు ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ కె.అంకయ్యకుమార్ తెలిపారు.

కాసులనిచ్చే కంది

ఈ పంట వర్షాధార పరిస్థితులను తట్టుకోగలదు. ఎర్రరేగడి గరప నేలలు, మురుగునీరు నిల్వని నల్లరేగడి భూములు సాగుకు అనుకూలం. ఎర్ర నేలల్లో సాళ్లమధ్య 90 సెం.మీ., మొక్కల నడుమ 20 సెం.మీ. ఎడంగా విత్తుకోవాలి. నల్ల భూముల్లో 90×20 సెం.మీ. ఎడం పాటించాలి. టీఆర్‌జీ-59, పీఆర్‌జీ-176, ఎల్ఆర్‌జీ-52, డబ్ల్యూఆర్‌జీ-65, ఐసీపీఎల్-87119 రకాలను ఎంపిక చేసుకోవాలి. వార్షిక వర్షపాతం 350-450 మి.మీ. ఉంటే సరిపోతుంది. ఆలస్యంగా విత్తే కందిలో విత్తన మోతాదును పెంచి వరుసలు, మొక్కల మధ్య దూరాన్ని బాగా తగ్గించి విత్తుకుంటే మంచి దిగుబడి వస్తుంది.



మొగ్గ, కాయ దశలో ఒకసారి నీటి తడులిస్తే అధిక ఉత్పత్తి పొందవచ్చు. దుర్భిక్షాన్ని తట్టుకుని కాసులు తీసుకొచ్చే పైరు ఇదే.

కలుపు నివారణ: పెండిమిథాలిన్ 1-1.5 లీటర్ల లేదా అలాక్లోర్ 1 లీటరు ఎకరాకు పిచికారి చేస్తే కలుపు మొక్కలను నివారించవచ్చు. గడ్డి జాతి, వెడల్పాకు కలుపు మొక్కలు ఉంటే ఇమాజితపిర్ ద్రావణాన్ని 300 మి.లీ., 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

అంతర పంటలు: తక్కువ కాల పరిమితి కలిగిన మినుము, పెసర తృణధాన్యాలు, వేరుసెనగ, కొర్రలను అంతర పంటలుగా వేసుకోవచ్చు. ఈ విధానం పాటిస్తే రెండు పైర్ల నుంచి ఆదాయం పొందవచ్చు. భూసారం పెరుగుతుంది. మిత్ర పురుగుల సంతతి పెరిగి, ప్రధాన పంటలో వచ్చే చీడలను నియంత్రించవచ్చు.

ఎరువులు: రెండు టన్నుల పశువుల ఎరువు, 25 కిలోల యూరియా, 100 కిలోల సింగిల్ సూఫర్ ఫాస్ఫేట్ వాడాలి. భాస్వరం ఎరువును ఆఖరి దుక్కిలో వేస్తే మంచి దిగుబడి వస్తుంది.

జొన్నతో లాభాలు: ప్రత్యామ్నాయ పంటల





సాగు ప్రణాళికలో భాగంగా జొన్న విత్తనాలను తెప్పించాలని అధికారులు ప్రతిపాదించారు. ఇందుకు అనుమతి వచ్చింది. పీఎస్‌వీ-1, పాలెం-2, పీఎస్‌వీ-56 రకాలు వేసుకోవాలి.

సజ్జలో పోషకాలు మెండు: వేరుసెనగ వేయని రైతులను ఈ పంట వైపు దృష్టి మళ్లించాలని అధికారులు నిర్ణయించారు. ఆర్‌హెచ్‌బీ-121, పీహెచ్‌బీ-3, హెచ్‌హెచ్‌బీ-67తోపాటు ప్రైవేటు సంస్థల సంకర రకాలు అందుబాటులో ఉన్నాయి. ఎకరాలో విత్తేందుకు 6 కిలోల విత్తనం కావాలి. 45×12 సెం.మీ. ఎడంలో విత్తుకోవాలి. 75-85 రోజుల్లో పంట చేతికి వస్తుంది. ఎకరాకు 8-10 క్వింటాళ్ల దిగుబడి పొందవచ్చు.

అలసంద: పప్పుధాన్యాల పంటల్లో అలసంద ఒకటి. టీపీటీసీ-29, మేఘన రకాలు మేలైవి. 80-100 రోజుల్లో దిగుబడి వస్తుంది. ఎకరాకు 4-6 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది.

ఉలవలతో ఊరట: మెట్ట ప్రాంతంలో వర్షాధారంగా ఏ పంటలు వేయడానికి అనుకూల వాతావరణం లేనప్పుడు ఉలవ పంట సాగే మంచిది. సీఆర్‌హెచ్‌జీ-4, సీఆర్‌హెచ్‌జీ-8 రకాలను సాగుకు సిఫార్సు చేశారు. ఎకరాకు 8-10 కిలోలు విత్తనాలు కావాల్సి ఉంటుంది. 30×10 సెం.మీ. ఎడంతో విత్తాలి. ఎకరాకు 4-6 క్వింటాళ్ల దిగుబడి పొందవచ్చు.

కొర్రతో ఆరోగ్యం: బెట్ట పరిస్థితులు ఉన్న నేపథ్యంలో కొర్ర సాగు ఉత్తమైంది. కొర్రన్నం ఆరోగ్యానికి రక్షగా వైద్యులు చెబుతున్నారు. ఎకరాకు రెండు కిలోల విత్తనం కావాలి. ఎస్ఐఏ-3085, ఎస్ఐఏ-3156, కృష్ణదేవరాయలు అనుకూలం.

– న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

మరింత ఉచ్చు బిగిస్తున్న సిట్

అర్ధరాత్రి కొనసాగిన దాడులు ✤ పలువురికి నోటీసులు

✤ 24న తిరుపతిలో విచారణ ✤ వేణుగోపాల్ రెడ్డి ఇంట్లో సోదాలు

న్యూస్‌టుడే-నెల్లూరు

సిట్ బృందం దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. జిల్లాలో పలు చోట్ల ఇప్పటికే దర్యాప్తు చేపడుతున్న ఈ బృందం నెల్లూరు నగరంలో తమ దాడులను మరింత వేగవంతంగా కొనసాగిస్తోంది. మాగుంటలేవుట్‌లో ఉన్న ఓ అపార్టుమెంట్‌లో పొల్యూషన్ కన్సల్టెంట్ వేణుగోపాల్‌రెడ్డికి చెందిన ప్లాట్‌లో శనివారం అర్ధరాత్రి 11.30 గంటల వరకు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. మరో వైపు రైస్‌మిల్లర్ల వ్యవహారంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. ఓ రైస్‌మిల్లు యజమాని తన ఇంట్లో సోదాలు చేస్తారని ముందుగానే తెలుసుకొని ఇంటికి తాళాలు వేసి పరారీలో ఉన్నట్లు సమాచారం. పొట్టేపాళెంలో బండి శ్రీకాంత్‌రెడ్డికి సంబంధించిన వ్యవహారంపై విచారణను కొనసాగించి సంబంధిత వ్యక్తుల నుంచి సంతకాలను శనివారం సేకరించారు. సిట్, ఐటీ బృందం నుంచి దాదాపు అయిదు మంది వరకు నోటీసులు జారీ అయ్యాయి. ఈ నెల 24న తిరుపతిలో జరగనున్న విచారణకు సదరు వ్యక్తులు హాజరు కావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలిసింది. శనివారం అర్ధరాత్రి 11.30 గంటల వరకు మాగుంటలేఅవుట్‌లోని వేణుగోపాల్‌రెడ్డి నివాసం ఉంటున్న ప్లాట్‌లో తనిఖీలు కొనసాగాయి.

శుక్రవారం నగరంలోని కొందరు వ్యాపారులపై సిట్ గురిపెట్టింది. జిల్లాకు సంబంధించిన కొందరు వ్యాపారులు విశాఖపట్నంలో రియల్ వ్యాపారాన్ని నిర్వహించినట్లు గుర్తించారు. విశాఖ భూముల కుంభకోణంలో పూర్తి విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగానే కొన్నేళ్లుగా భూముల విక్రయాలకు సంబంధించిన వ్యవహారంపై సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఈ క్రమంలోనే జిల్లాకు సంబంధించిన కొందరు వ్యాపారులు కూడా రియల్ వ్యాపారం చేసినట్లు సిట్ గుర్తించింది. ఈ మేరకు రెండు రోజులు జిల్లాలో కొందరు వ్యాపారులకు సంబంధించిన లావాదేవీలను పూర్తి స్థాయిలో విచారించారు. నగరంలోని ప్రకాష్‌నగర్, లక్ష్మీనగర్.. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కొన్ని రైస్ మిల్లులపై అధికారులు దాడులు నిర్వహించారు. వ్యాపార లావాదేవీలకు సంబంధించిన వివరాలను సేకరించారు. భూముల కొనుగోలుకు సంబంధించిన మొత్తం ఎక్కడి నుంచి వచ్చింది? విక్రయం ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఏం చేశారు? ఇలాంటి వ్యవహారాలకు పక్కాగా రికార్డులు ఉన్నాయా? వంటి విషయాలను అధికారులు సేకరించారు. మొత్తం వ్యవహారంలో బండి శ్రీకాంత్‌రెడ్డి అనే వ్యక్తి కీలకంగా ఉన్నట్లు తెలిసింది. అలాగే రైస్ మిల్లర్లకు నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం(ఎన్‌వోసీ) ఇప్పించటంలో కీలకంగా వ్యవహరించిన వేణుగోపాల్‌రెడ్డి రియల్ వ్యాపారంలో ప్రధాన భూమిక పోషించారు. రైస్ మిల్లర్లతో వేణుగోపాల్‌కు అందరితో సంబంధాలు ఉన్నాయి. ఇతని ద్వారా మరికొందరు వ్యాపారులు ఇక్కడి నుంచి వెళ్లి విశాఖపట్నంలో భూములను కొనుగోలు చేసి భారీ మొత్తంలో ఆర్జించినట్లు సమాచారం. ఈ మేరకు సిట్ బృందం అధికారులు దర్యాప్తులో భాగంగా రెండు రోజులు జిల్లాలో విచారణ కోసం వచ్చారు. పలువురు వ్యాపారుల నుంచి రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం వ్యవహారంలో రైస్ మిల్లుల నిర్వాహకులు భారీ సంఖ్యలో ఉన్నట్లు తెలుస్తోంది. వారి నుంచి సేకరించిన సమాచారం.. బ్యాంకు ఖాతాల వివరాలు.. ఇతర సమాచారాన్ని తీసుకెళ్లారు. అవసరమైతే మరింత సమాచారం కోసం పిలిపించనున్నట్లు చెప్పారు.

రైలు బండి కాదు.. లారీయే!



శనివారం సాయంత్రం కృష్ణపట్నంపోర్టు నుంచి చెన్నైకు వెళ్తున్న ఈ 90 చక్రాల భారీ వాహనం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.
- న్యూస్‌టుడే, మనుబోలు

కొనసాగుతున్న బెట్టింగురాయుళ్ల అరెస్టులు



మూడో నగర పోలీసు స్టేషన్ పరిధిలో క్రికెట్ బెట్టింగు రాయుళ్లను అరెస్టు చేసి పోలీసులు

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే: జిల్లాలో సంచలనం సృష్టించిన క్రికెట్ బెట్టింగురాయుళ్ల అరెస్టుల పర్వం కొనసాగుతోంది. శనివారం జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఆయా స్టేషన్ల పరిధిలో దాడులు నిర్వహించారు. నగరంతో పాటు కోవూరు, పొదలకూరు, మనుబోలు, గూడూరు, మరికొన్ని ప్రాంతాల్లో బుకీలు, పంటర్లను అరెస్టులు చేశారు. వారి వద్ద భారీగా నగదు, సాంకేతిక పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీగా పీహెచ్‌డీ రామకృష్ణ బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి బెట్టింగ్‌లపై ప్రత్యేక దృష్టి సారించారు. పక్కా సమాచారంతో ఎప్పటికప్పుడు బెట్టింగు రాయుళ్ల భరతం పడుతున్నారు.

ఇటీవల అంతర్జాతీయ క్రికెట్ బుకీ సహా పలువురు బుకీలు, 120 మందికిపైగా పంటర్లను అరెస్టు చేశారు. అయితే ఈ కేసులు, దాడులు అంతటితో ముగిశాయనుకుంటున్న నేపథ్యంలో జిల్లాలో తాజాగా జరిగిన దాడులు కలకలం రేపుతున్నాయి. నెల్లూరు గ్రామీణ పరిధిలోని నారాయణ రెడ్డిపేటలో దాడులు చేసి నలుగురు బుకీలు అరెస్టు చేయగా, మూడోనగర పోలీసు స్టేషన్ పరిధిలో ఆరుగురిని పట్టుకున్నారు. గూడూరు సబ్ డివిజన్ పరిధిలో ఒకేసారి, ఒకే రోజు 42 మంది బెట్టింగు రాయుళ్లను అరెస్టు చేయడంతో జిల్లాలో చర్చనీయాంశమైంది. పరారీలో ఉన్న సబ్ బుకీ బ్రహ్మనాయుడుతో పాటు మరో ముగ్గురు కీలకమైన సబ్ బుకీలను పోలీసులు అరెస్టు చేశారు. గేమింగ్ యాక్ట్, చీటింగ్, హత్యాయత్నం కేసులను నమోదుచేశారు. గూడూరు పరిధిలో అరెస్టు చేసిన సుమారు 27 మందికి 14 రోజులపాటు రిమాండ్‌ను

జిల్లా వ్యాప్తంగా దాడులు
నగదు, ఫోన్లు స్వాధీనం..

కోర్టు విధించింది. శనివారం ఒక్కరోజునే మొత్తం 87మందిని అరెస్టు చేశారు. బుకీలతో సంబంధాలు కొనసాగిస్తూ, పందేల్లో పాల్గొంటున్న వీరిని పోలీసులు అరెస్టు చేశారు. అయితే ఇంకా కొందరు పంటర్లు అజ్ఞాతంలోకి వెళ్లారని దర్యాప్తులో తేలింది. మరికొందరు ఇతర రాష్ట్రాలకు మకాం మార్చారు. వారిని కూడా అరెస్టు చేసేందుకు తగిన ఏర్పాట్లలో ఉన్నట్లు సమాచారం.

జోరుగా జూదాలు

ఓ వైపు క్రికెట్‌బెట్టింగులపై జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి సారిస్తే మరోవైపు పేకాటలు జోరుగా సాగుతున్నాయి. నగర శివారు ప్రాంతాల్లో పలువురు గుట్టుచప్పుడు కాకుండా జూదం ఆడుతున్నారు. రెండు రోజుల క్రితం నగరంలో ఓ ప్రాంతంలో ఇంటిలో జూదం ఆడుతుండగా పోలీసులు దాడులు చేసి అరెస్టులు చేశారు.

తపాలా ఉద్యోగులతో వెట్టిచాకిరి దారుణం

స్టోన్‌హౌస్ పేట, న్యూస్‌టుడే: స్వాతంత్ర్యం వచ్చి 71సంవత్సరాలు గడుస్తున్న తపాలాశాఖలో పనిచేస్తున్న గ్రామీణ తపాల ఉద్యోగులచే వెట్టిచాకిరి చేయిస్తూ వారిని పార్ట్‌టైం ఉద్యోగులుగా పరిగణించడం దారుణమని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కె. ఆంజనేయులు పేర్కొన్నారు. అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె శనివారం నాలుగో రోజు జరిగింది. నెల్లూరు ట్రంకురోడ్డు ప్రాంతంలోని గాంధీవిగ్రహానికి పూలమాలలు వేసి ఏఐజీడీఎస్‌యూ సభ్యులు నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ నుంచి ర్యాలీగా నెల్లూరు ప్రధాన తపాలా కార్యాలయం వద్దకు చేరుకుని కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ తపాలా ఉద్యోగులు తమ హక్కుల కోసం చేస్తున్న న్యాయబద్ధమైన సమ్మెకు ఏఐటీయూసీ తమ సంపూర్ణ మద్దతు తెలుపుతోందన్నారు. ఏఐజీడీఎస్‌యూ నెల్లూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి. ఇస్మాయిల్ మాట్లాడుతూ.. తపాలా శాఖలో పనిచేస్తున్న జీడీఎస్‌లను ప్రభుత్వఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత తపాలా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నెల్లూరు డివిజన్ కార్యదర్శి దుడ్డు రమేష్‌బాబు, ఉపకార్యదర్శి సుభాషిణి, ఏఐజీడీఎస్‌యూ నాయకులు వేమయ్య, ఆర్. సతీష్, శివరామకృష్ణ, రవికుమార్, నజీర్, నౌషద్, ఫయాజ్, అంజాద్, నాగరాజు అరుణ, కృష్ణమూర్తి, రమణమ్మ పాల్గొన్నారు.

ఆర్థిక సమస్యలే ఆత్మహత్యకు కారణం



రాజగోపాల్(పాతచిత్రం)

పాతాళ్లపల్లి(సోమశిల), న్యూస్‌టుడే : అనంతసాగరం మండలం పాతాళ్లపల్లికి చెందిన గండికోట రాజగోపాల్(50) విజయవాడ ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆత్మహత్యకు పాల్పడిన సంగతి తెలిసిందే. రాజగోపాల్‌కు ఉన్న ఆర్థిక పరమైన సమస్యలే ఆత్మహత్యకు కారణంగా కనిపిస్తున్నాయి. పాతాళ్లపల్లికి చెందిన ఆయన భార్య ఏడేళ్ల కిందట మృతి చెందింది. ఇద్దరు కుమారుల్లో పెద్దకుమారుడు వెంకటేశ్వర్లును రాజగోపాల్ సోదరులు చదివిస్తున్నారు. ఆర్ఎంపీ వైద్యునిగా గ్రామాల్లో సేవలందిస్తున్న రాజగోపాల్ మరో కుమారుడు అయ్యప్పను తానే చదివిస్తున్నారు. వెంకటేశ్వర్లు బీటెక్ పూర్తి చేసి నెల్లూరులో ప్రైవేటుగా పనిచేస్తున్నారు. రెండో కుమారుడు అయ్యప్ప రెండేళ్ల కిందట ఎమ్‌సెట్ మెడిసిన్ ప్రవేశ పరీక్ష రాశాడు. సీటు రాలేదు. అందుకోసం రాజగోపాల్ అప్పులు చేసి ఆర్థికంగా చితికిపోయారు. ఆ అప్పులు తీర్చేందుకు ఏం చేయాలో దిక్కుతెలియని స్థితిలో శుక్రవారం విజయవాడలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. తమ కుటుంబ పరిస్థితులను తెలుపుతూ అర్జీ తయారుచేసి ముఖ్యమంత్రికి తమ గోడు విన్నవించి ఆర్థిక సాయం పొందేందుకు ప్రయత్నం చేశారు. అక్కడ భద్రత సిబ్బంది ఆయనకు అందుకు అనుమతి మంజూరు చేయకపోవటంతో మనస్తాపంతో పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. అపస్మారక స్థితిలోకి చేరుకున్న రాజగోపాల్‌ను వైద్యసేవల కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ మృతి చెందారు. మృతదేహాన్ని పాతాళ్లపల్లిలోని బంధువులకు అప్పగించేందుకు తీసుకువస్తున్నారు. పాతాళ్లపల్లిలో ఉండేందుకు ఇల్లు కూడా లేని రాజగోపాల్ కుమారులను చదివించేందుకు అప్పులు చేసి తీర్చలేని పరిస్థితుల్లో ఇలా ఆత్మహత్యకు పాల్పడడం అతడి బంధువులను, గ్రామస్థులను కలచివేసింది.

రైళ్లు, స్టేషన్ల పరిశుభ్రతలో ప్రయాణికులదే బాధ్యత



నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్‌లో ప్లకార్డులతో పరిశుభ్రతపై ప్రదర్శన నిర్వహిస్తున్న డివిజన్ అధికారులు

నెల్లూరు (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: రైళ్లను, రైల్వే స్టేషన్లను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రయాణికులు బాధ్యతతో వ్యవహరించాలని విజయవాడ రైల్వే డివిజన్ డీఈఈ వరప్రసాద్ పేర్కొన్నారు. భారతీయ రైల్వేలు ఈ నెల 16 నుంచి 31వ తేదీ వరకు స్వచ్ఛ రైల్- స్వచ్ఛ బారత్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధాన రైల్వే స్టేషన్‌లోని నాలుగు ప్లాట్ ఫారాలలో రైల్వే స్టేషన్ల పరిశుభ్రతపై ప్రదర్శన నిర్వహించి ప్రయాణికులకు అవగాహన కలిగించారు. మనం నిత్యం ప్రయాణించే రైళ్లను, రైల్వే స్టేషన్ల పరిశుభ్రతపై ప్రయాణికులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా స్టేషన్ల పరిశుభ్రానికి రైల్వే శాఖ ఏర్పాటు చేసిన డస్ట్ బిన్‌లను ఉపయోగించుకోవాలన్నారు. సొంత ఇళ్లను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే రైళ్లను, రైల్వే స్టేషన్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సూపరిన్‌టెండెంట్ వి. ఆంథోనీ జయరాజ్, ఆర్‌పిఎఫ్ ఎస్సై దస్తగిరి, సీనియర్ సెక్షన్ ఇంజినీర్ విశ్వప్రసాద్, హెల్త్ ఇన్ స్పెక్టర్ రాజేష్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలలో విద్యార్థుల ఘర్షణ



విద్యార్థులను విచారిస్తున్న ఛైర్మన్ చాట్ల నరసింహారావు, ప్రిన్సిపల్

నెల్లూరు(వైద్యం),న్యూస్‌టుడే : *నెల్లూరులోని ప్రభుత్వ వైద్య కళాశాలలో తొలిసారిగా విద్యార్థుల మధ్య ఘర్షణ వెలుగులోకి వచ్చింది. అక్కడున్న మెస్‌లో మొదలైన చిన్నపాటి మాటల యుద్ధం జూనియర్లపై దాడికి దారితీసింది. శనివారం ఉదయం జరిగిన ఈ ఘటన కళాశాలలో అలజడి రేపింది. ఉదయం 9 గంటల ప్రాంతంలో మెస్‌కు వచ్చిన రెండో ఏడాది చదివే ఒక విద్యార్థిని సీనియర్ ఒరేయ్ అని పిలిచి.. మంచి నీళ్లు తీసుకు రమ్మని అడిగాడు. దీంతో జూనియర్ విద్యార్థి.. ఒరేయ్ అని ఎందుకు పిలిచావు అని అడగడంతో గొడవకు దారి తీసింది. దీంతో జూనియర్ విద్యార్థిని సీనియర్లు చితక్కొట్టారు. అడ్డం వచ్చిన మరొక విద్యార్థిని కూడా వారు గాయపరిచారు. దీంతో ఈ విషయం ప్రిన్సిపల్ రవి ప్రభు దృష్టికి వెళ్లింది. సమాచారం అందుకున్న ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ చాట్ల నరసింహారావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ రాధాకృష్ణ రాజు అక్కడకు చేరుకున్నారు. గొడవకు కారణమైన సీనియర్ విద్యార్థులు 30 మందిని ప్రిన్సిపల్ గదిలో విచారించారు. వారంతా దాడిచేసినట్లు ఒప్పుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రెండు వర్గాలను పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తామన్నారు. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులను పిలిపించి విచారిస్తామన్నారు. ఇలాంటి గొడవలతో కళాశాలకు చెడ్డ పేరు తీసుకురావద్దని ఛైర్మన్ చాట్ల అన్నారు. మళ్లీ ఇటువంటివి పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పి ఆ విద్యార్థులను పంపించేశారు.*

ధ్వజస్తంభం తొలగింపు



ధ్వజస్తంభం కింద దొరికిన పురాతన నాణేలు

వావిళ్ళ(విడవలూరు),న్యూస్‌టుడే: మండలంలోని వావిళ్ల గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ అలఘనాథ స్వామి ఆలయంలో శిథిలమైన ధ్వజస్తంభాన్ని శనివారం తొలగించారు. ధ్వజస్తంభం శిథిలమవడంతో ఆలయ ఛైర్మన్ రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి వేణుగోపాల్ ధ్వజ స్తంభాన్ని తొలగించారు. దీనికింద క్రీ.శ 1835 సంవత్సరం నాటి పురాతన నాణేలు లభించాయి. ఈసందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ ధ్వజస్తంభం పాతబడి ఒరిగి పోవడంతో తొలగించామన్నారు. నూతన ధ్వజస్తంభాన్ని వావిళ్ల యంపీటీసీ సభ్యుడు ఏటూరు శ్రీహరిరెడ్డి బహూకరించారని వివరించారు. లభించిన నాణేలను అర్చకుల ఆధీనంలో ఉంచారు. కార్యక్రమంలో వీఆర్వో శ్రీనివాసులురెడ్డి, అర్చకులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

ప్రతిభ

'దేశ భక్తుల్లో రాజు'గా పేరుగాంచింది...?

భారత జాతీయోద్యమం

✪ వందేమాతర ఉద్యమానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం ఏది?
ఎ) ఆంధ్రాలో కాకినాడ బాంబు కేసు సంఘటన జరిగింది.
బి) తమిళనాడులో చిదంబరం పిళ్లై స్వదేశీ స్టీమ్ నావిగేషన్ కంపెనీని స్థాపించారు.
సి) ఆంధ్రాలో బిపిన్ చంద్రపాల్ ఉద్యమాన్ని ప్రచారం చేశారు.
డి) పి.సి. రే బెంగాల్ స్వదేశీ కెమికల్ స్టోర్స్ స్థాపించారు.
1) ఎ, బి సరైనవి 2) బి, సి సరైనవి
3) బి, సి, డి సరైనవి 4) అన్నీ సరైనవి **జవాబు: 3**



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

1. భారతదేశంలో ఏర్పడిన తొలి రాజకీయ సంస్థ ఏది?
1) అకడెమిక్ అసోసియేషన్
2) బెంగాల్ భూస్వాముల సంఘం
3) బెంగాల్ బ్రిటిష్ ఇండియా సంఘం
4) బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్

2. అకడెమిక్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) హెన్రీ డిరోజియో 2) చార్లెస్ డికెన్స్
3) థియోడర్ డికెన్స్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

3. కింది సంస్థలను, వాటి స్థాపక సంవత్సరాలతో జత చేయండి.
I) బెంగాల్ బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ A) 1870
II) బొంబాయి అసోసియేషన్ B) 1853
III) మద్రాస్ నేటివ్ అసోసియేషన్ C) 1852
IV) పూనా సార్వజనిక సభ D) 1851
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-C, II-B, III-D, IV-A
4) I-D, II-C, III-B, IV-A

4. లండన్ ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) దాదాభాయ్ నౌరోజీ
3) ఎం.జి. రనడే 4) విలియం వెడ్డర్‌బర్న్

5. 1876 లో సురేంద్రనాథ్ బెనర్జీ ఎవరితో కలిసి ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించారు?
1) జి.వి. జోషి 2) ఆనందమోహన్ బోస్
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కె.టి. తెలాంగ్

6. 1884 లో మద్రాస్ మహాజన సభను స్థాపించింది ఎవరు?
1) సుబ్రహ్మణ్య అయ్యర్ 2) సుబ్రహ్మణ్య భారతి
3) వాంఛి అయ్యర్ 4) గాజుల లక్ష్మీనరసు

7. ఆధునిక జాతీయతాభావ పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) స్వామి దయానంద
3) స్వామి వివేకానంద 4) దాదాభాయ్ నౌరోజీ

8. 'ఇల్బర్ట్ బిల్లు భారతీయులకు నేర్పిన గుణపాఠాన్ని విద్యావంతులైన భారతీయులెవరూ మర్చిపోరు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) క్రిస్టోదాస్ పాల్ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) థాంప్సన్ గారట్

9. 1883 లో కలకత్తాలో ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) గోపాలకృష్ణ గోఖలే
3) సురేంద్రనాథ్ బెనర్జీ 4) పండిత అయోధ్యనాథ్

10. భారత జాతీయ కాంగ్రెస్‌కు సంబంధించి సరికానిది?
1) రక్షక కవాట సిద్ధాంతాన్ని అమలు చేయడానికి హ్యూమ్ కాంగ్రెస్‌ను స్థాపించారు.
2) కాంగ్రెస్‌ను అల్ప సంఖ్యాక వర్గాల సంస్థగా విలియం వెడ్డర్‌బర్న్ వ్యాఖ్యానించారు.
3) కాంగ్రెస్ అంతాన్ని చూడటమే తన ధ్యేయం అని లార్డ్ కర్జన్ వ్యాఖ్యానించారు.
4) భారత జాతీయ కాంగ్రెస్ తొలి కార్యదర్శిగా ఎ.ఒ. హ్యూమ్ వ్యవహరించారు.

11. తొలి జాతీయ కాంగ్రెస్ సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య?
1) 76 2) 78 3) 72 4) 79

12. భారత జాతీయ కాంగ్రెస్ చరిత్ర పుస్తక రచయిత?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యు.సి. బెనర్జీ
3) భోగరాజు పట్టాభి సీతారామయ్య
4) విలియం వెడ్డర్‌బర్న్

13. కింది అంశాలను జతపరచండి.
I) జార్జి యూలె A) మద్రాస్
II) బద్రుద్దీన్ త్యాబ్జీ B) అలహాబాద్
III) సరోజినీ నాయుడు C) నాగ్‌పూర్
IV) పి. ఆనందాచార్యులు D) కాన్పూర్
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-B, II-A, III-C, IV-D
4) I-D, II-B, III-A, IV-C

14. 'ఇండియా' అనే పత్రికను ప్రారంభించింది ఎవరు?
1) విలియం వెడ్డర్‌బర్న్ 2) జార్జి యూలె
3) దాదాభాయ్ నౌరోజీ 4) చార్లెస్ బ్రాడ్‌లా

15. 1924 లో గాంధీజీ అధ్యక్షత వహించిన కాంగ్రెస్ సమావేశం ఏది?
1) వార్ధా 2) గయ 3) కలకత్తా 4) బెల్గాం

16. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నదెవరు?
1) గాంధీజీ 2) నెహ్రూ
3) జె.బి. కృపలానీ
4) భోగరాజు పట్టాభి సీతారామయ్య

17. మితవాద యుగానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం?
1) గోపాలకృష్ణ గోఖలే మితవాద నాయకుడు.
2) ప్రార్థన, విజ్ఞప్తి, నిరసన విధానాలు అనుసరించారు.
3) వెల్బీ కమిషన్‌ను నియమించారు.
4) రొట్టె కోసం పోరాడిన మితవాదులు రాళ్లు కూడా సంపాదించ లేకపోయారని తిలక్ విమర్శించారు.

18. బ్రిటిష్ పాలనను భారతదేశం మీద నిరంతరం సాగుతున్న విదేశీ దండయాత్రగా వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) బాలగంగాధర తిలక్
3) లాలాలజపతిరాయ్ 4) బిపిన్ చంద్రపాల్

19. వాయిస్ ఆఫ్ ఇండియా పత్రికను, భారత తంతి సమాచార సంఘాన్ని స్థాపించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) ఎ.ఒ. హ్యూమ్
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఆర్.సి. దత్

20. భారత జాతీయ కాంగ్రెస్‌కు ఆ పేరు సూచించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యు.సి. బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) గోపాలకృష్ణ గోఖలే

21. బ్రిటన్ పార్లమెంటుకు ఎన్నికైన తొలి భారతీయుడిగా పేరొందిన దాదాభాయ్ నౌరోజీ ఏ నియోజకవర్గం నుంచి గెలిచారు?
1) సెంట్రల్ ప్రావిన్సెస్ 2) సెంట్రల్ ఫిన్స్‌బరి
3) సెంట్రల్ బ్రిస్టల్ 4) ఏదీకాదు

22. 'స్వదేశీ' అనే పదాన్ని తొలిసారిగా తీర్మానించింది, ప్రతిపాదించింది ఎవరు?
1) అరవిందో ఘోష్ 2) స్వామి వివేకానంద
3) దాదాభాయ్ నౌరోజీ
4) స్వామి దయానంద సరస్వతి

23. 1892 భారత కౌన్సిళ్ల చట్టాన్ని 'భిక్షగాడి జీవితం లాంటిది' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఫిరోజ్ షా మెహతా

24. 'ఎ నేషన్ ఇన్ మేకింగ్' అనే గ్రంథ రచయిత ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) దాదాభాయ్ నౌరోజీ

25. మహారాష్ట్ర సోక్రటీస్‌గా బిరుదు పొందిన వ్యక్తి ఎవరు?
1) నానా ఫడ్నవీస్ 2) తిలక్
3) ఫిరోజ్ షా మెహతా 4) గోపాలకృష్ణ గోఖలే

26. రాజద్రోహ నేరంపై అరెస్ట్ అయిన తొలి భారతీయుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) భగత్‌సింగ్ 4) చంద్రశేఖర్ ఆజాద్



27. 1905 లో 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ' అనే సంస్థను స్థాపించింది ఎవరు?
1) గోపాలకృష్ణ గోఖలే 2) తిలక్
3) భగత్‌సింగ్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

28. గోపాలకృష్ణ గోఖలేను 'భారతదేశపు వజ్రం'గా పేర్కొన్నది ఎవరు?
1) గాంధీజీ 2) తిలక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) కె.ఎం. ఫణిక్కర్

29. 1905 లో అతివాదం తలెత్తడానికి కారణం కాని అంతర్జాతీయ సంఘటన ఏది?
1) ఇటలీ అబిసీనియా చేతిలో ఓడిపోవడం
2) రష్యా జపాన్ చేతిలో ఓడిపోవడం
3) రష్యాలో శూన్యవాదం తలెత్తడం
4) 1905 లో కర్జన్ బెంగాల్ విభజన చేయడం

30. 1858 విక్టోరియా మహారాణి ప్రకటనను భారతదేశంలో మానవ హక్కుల మాగ్నా కార్టాగా పేర్కొన్నది ఎవరు?
1) ఫిరోజ్ షా మెహతా 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) దాదాభాయ్ నౌరోజీ

31. 'దేశ భక్తుల్లో రాజు'గా పేరొందిన జాతీయ నాయకుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) బిపిన్ చంద్రపాల్ 4) భగత్‌సింగ్

32. అమెరికా నుంచి హోంరూల్ ఉద్యమాన్ని నడిపిన నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బాలగంగాధర తిలక్
3) బిపిన్ చంద్రపాల్ 4) దర్శి చెంచయ్య

33. 1906 లో కలకత్తాలో శివాజీ ఉత్సవాలను రాజకీయ పండుగగా నిర్వహించిన వ్యక్తి ఎవరు?
1) బిపిన్ చంద్రపాల్ 2) అరవిందో ఘోష్
3) బాలగంగాధర తిలక్ 4) ఎవరూ కాదు

34. వందేమాతరం (ఉర్దూ), పీపుల్ (ఆంగ్లం) పత్రికలను నిర్వహించింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) శిశిర్‌కుమార్ ఘోష్

35. భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి 'పైసా ఫండ్' ఏర్పాటు చేసింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) గోఖలే
3) లాలాలజపతిరాయ్ 4) సుభాష్ చంద్రబోస్

36. మాజినీ (ఇటలీ)ని తన రాజకీయ గురువుగా పేర్కొన్న అతివాద నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బిపిన్ చంద్రపాల్
3) తిలక్ 4) లాలా హరదయాళ్

37. 'మనపై పడే ప్రతీ దెబ్బ ఆంగ్లేయులు స్వయంగా నిర్మించుకుంటున్న శవపేటికలోకి దిగుతున్న ఒక్కొక్క మేకు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) ఆంధ్ర కేసరి 2) పంజాబ్ కేసరి
3) మైసూర్ పులి 4) లోకమాన్య

38. సర్వెంట్స్ ఆఫ్ పీపుల్ సొసైటీని 1921 లో స్థాపించిన నాయకుడు ఎవరు?
1) మదన్ మోహన్ మాలవీయ
2) లాలాలజపతిరాయ్
3) అరవిందో ఘోష్ 4) గోపాలకృష్ణ గోఖలే

39. న్యూ ఇండియా అనే ఆంగ్ల వార పత్రికను స్థాపించింది ఎవరు?
1) అనిబిసెంట్ 2) బిపిన్ చంద్రపాల్
3) అరవిందో ఘోష్ 4) అంబేద్కర్

40. పాండిచ్చేరి యోగిగా పేరొందిన అతివాది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) బాలగంగాధర తిలక్

41. వందేమాతర ఉద్యమ కాలంలో 'అమర్‌సోనార్ బంగ్లా' గీతాన్ని రచించింది ఎవరు?
1) బంకించంద్ర ఛటర్జీ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) లాలాలజపతిరాయ్

42. ఇండియన్ నేషనలిజం అనే గ్రంథ రచయిత ఎవరు?
1) తిలక్ 2) అరవిందుడు
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) బిపిన్ చంద్రపాల్

43. వందేమాతర ఉద్యమ కాలంలో నెలకొల్పిన బెంగాల్ జాతీయ కళాశాల తొలి ప్రిన్సిపాల్ ఎవరు?
1) సుభాష్ చంద్రబోస్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) రాస్‌బిహారీ బోస్

44. ఏ రోజును జాతీయ సంతాప దినంగా పాటిస్తారు?
1) 1905 అక్టోబరు 6 2) 1905 అక్టోబరు 16
3) 1919 ఏప్రిల్ 6 4) 1909 ఏప్రిల్ 16

45. భారతదేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1853 2) 1883 3) 1886 4) 1892

46. భారత జాతీయ కాంగ్రెస్ తొలి నామం?
1) ఇండియన్ యూనియన్
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ నేషనల్ యూనియన్
4) ఇండియన్ నేషనల్ లీగ్

47. 1909 నాటి ఆలీపూర్ బాంబు కేసులో అరెస్టయిన అరవిందో ఘోష్‌ను నిర్దోషిగా నిరూపించింది ఎవరు?
1) చిత్తరంజన్ దాస్ 2) మోతీలాల్ నెహ్రూ
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) తేజ్ బహదూర్ సప్రూ

48. ది లైఫ్ డివైన్, సావిత్రి గ్రంథాలను రచించింది ఎవరు?
1) అరవిందుడు 2) రవీంద్రుడు
3) తిలక్ 4) సుబ్రహ్మణ్య భారతి

49. ఢిల్లీలో స్వదేశీ/ వందేమాతర ఉద్యమానికి నాయకత్వం వహించిన వ్యక్తి ఎవరు?
1) తిలక్ 2) జోగేష్ చంద్ర ఛటర్జీ
3) సయ్యద్ హైదర్‌రజా 4) మోతీలాల్ నెహ్రూ

50. 1905 జులై 19 న బెంగాల్ విభజన జరిగింది. ఇది ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది
1) 1905 అక్టోబరు 16 2) 1906 అక్టోబరు 16
3) 1905 ఏప్రిల్ 6 4) 1906 ఏప్రిల్ 6

51. 1905 లో బెనారస్‌లో జరిగిన మొట్టమొదటి భారత పరిశ్రమల సమావేశానికి అధ్యక్షత వహించింది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) ఎన్.ఎం. లొఖాండే
3) రమేష్‌చంద్ర దత్ 4) దాదాభాయ్ నౌరోజీ

జవాబులు

1-2	10-2	19-2	28-2	37-2	46-3
2-1	11-3	20-3	29-4	38-2	47-1
3-4	12-3	21-2	30-2	39-2	48-1
4-2	13-2	22-3	31-3	40-3	49-3
5-2	14-3	23-4	32-1	41-2	50-1
6-1	15-4	24-1	33-3	42-4	51-3.
7-3	16-3	25-4	34-3	43-3	
8-4	17-4	26-1	35-1	44-2	
9-3	18-1	27-1	36-1	45-3	

- Reddi Guruswamy

Q: Sir, I want to improve myself in good English. Please tell me the essay writing skill (is there any tricks).

A: First, plan your essay. That is, write down all the points you wish to include in your essay. Look at all the points carefully. If you find two or more points of the same kind, put them all together at one place, and renumber all the points. Then prepare a rough copy of the essay you want.

★ **Remember:** It should begin with an introduction of the topic. Suppose you are writing an essay on 'Corruption in India'. You begin with the definition of corruption, write how many forms of corruption can be there. In the next paragraph, explain each form of corruption. Then in the next para, write about the type of corruption that is most prevalent in India. In each paragraph, give specific examples of corruption of each type in India. Discuss them thoroughly. Then in the next paragraph, suggest the ways and means of eradicating corruption in India. Mention further, how long it will take to root out corruption in India. The last para is the concluding para, where you summarize the points you have discussed in detail. This is how you go about writing an essay. It, however, needs a lot of practice.

Pillalamarri Ashok

Q: Sir, where should we use "due to, owing to, because of"?

A: In the present-day English, you can use all of them anywhere you like, including at the beginning of a sentence.

Eg: Due to heavy rain, the college has been closed = Owing to heavy rain the college has been closed = Because of heavy rain, the college has been closed.

ప్రతిభ SPOKEN ENGLISH 954

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...
స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.
Email your questions to: pratibhadesk@eenadu.net



Writer
- M. Suresan

I would rather die than...



- T. Parshuram, Karimnagar

Q: Sir, kindly explain about would and over. I can't understand both of them how to use.

A: Please note that explain is not followed by about. It is just 'explain'.

Uses of would:

1) In indirect speech, mostly would is used as the past form of will.

Eg: He said, 'I will come'. Indirect speech: He said that he would come.

2) 'Would' in the question form expresses a formal and polite request (విన్నపం).

Eg: Would you lend me your pen please?

3) 'Would' is sometimes used with the meaning of wish (కోరిక).

Eg: I would he were here now. (= I wish he were....).

4) 'Would' sometimes expresses a preference (ఒకదానికంటే ఇంకొకదాన్ని ఎక్కువ ఇష్టపడటం).

Eg: I would rather die than tell a lie.

5) 'Would' is used for unreal situations (ప్రస్తుతం అసాధ్యమైనవి).

Eg: I would like to visit America. (not possible right now).

6) It expresses an improbable (ఇప్పుడు జరగని) condition:

Eg: If he came here now, I would be happy. (No chance of his coming here now, and no chance of my feeling happy)

7) 'Would' with 'not' means refusal to do something.

Eg: I would never do that in my life (ఎప్పటికీ చేయను).

- Sanjeev Naddunuri

Q: Sir please say in English -
వాళ్లు మా అందరినీ ఔట్ చేశారు.

A: They got / had all of us out.

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..
www.eenadupratibha.net

- Eswar

Q: Sir can we use 'as' after words like elected, considered, called and, appointed?
Ex: Eswar was appointed as CEO.

A: Usually 'as' is not used after, appoint, call, consider, elect and promote. However, nowadays, as is being used after 'appoint, elect and promote'. Strictly speaking it is wrong. The proper sentence is, 'Eswar was appointed CEO'.

Q: Sir can we use gerund after verbs like enjoy, admit, deny, stop, appreciate, regret, avoid and consider?

A: Enjoy, admit, deny and stop - these verbs are usually followed by either a noun or an '-ing' form (gerund).

Eg: I enjoyed the trip (noun).

★ I enjoyed spending (gerund) time with my friend. So is the case with admit, deny and stop.

Eg: a) He admitted his mistake (noun) / He admitted committing (gerund) the crime.

b) He denied participation (noun) in the party. He denied participating (gerund) in the crime. Sometimes 'deny' is followed by a clause beginning with 'that'.

Eg: He denied that he had stolen the book.

c) He has stopped his morning walks (noun). He has stopped taking (gerund) walking in the mornings.

★ Same is the case with appreciate, regret, avoid, and consider.



- Ashok Pyarasani

Q: Sir, why don't we use " to" in this sentence I am going to home?

A: That is a matter of usage (వాడుక). Usage is more powerful than grammar. Not using 'to' before home is a matter of usage.

Should conveys an...

- Madhusudhan, Chintalapudi

Q: Sir, please let me know the difference between similar and identical. How to use them?

A: If two or more things resemble one another in shape, and not necessarily in size, they are similar. Identical means being similar and of the same size exactly. If a child is similar to either of its parents, it resembles them, but they may not be the same size. Identical means that they are the same appearance, and the same size.

Q: Sir, please explain the following
1) How to use should and could?
2) What is the difference between urge and ask?

A: 1) Should is used i) as the future from the past (direct speech 'shall' becomes 'should' in indirect speech, sometimes would), especially in indirect speech, ii) it conveys an order/ duty/ necessity.

Eg: a) You should do it immediately (Order).

b) I should be at office by 10 (Duty).

c) I should be at the station by 10, or I will miss the train (Necessity).

d) It conveys probability too. **Eg:** He should be knowing about it (probably he knows about it).

✪ ***COULD*** is i) the past form of can. It means being able to do something in the past.

Eg: He could help me (He had the ability to help me. (But he might or might not have helped me).

Eg: I thought that he could help me.

ii) It is used in indirect speech too, in place of can.

Eg: He said, 'I think he can help her'. **Indirect speech:** He said that he could help her.

iii) 'Could' expresses for probability.

Eg: He could be dangerous (= it is probable that he will cause danger).

iv) 'Could' in the question form expresses the politest form of request.

Eg: Could you please help me?

2) Urge = Ask very strongly. 'Urge' means encourage too. 'Ask' means simply telling somebody to do something.

Vocabulary

1. Appropriate = proper/ suitable (సరైన).

Eg: The title is appropriate for the movie

✪ Appropriate X Improper/ inappropriate (అనుచితమైన).

Eg: His behaviour at the dinner was very inappropriate.

2. Discriminate = a) recognize the difference between (తేడా కనిపెట్టడం).

Eg: Pets can discriminate between their owners and others.

b) Treat people unjustly on the basis of their religion, sex etc. (మతం, లింగ భేదం లాంటి అంశాలను బట్టి వివక్ష చూపించడం).

Eg: Present employment policies still discriminate against women.


✪ Discriminate X Impartiality/ justice. (నిష్పక్షపాతం/ న్యాయం)

3. Tenant = A person who takes land on lease or a house for rent (కౌలుదారుడు/ అద్దెకున్నవాళ్లు).

Eg: The tenant of the house is refusing to vacate the house.

✪ Tenant X Landlord / owner. (భూస్వామి/ సొంతదారు)

4. Sensible = Wise. (తెలివైన)



Eg: Her decision not to marry him is a sensible one.

✪ Sensible X Foolish.

Eg: His decision to give up the job is foolish.

5. Prestigious = Causing respect and admiration / having high status (ప్రతిష్టాత్మకమైన)

Eg: My friend holds a prestigious post in the government.

✪ Prestigious X insignificant (ప్రాముఖ్యం లేని, / modesty (నిరాడంబరత/ తక్కువైన).

Eg: His earnings are insignificant.

బదిలీలయ్యాయి... బాధ్యతలున్నాయి!

కౌన్సెలింగ్‌తోనే సగం పుణ్యకాలం ● జిల్లా వ్యాప్తంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులు ● ఇక బోధనపై దృష్టిపెడితే మేలు

'దుత్తలూరు ఉన్నత పాఠశాలలో ఇటీవల కౌన్సెలింగ్‌లో మొత్తం 11 మంది బదిలీ అయ్యారు. నూతనంగా 11 మంది వచ్చి బాధ్యతలు స్వీకరించారు. దుత్తలూరు మండలంలో ఎస్జీటీలు మొత్తం 30 మంది బదిలీలు కాగా 30 మంది కొత్తఆ చేరారు. అలాగే స్కూల్ అసిస్టెంట్లు 44 మంది బదిలీ కాగా 38 మంది నూతనంగా బాధ్యతలు చేపట్టారు.'

'కావలి మండలంలో 64 మంది ఎస్జీటీలు బదిలీ కాగా అదే సంఖ్యలో కొత్తగా చేరారు. అలాగే 103 మంది స్కూల్ అసిస్టెంట్లు నూతనంగా చేరగా 60 మందంది బదిలీలయ్యారు.'

'తోటపల్లిగూడూరు మండలంలో 57 మంది స్కూల్ అసిస్టెంట్లు బదిలీకాగా 68 మంది నూతనంగా చేరారు. ఎస్జీటీలు 47 మంది నూతనంగా బాధ్యతలు స్వీకరించగా మండలం నుంచి 34 మంది ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు.'



దుత్తలూరులో విధుల్లో చేరేందుకు నియామక పత్రాలు ఇస్తున్న ఉపాధ్యాయులు

దుత్తలూరు, ఉదయగిరి, న్యూస్‌టుడే:

పాఠశాలల పున:ప్రారంభానికి ముందే ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్‌కు మొదటగా ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. వెబ్ కౌన్సెలింగ్, ప్రతిభ ఆధారిత పాయింట్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు ఆందోళనలు చేయడం, అనంతరం షెడ్యూల్‌లో మార్పులు, అనుబంధ సవరణలతో సుమారు రెండు నెలల పుణ్యకాలం పూర్తిగా బదిలీల ఆలోచనలతోనే ముగిసింది. రాష్ట్రంలో మిగిలిన జిల్లాల్లో ఆగస్టు ఒకటో తేదీకే బదిలీ ప్రక్రియ పూర్తి అయితే మన జిల్లాలో ఈనెల 18 వరకు కొనసాగింది. బదిలీల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి జిల్లాలో ఒక స్థానంలో పని చేస్తూ మరో స్థానానికి తప్పనిసరి బదిలీపై వెళ్లాల్సిన వారు, సంఘాల నాయకులు రోజంతా వీటిపైనే దృష్టి సారించారు. ఎలాగూ తాము బదిలీపై వెళుతున్నామని కొందరు, బదిలీల దరఖాస్తులు, దాని ప్రక్రియపై కంప్యూటర్ కేంద్రాల చుట్టూ తిరుగుతూ మరికొందరు.. మొత్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రణాళిక ప్రకారం బోధించలేకపోయారన్నది అక్షర సత్యం. ప్రస్తుతం బదిలీల ప్రక్రియ పూర్తయి పాఠశాలల వారీగా నూతనంగా ఉపాధ్యాయులు శనివారం జిల్లా వ్యాప్తంగా తమకు కేటాయించిన పాఠశాలల్లో చేరారు. ఇప్పటికైనా ఆయా ఉపాధ్యాయులు సమయం వృథా చేయకుండా పాఠ్యాంశాల బోధనపై దృష్టి సారించాల్సి ఉంది. లేదంటే నిర్ణీత పరీక్షల సమయానికి సిలబస్ పూర్తికాక విద్యార్థులు ఇబ్బంది పడే అవకాశం ఉంది.

జిల్లాలో బదిలీ ప్రక్రియ ఇలా...

బదిలీ అయిన ఎస్జీటీలు-	2,006
తెలుగు ఉపాధ్యాయులు-	362
ఇంగ్లిషు-	404
సోషల్‌స్టడీస్-	271
సైన్స్(ఫిజిక్స్)-	476
సైన్స్(ఎన్ఎస్)-	340
హిందీ-	141
మ్యాథ్స్-	526
వ్యాయామ ఉపాధ్యాయులు-	44



ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు

సెప్టెంబరు 11 నుంచి సమ్మెటివ్ పరీక్షలు

జిల్లాలో 2,648 ప్రాథమిక, 396 ప్రాథమికోన్నత, 390 ఉన్నత పాఠశాలలున్నాయి. ఇవికాక 114 ఎయిడెడ్ పాఠశాలలు, పది కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాలు, ఏడు ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలున్నాయి. వీటిల్లో సుమారు 3.87 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరికి వచ్చే నెల 11వ తేదీ నుంచి సమ్మెటివ్ పరీక్షలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుంది. గత నెలలో వీరికి నిర్వహించిన ఫార్మెటివ్ అసెస్‌మెంట్ పరీక్షలు బదిలీల ప్రక్రియ కొనసాగుతుండటంతో ఉపాధ్యాయుల అనాశక్తి వల్ల జిల్లావ్యాప్తంగా ఈ పరీక్షలు తూతూమంత్రంగా జరిగాయి. కొత్తఆ విధుల్లో చేరిన ఉపాధ్యాయులు ముందుగా విద్యార్థులతో మమేకమై సిలబస్‌ను పూర్తి చేసేలా తగిన చర్యలు తీసుకోవాలి. సెప్టెంబర్ 11వ తేదీ నుంచి జరిగే సమ్మెటివ్ అసెస్‌మెంట్ పరీక్షల లోపు సిలబస్ పూర్తి చేస్తే విద్యార్థులు పరీక్షలు బాగా రాయడానికి వీలుంటుంది. అలాగే పర్యవేక్షణ పెంచి విద్యార్థులకు ఆ దిశగా భరోసా కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది. బడుగు, బలహీన వర్గాలు, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాల చిన్నారులే ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అభ్యసిస్తున్నారు. ఆయా పాఠశాలల్లో కొత్తగా చేరిన ఉపాధ్యాయులతోపాటు ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాగే జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొరవడిందన్న విమర్శలకు సమాధానమిచ్చేలా క్షేత్రస్థాయి పర్యటనలు తప్పనిసరిగా చేస్తే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయి. బదిలీల ప్రక్రియను కూడా జిల్లా అధికారులు సజావుగా నిర్వహించడంతో సఫలీకృతులయ్యారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా సాఫీగా నిర్వహించడంతో బదిలీ ప్రక్రియ కొంచెం ఆలస్యమైనా సజావుగా సాగింది.

సకాలంలో సిలబస్ పూర్తి చేస్తా

బలరామ్, కొత్తగా చేరిన ఉపాధ్యాయుడు



ఇటీవల వరకు దుత్తలూరు మండలంలో పనిచేస్తున్నాను. బదిలీల్లో ఉదయగిరి మండలం వెంకట్రావుపల్లికు వచ్చాను. కొత్త ప్రదేశం కావటంతో విద్యార్థులతో మమేకం కావడానికి కొద్ది సమయం పడుతుంది. విద్యార్థులతో కలిసిమెలిసి వారికి అర్థమయ్యేలా పాఠ్యాంశాలు బోధించడానికి కృషి చేస్తాను. గ్రామస్థుల సహకారంతో పాఠశాలల్లో కావలసిన మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటాను. సిలబస్‌ను సకాలంలో పూర్తి చేసి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తాను.

ప్రకటన

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పలుచోట్ల జరుగు రెండు గదుల (2 BHK) ఇండ్ల నిర్మాణం (560 చదరపు అడుగులు) పనులకు ఒక ఇంటికి మేస్త్రికి రూపాయలు ఒక లక్ష ఐదు వేలు రేటు ప్రకారముగా పనులు చేయుటకు అనుభవజ్ఞులైన తాపీ మేస్త్రీలు కావలెను.

ఆసక్తి కల మేస్త్రీలు తేది: 28.8.2017 ఉ. 10.00 గంటల నుండి సాయంత్రం 6.00 వరకు ఒంగోలు బస్టాండ్ వద్ద గల హోటల్ మౌర్యనందు శ్రీ ఏ.కృష్ణమాచారి- సెల్ నం. 9849747419 మరియు శ్రీ సిద్ధార్థ- సెల్ నం. 8374993321 గార్లను సంప్రదించండి.

సం/- జిల్లా కలెక్టర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా

వారంలోగా బోరుబావులను పూడ్చేయాలి

జేసీ-2, డ్వామా పీడీల ఆదేశం

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాలో తెరచి ఉంచిన బోరుబావులను వారం రోజుల్లో పూడ్చివేయాలని ఇన్‌ఛార్జి జేసీ, జాయింట్ కలెక్టరు-2 వెంకటసుబ్బారెడ్డి, డ్వామా పీడీ హరిత సూచించారు. శనివారం కలెక్టరేట్ నుంచి మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెరచి ఉంచిన బోరుబావులతో పిల్లలకు ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని మూసివేసేందుకు స్పెషల్‌డ్రైవ్ చేపడుతున్నామన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా స్థాయిలో ఛైర్మన్‌గా కలెక్టరు, ఎక్స్‌అఫిషియో సభ్యులుగా డ్వామా పీడీ, ఆర్డీవోలు వ్యవహరిస్తారని, వారు మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటుచేసి వారి పర్యవేక్షణలో మండలాల్లో తెరచి ఉంచిన బోరుబావులను గుర్తించి మూసివేయడం జరుగుతుందన్నారు. గ్రామాలల్లో పంచాయితీ కార్యదర్శులు, మున్సిపాలిటీ, కార్పొరేషన్‌లో ఆయా శాఖల సిబ్బంది, ఈ విషయమై బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. పౌరసరఫరాల శాఖాధికారి టి. ధర్మారెడ్డి మాట్లాడుతూ ఎవరికి గ్యాస్ కనెక్షన్‌లు లేవో గుర్తించి ఆయా వివరాలను తమకు అందజేయాలని ఆయన తహసిల్దార్లను కోరారు. ఎస్సీ, బీసీ కార్పొరేషన్‌ల ఈడీలు అంబేద్కర్, వెంకటస్వామి మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆయా కార్పొరేషన్‌ల ద్వారా అందించాల్సిన రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో కమలకుమారి, జడ్పీ ఇన్‌ఛార్జి సీఈవో వసుమతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న జేసీ-2, డ్వామా పీడీ హరిత, తదితరులు